
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం fb.com/vaartha
Published from Visakhapatnam, Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam
9-7-2024 మంగళవారం సంపుటి: 30 సంచిక: 160 పేజీలు: 12 వెల: 6.50

ముంబయి, అసోంలో భారీ వర్షాలు

బంగారుగనిలో ప్రమాదం: 11 మంది మృతి

5లో



# అమరావతి ఇక ఆగదు..

**• నిర్మాణాలను ఎవరూ అడ్డుకోలేరు • నవనగరాలను నిర్మించడానికి నిరంతర కృషి • అసెంబ్లీ, సెక్రటేరియట్ సహా అన్ని విభాగాలు ఒకేచోట: సిఎం చంద్రబాబు**

**విజయవాడ,జులై8,ప్రభాతవార్తప్రతినిధి:** రాజధాని నిర్మాణ పనులుకు ఇక ఎవ్వరు అడ్డుపడలేరని సిఎం చంద్రబాబు స్పష్టం చేసారు.రాజధాని పలు ఎక్కడ ఆగాయో అక్కడి నుంచే పనులు ప్రారంభిస్తాం తప్ప,వెనక్కి వెళ్లే ప్రసక్తి లేదని స్పష్టం చేసారు. ఈ విషయంలో రాష్ట్ర ప్రజలు పరిపూర్ణ సహకారం అందించాలన్నారు.ఉద్యోగ కల్పనకు నిలయంగా అమరావతిని రూపుదిద్దుతామన్నారు.ఆయన రాష్ట్ర ప్రజలకు అమరావతి నిర్మాణంపై సమగ్ర సమాచారంతో లేఖలు పంపారు.అమరావతికి గతంలో విశ్వవ్యాప్త బ్రాండ్ ఇమేజ్ ఉందన్నారు.గత అయిదేళ్లలో అధికారంలో ఉన్న ప్రభుత్వం విధ్వంసంతో రాజధాని ఖర్చు పెరిగిందన్నారు. వెల్త్ జనరేషన్ పెరగలేదన్నారు. చిన్నపాటి ఉపాధికి కూడా పక్క రాష్ట్రానికి వెళ్లాల్సి వచ్చిందన్నారు. అన్ని రంగాలు రివర్స్ అయ్యాయన్నారు. నిధులు ఇవ్వకపోవడంతో మధ్యలో ఉన్న పనులు పూర్తవ్వలేదన్నారు. రెవెన్యూ ఆదాయం తగ్గిపోయిందన్నారు. చివరకు రోడ్లను కూడా వదలకుండా తవ్వుకుపోయారన్నారు. రాష్ట్రంలో భూములు విలువ కూడా తగ్గిపోయింది. హైకోర్టు, హెచ్ఓడీ, సచివాలయాలకు సంబంధించిన ఐకానిక్ పునాదాలు అన్ని నీళ్లలో ముంచారు. ఎమ్మెల్యే,ఎమ్మెల్సీ,ఆలిండియా సర్వీస్ అధికారుల భవనాలను పూర్తి చేయలేదన్నారు.
గెజిటెడ్ అధికారులు, మంత్రులు, జడ్జిలు కోసం నిర్మించ తలపెట్టిన వాటినికూడా అర్ధాంతరంగా నిలిపేసారన్నారు. 2019లో ఎక్కడున్న పనులు అక్కడే ఉన్నాయన్నారు.ఇప్పుడు వాటిని ప్రారంభిస్తామన్నారు.ఉద్యోగాల కల్పనకు నిలయంగానే రాజధాని నిర్మాణాలకు 27,885,రిటర్నబుల్ ప్లాట్ల కింద 11,820,ఇతర అవసరాలకు 14,037 ఎకరాలు పోను ప్రభుత్వం వద్ద 8,274 ఎకరాలు ఉంటుందన్నారు. ప్రభుత్వం వద్ద నున్న భూమిని విక్రయించి కూడా రాజధాని నిర్మాణం చేయొచ్చని ఆలోచించామన్నారు.
కేంద్ర ప్రభుత్వం కేపిటెల్ గెయిన్ మినహాయింపు ఇచ్చిందన్నారు. రూ.2500కోట్లు ఇవ్వడానికి ఒప్పుకుని రూ.1500కోట్లు అందించిందన్నారు. రాష్ట్రం నడి మధ్యలో రాజధాని ఉండాలని ఆ రోజున అసెంబ్లీలో అప్పటి విపక్షనేత జగన్ అన్నారు. రాజధాని నిర్మాణానికి ప్రపంచ బ్యాంకుతో పాటు ఏఐబి, జెఐసిసి వంటి సంస్థలు ఆర్థిక తోడ్పాటు ముందుకు వచ్చాయి.సింగపూర్‌తో ఎంఒయూ కుదర్చుకున్నామన్నారు. మొదటి సీఆర్డీయే మాస్టర్ ప్లాన్, తరువాత రాజధాని మాస్టర్ ప్లాన్ సింగపూర్ అందించింది. నవ నగరాలకు రూపకల్పన చేసి మాస్టర్ కల్పన కేంద్రంగా >>2



సోమవారం ఉదయం పూరీ బీచ్‌లో మార్నింగ్ వాక్ చేస్తున్న రాష్ట్రపతి ముర్ము



సోమవారం మాస్కో విమానాశ్రయంలో ప్రవాసభారతీయులతో ప్రధాని మోడీ

# ఇసుక మార్గదర్శకాలు జారీ

## పాత విధానం రద్దు చేస్తూ ఉత్తర్వులు

**విజయవాడ, జులై8, ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి ప్రభుత్వం పాత ఇసుక విధానం రద్దు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. 2019, 2021 ఇసుక విధానాలు రద్దు చేస్తూ ఉత్తర్వులు ఇచ్చింది. అదే సమయంలో ఉచిత ఇసుకపై విధివిధానాలు ఖరారు చేస్తూ ప్రభుత్వం జీవో విడుదల చేసింది. జీవోకు విడుదలకు ముందు సిఎం చంద్రబాబు నాయుడు అధికారులతో కీలకంగా చర్చలు జరిపారు.పలు మార్గదర్శకాలు జారీ చేసారు.అనంతరం తాజా ఇసుక విధానంపై జీవో వెలువడింది.ఇందులో కొత్త ఇసుక విధానాన్ని రూపొందించే వరకు ఈ విధివిధానాలు వర్తిస్తాయని, రాష్ట్ర ఖజానాకు రెవెన్యూ లేకుండా ఇసుక సరఫరా జరపాలని ఉత్తర్వులో పేర్కొంది.
వినియోగదారులకు ఇసుకను అందుబాటులోకి తేవడమే లక్ష్యంగా ఈ మార్గదర్శకాలు జారీ చేసినట్లు వెల్లడించింది. ఇసుక తవ్వకాల నిమిత్తం జిల్లా కలెక్టర్ ఛైర్మన్‌గా జిల్లా స్థాయి కమిటీలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. ఈ కమిటీల్లో జిల్లా ఎస్పీ, సంయుక్త కలెక్టర్‌సహా వివిధ శాఖలకు చెందిన జిల్లా స్థాయి అధికారులు ఉండాలని పేర్కొంది. జిల్లాల్లోని స్టాక్ పాయింట్లను స్వాధీనం చేసుకోవాలని ఆ కమిటీలకు సూచించింది.
రాష్ట్రంలోని వివిధ స్టాక్ పాయింట్లలో 49 >>2

# సంక్షేమ పథకాల సృష్టికర్త వైఎస్



సోమవారం మంగళగిరిలో వైఎస్ జయంతి కార్యక్రమానికి హాజరైన తెలంగాణ సిఎం రేవంత్. చిత్రంలో పిసిసి చీఫ్ షర్మిల, కెవిపి, తెలంగాణ మంత్రులు మంత్రులు భట్టి, పొన్నం, పొంగులేటి తదితరులు

**ఆయన జ్ఞాపకాలు శాశ్వతం: తెలంగాణ సిఎం రేవంత్**

**పిసిసి చీఫ్ షర్మిల నేతత్వంలో ఘనంగా జరిగిన వైఎస్ 75వ జయంతి వేడుకలు**

**హాజరైన కెవిపి, తెలంగాణ డి.సిఎం భట్టి తదితరులు**

**అమరావతి, జులై 8, ప్రభాతవార్త ప్రతినిధి:** వైఎస్సార్ జ్ఞాపకాలు మనకు శాశ్వతం అని, ఆయన నంక్షేమ పథకాల సృష్టికర్త అని తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి అన్నారు. మన కుటుంబంలో వైఎస్సార్ ఒకరని అన్నారు. వైఎస్ జ్ఞాపకాలు కాలం గడిచిన కొద్దీ పేదవాళ్ల గుండెల్లో బలపడుతున్నాయనిచెప్పారు. సోమవారం ఎపిలోని మంగళగిరిలోని సికె కన్వెక్షన్ సెంటర్‌లో దివంగత సిఎం వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ముఖ్యఅతిథిగా హాజరైన తెలంగాణ సిఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ, వైఎస్సార్ జ్ఞాపకాలు కాలం గడిచిన కొద్దీ పేదల గుండెల్లో బలపడుతున్నాయని తెలిపారు.
ఆయన లేని లోటు మనకు స్పష్టంగా కన్పిస్తోందని తెలిపారు. ఇక్కడ పార్టీ బలహీనంగా ఉన్నా అభిమానులకు కొదవ లేదన్నారు. వైఎస్సార్‌తో తనకు భిన్నమైన అభిప్రాయం ఉందని అన్నారు. మొదటిసారి శాసన మండలిలో తాను అడుగుపెట్టానని, వైఎస్సార్ దృష్టిలో పడాలని మండలిలో బలమైన వాదనలు విన్పించే వాడిడని అని అన్నారు. పిల్లవాడు అనే కాకుండా, మండలిలో బలమైన వాదనలు విన్పించే వాడిని అని అన్నారు. ప్రతిపక్షంలో ఉన్నపుడు కూడా వైఎస్సార్ తీరు మనకు ఆదర్శమని తెలిపారు. ఎవరు వినతి పత్రం ఇచ్చినా.. అందరికీ సమయం ఇచ్చేవారని అన్నారు. ప్రజాదర్బార్‌లో అన్ని వినతులు స్వీకరించేవారిని తెలిపారు.
ప్రతిపక్ష హోదానుంచి 2004లోకాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందన్నారు. 1999 స్ఫూర్తిని వైఎస్ షర్మిల ఎపిలో కొనసాగిస్తున్నారని అన్నారు. ఎపిలో ప్రధాన ప్రతిపక్షం వైఎస్ షర్మిలనే అని అన్నారు. ఈ రాష్ట్రంలో బిజెపి అంటే బాబు, జగన్, పవన్ అని అన్నారు. ఇక్కడ అంతా పాలక పక్షమే అని అన్నారు. అంతా బిజెపి పక్షమే అని పేర్కొన్నారు. ఇవాళ ఎపిలో నప్రజల పక్షం వైఎస్ షర్మిల మాత్రమే అని >>2



# 'నీట్' లీకేజి వాస్తవమే

**పునఃపరీక్ష ఆఖరి అఖరి అవకాశం మాత్రమే: సుప్రీం**

**తదుపరి విచారణ గురువారానికి వాయిదా**

**న్యూఢిల్లీ, జులై 8:** దేశంలో తీవ్ర దుమారం రేపిన నీట్ యుజి ప్రవేశపరీక్ష అవకతవకల వ్యవహారంపై సుప్రీంకోర్టు తీవ్ర వ్యాఖ్యలుచేసింది. ఈ పరీక్షలో పేపర్ లీక్ అయిన మాట వాస్తవమేనని కోర్టు ప్రకటించింది. అయితే ఇది 23 లక్షలమంది జీవితాలతో ముడిపడిన అంశమని నీట్ రీటెస్ట్‌ను తాము చివరి అవకాశంగా మాత్రమే పరిగణిస్తామని స్పష్టంచేసింది. నీట్ యుజి ప్రశ్నాపత్రం లీకు అవకతవకలు అక్రమాలు జరిగాయని పరీక్షను రద్దుచేయాలని సుప్రీంకోర్టులో ఇప్పటివరకూ 38 పిటిషన్లు దాఖలయ్యాయి. సుప్రీం ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం సోమవారం విచారణచేపట్టింది. నీట్ ప్రశ్నాపత్రం లీకైన అంశం స్పష్టమైందని, పరీక్ష పవిత్రతను దెబ్బతీసారని రుజువైనా లేదా నేరం చేసిన వారిని గుర్తించలేకపోయినా మేం నీట్ రీటెస్ట్‌కు ఆదేశిస్తాం. లీకైన ప్రశ్నాపత్రం సోషల్‌మీడియాలో వ్యాప్తిచేసారని తెలిసినా మళ్లీ పరీక్ష నిర్వహించాలనిచెపుతాం.
కానీ రీటెస్ట్‌కు ఆదేశించేముందు లీకైన పేపర్ ఎంత మందికి చేరిందో తేలాలని ధర్మాసనం వ్యాఖ్యలు చేసింది. పేపర్ లీక్‌తో ఇద్దరు విద్యార్థులకే సంబంధం ఉందని అంటున్నారని కానీ అది 23 లక్షలమంది జీవితాలతో ముడిపడిన అంశమని అందువల్ల లీక్ ఎలా జరిగిందనేది ముందు తెలుసుకోవాలని, ఎంతమందికి ఈ లీక్‌పేపర్ చేరిందో గుర్తించారా లేక ఎలా చేరిందో తెలుసుకున్నారా అని ప్రశ్నలు సంధించింది. ఎంత మంది విద్యార్థులఫలితాలను నిలిపివేసారన్నది సమాధానాలు కావాలని, వీటన్నింటిపైనా >>2



సోమవారం రాజమండ్రిలో జరిగిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సమావేశం దృశ్యం

# బలమైన శక్తిగా భారత్

**ఎన్డీయె కూటమికి రాష్ట్రంలో సంచలన విజయం**

**ప్రజలకు న్యాయం చేస్తాం**

**కేంద్రమంత్రి మురుగన్, బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి అరుణ్ సింగ్**

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, జులై 8, ప్రభాతవార్త :** భారతదేశం బలమైన శక్తిగా ఎదగడానికి కృషి చేస్తున్నామని, ఎన్డీయే కూటమికి రాష్ట్రంలో సంచలన విజయం అందించిన ప్రజలకు న్యాయం చేస్తామని కేంద్రమంత్రి ఎల్ మురుగన్, బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి అరుణ్‌సింగ్‌లు అన్నారు. తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రి మంజీర హోటల్‌లో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కేంద్రమంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ, అనకాపల్లి ఎంపి సీఎం రమేష్ , ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ,జాతీయ కార్యవర్గ సభ్యులు సోము వీర్రాజు, మాజీ ఎమ్మెల్సీ మాధవ్, బిజెపి ఎమ్మెల్యేలు కామినేని శ్రీనివాస్, విష్ణు కుమార్ రాజు, ఆదినారాయణ రెడ్డి, సుజనా చౌదరి, పార్థసారధి, ఈశ్వరరావు, నల్లమిల్లి రామకృష్ణా రెడ్డి, రాష్ట్ర, జిల్లా మండల స్థాయి బిజెపి నాయకులు హాజరయ్యారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షు రాలు, రాజమండ్రి ఎంపి దగ్గుబాటి పురందేశ్వరి ఈ సమావేశానికి అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో పురందేశ్వరితో పాటు పలువురు మాట్లాడారు. ఎన్నికల తర్వాత తొలి రాష్ట్ర కార్యవర్గ సమావేశం కన్నుల పండువగా ఉంద న్నారు. 2వేల మంది పాల్గొనడం విశేషమన్నారు. దేశంలో 140 కోట్ల జనాభాతో ఎన్నికలను శాంతియుతంగా నిర్వహించిన ఎన్నికల కమీషన్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఆత్మ నిర్భర్ భారత్‌కు ఓటు వేశారన్నారు.ప్రజలు అందించిన తీర్పుకు వారు ఆశించిన రీతిలో ప్రజలు సంక్షేమం, అభివృద్ధికి ఎన్డీయే కూటమికి ఓటు వేశారన్నారు. 5వ ఆర్థిక శక్తిగా అవతరించిందని, కేంద్రం సంక్షేమం ఆర్థిక శక్తిగా ఉండటమేనని, 15 కోట్ల మందికి కొళాయి కనెక్షన్లు ప్రతీరోజూ 30 కిలోమీటర్ల రోడ్డు వేస్తున్నామని, ప్రతిపక్షాలు ప్రశ్నకు సీట్లు గురించి వివరించారు. 92 కోట్ల ఓటర్లకు 2019లో 23 కోట్లు బిజెపికి వచ్చాయన్నారు. 2024లో 97 కోట్ల ఓట్లుకు 24 కోట్ల ఓట్లు బిజెపికి వచ్చాయని అంటే మనం బలపడటమే >>2

# పర్యావరణాన్ని రక్షిద్దాం

**వినాయక చవితికి మట్టి ప్రతిమలనే పూజించండి**

**ప్రజలలో అవగాహన పెంచండి**

**అధికారులకు డిప్యూటీ సిఎం పవన్ సూచన**

**విజయవాడ, జులై8, ప్రభాతవార్తప్రతినిధి:** పర్యావరణానికి హితం కలిగించే రీతిలోనే ఉత్సవాలైన, పండుగలైననిర్వహించుకుందామని, ఇందుకు ప్రజాసహకారం అవసరమని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. ఆయన ఇంచుమించు ప్రతిరోజు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, పర్యావరణ, అటవీ, శాస్త్ర సాంకేతిక శాఖలపై వరుసగా సమీక్షలు నిర్వహిస్తున్నారు. ప్రజా ప్రయోజనాలు, అభివృద్ధి, అటవీ సంరక్షణ, పర్యావరణ పరిరక్షణకు నిర్మాణాత్మక సూచనలు, అందుకు అనుగుణంగా ఆదేశాలు ఇస్తున్నారు. ఈ క్రమంలో స్వచ్ఛంద సంస్థలు, నిపుణులు, వివిధ వర్గాల ప్రజలక నుంచి పలు చూచనలు, అభిప్రాయాలు పవన్ కల్యాణ కార్యాలయానికి అందుతున్నాయి. తమ అనుభవాలను తెలియ చేస్తూ నివేదికలు పంపిస్తున్నారు. పవన్ కల్యాణ్ గారి నివాసంలో ప్రకృతి వ్యవసాయ నిపుణుడు, పర్యావరణ ప్రేమికుడు విజయ రామ్ కలిశారు. పర్యావరణానికి హాని చేయని విధంగా వస్తువుల వినియోగాన్ని పెంచేందుకు ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించేందుకు అవసరమైన సూచనలు చేశారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన గోవింద భోగ్, రత్న చోడి, మాప్పిళ్లై సాంబ తదితర బియ్యం రకాలను చూపించారు.
ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ పర్యావరణ హితమైన వస్తువులవాడకాన్ని మనవేడుకలు, ఉత్సవాల్లో వాడితే మేలు కలుగుతుంది. వినాయక చవితి రాబోతుంది. ఈ వేడుకల్లో మట్టి గణపతి ప్రతిమలను పూజిస్తే పర్యావరణానికి ప్రయోజనం కలుగుతుంది. జల కాలుష్యాన్ని అరికట్టవచ్చు. మట్టి గణపతికి పూజలపై ప్రజలకు అవగాహన కల్పించాలి. ఇందులో భాగంగా పిఠాపురం నియోజకవర్గంలో మట్టితో చేసిన వినాయక విగ్రహాలను పూజించేందుకు తగినఏర్పాట్లు చేయాలని నిర్ణయించాము.
అదే విధంగా దేవాలయాల్లో ప్రసాదాలను బటర్ పేపర్‌తో చేసిన కవర్లలో అందిస్తున్నారు. బటర్ పేపర్ వినియోగాన్ని తగ్గించాలని >>2



సోమవారం మట్టి వినాయక ప్రతిమలు పరిశీలిస్తున్న డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్

# మూడు రోజులు భారీ వర్ష సూచన

**విజయవాడ,జులై8,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో రాబోయే మూడు రోజుల్లో ఉత్తర కోస్తాలోని కొన్ని జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ కేంద్రం అంచనా వేసింది. పలు జిల్లాల్లో గంటకు 30 నుంచి 40 కిలో మీటర్ల వేగంతో గాలులు వీస్తాయని, పిడుగులు పడే అవకాశమూ ఉందని వాతావరణ శాఖ కేంద్రం తెలిపింది. ఇవాళ అల్లూరి సీతారామరాజు, ఏలూరు, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలతో పాటు తూర్పు గోదావరి, తిరుపతి జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. మిగిలిన జిల్లాల్లో తేలికపాటి వానలుకురిసే అవకాశం ఉంది. ఈదురు గాలులతో కూడిన వర్షంపడే అవకాశం ఉంటుందని, ప్రజలు అప్రమత్తమంగా ఉండాలని వాతావరణ శాఖ సూచించింది.రాబోయే ఐదు రోజులు తేలికపాటి వర్షాలు, పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తాయని విజయవాడ వాతావరణ కేంద్రం అంచనా వేసింది. సోమవారం పలు జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తారు వర్షాలు పడనున్నాయి. పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేసింది.

# బిటెక్ ఫీజు రూ. 40 వేల నుంచి లక్ష

**ఇంజినీరింగ్ ఫీజులు ఖరారు**

**విజయవాడ, జులై8, ప్రభాతవార్త ప్రతినిధి:** ఎపిలో 210 బీటెక్, రెండు ఆర్కిటెక్చర్ ఇంజినీరింగ్ కళాశాలలకు 2024-25 సంత్సరానికి ఫీజులు ఖరారు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇంజినీరింగ్ బీటెక్ కోర్సులకు అత్యధికంగా రూ.1.03 లక్షల నుంచి రూ.1.05 లక్షలు, అత్యల్పంగా రూ.40వేలు చొప్పున నిర్ణయించారు. ఇందులో రూ.40 వేల ఫీజులు ఉన్న కళాశాలలు 114 రూ.లక్షపైన ఫీజులు ఉన్న కళాశాలలు ఎనిమిది ఉన్నాయి. రెండు ఆర్కిటెక్చర్ కళాశాలలకు రూ.35 వేల చొప్పున ఫీజులు ఖరారు చేశారు.
ట్యూషన్, ఆఫిలియేషన్, గుర్తింపుకార్డు, మెడికల్, ఆటలు, సాంస్కృతిక కార్యక్రమాలు, ఇతర విద్యార్థి కార్యకలాపాలు తదితర ఖర్చులన్నీ ఈ రుసుము లోకే వస్తాయి. అదనంగా కళాశాలలు వసూలు చేయకూడదు. వసతి, రవాణా, మెస్, రిజిస్ట్రే షన్, ప్రవేశ, రిఫండబుల్ ఫీజులు ఇందులో చేర్చలేదు. నిర్ణయించిన రుసుములకు మించి అదనంగా క్యాపిటేషన్, డొనేషన్లు తదితరాల పేరుతో ఎలాంటి మొత్తమూ వసూలు చేయకూడదని ప్రభుత్వం >>2

ఎపి టెట్ 2024 షెడ్యూల్‌లో మార్పులు 2లో

9-7pg2exHMNWJQE.qxd:9-7pg2exHMNWJQE.qxd 1/1/02 7:08 AM Page 1





సోమవారం వైఎస్ జయంతి సందర్భంగా ఇడుపులపాయలో నివాళులర్పిస్తున్న జగన్, విజయమ్మ

# సంక్షేమ పథకాల సృష్టికర్త వైఎస్

>>అన్నారు. షర్మిల మాత్రమే ప్రజా సమస్యల మీద కొట్లాడుతుందని అన్నారు. కుటుంబ సభ్యులకు వారసత్వం రావటం కాదని, ఆయన ఆశయాలను కొనసాగించే వాళ్లే నిజమైన నాయకులు అని అన్నారు. వైఎస్సార్ ఆశయాలను కొనసాగించే వాళ్లే నిజమైన వారసులుఅన్నారు. వైఎస్సార్ ఆశాయాలను కొనసాగించటం కోసమే షర్మిల బాధ్యతలు తీసుకున్నారని తెలిపారు. ఎపిలో కాంగ్రెస్ పారీన బలపడేందుకు మేం అండగా ఉంటామన్నారు. ఇవాళ మంత్రివర్గాన్ని మొత్తం తీసుకు రావటం ఇందుకు నిదర్శమని అన్నారు. కడపకు ఉప ఎన్నికలు వస్తాయి అంటున్నారని, నిజంగా ఉప ఎన్నికలు వస్తే కడపల్లో గల్లి గల్లి తిరిగేబాధ్యత నేను తీసుకుంటానని అన్నారు. ఎక్కడ పోగట్టుకున్నాం... అక్కడ నుంచే గెలుపు సాధిస్తామని అన్నారు. ఇదిలా ఉండగా ఈ కార్యక్రమానికి రాహుల్‌గాంధీ రావాల్సి ఉందని, మణిపూర్‌లన ఉన్న పరిస్థితులు కారణంగా రాలేకపోయారన్నారు. కాగా రాహుల్ ఆదేశాలతోన ఆయన వ్యక్తిగా తాను ఇవాళ ఈ కార్యక్రమానికి వచ్చానని అన్నారు. సభలో వైఎస్ షర్మిల మాట్లాడుతూ, వైఎస్సార్ అంటే ముఖం నిండా చిరునవ్వు అని అన్నారు. ఎంతో మంది నిరుపేదల జీవితం ప్రసాదించే అవకాశం ఇచ్చారన్నారు. వైఎస్సార్ పాలన ఒక చెరగని ముద్ర అని తెలంగాణ సిఎం పేర్కొన్నారు. ఎపిలో ఇవాళ ప్రత్యే పరిస్థితులు ఉన్నాయని తెలిపారు. చేవెళ్ల నుంచి ఇచ్చాపురం వరకు 1400 కి.మీ పాదయాత్ర చేశారని తెలంగాణ సిఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. నాడు ఎపిలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తెచ్చారని అన్నారు. ఇపుడు అదే స్ఫూర్తితో వైఎస్సార్ పాదయాత్ర చేశారన్నారు. రాహుల్‌తో జోడి యాత్రతో కర్ణాటక, తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందన్నారు. మూడోసారి ప్రధాని మోడీ గెలిచినా, అది గెలుపు కాదన్నారు. వైఎస్సార్ అంటే మడమతిప్పేది లేదని, మాట తప్పేది లేదన్నారు. ఇవాళ షర్మిల అలుపెరుగని పోరాటం చేస్తుందన్నారు.

## జంగాల కృష్ణమూర్తి ప్రాతినిధ్యం వహించిన ఎమ్మెల్సీ స్థానం ఖాళీగా ఉన్నట్లు నోటిపై చేయొద్దు

## ఇసికి హైకోర్టు ఆదేశం

**విజయవాడ,జులై 8,ప్రభాతవార్తప్రతినిధి:** శాసనమండలి సభ్యునిగా అనర్హత వేటు వేయడంపై జంగా కృష్ణమూర్తి ఆంధ్రప్రదేశ్ హైకోర్టును ఆశ్రయించారు. ఆయన వైకాంగ్రెస్ పార్టీ నుంచి తెలుగుదేశం పార్టీలోకి మారడంతో శాసనమండలి ఛైర్మన్ మోషేన్‌రాజు అనర్హత వేటు వేసారు.దీంతో జంగాల హైకోర్టులో పిటిషన్‌దాఖలు చేసారు.విచారణ చేపట్టిన హైకోర్టు ఎమ్మెల్సీ స్థానం ఖాళీగా ఉన్నట్లు నోటిపై చేయొద్దని ఈసీకి ఆదేశాలు జారీ చేసింది. జంగా కృష్ణమూర్తి పిటిషన్‌పై విచారణను వాయిదా వేస్తూ నిర్ణయం తీసుకుంది.

# అమరావతి ఇక ఆగదు..

>> అమరావతిని నిర్ణయించామన్నారు.నాలెడ్జ్ ఎకానమీకి చిరునామాగా ఉండాలని రూపొందించామన్నారు. అసెంబ్లీ, హైకోర్టు, సెక్రటేరియట్ పాటు అన్ని విభాగాలు చోట ఉండాలని మాస్టర్ ప్లాన్‌లో నిర్ణయించామన్నారు.ఇందులో పచ్చదనానికి అధిక ప్రాధాన్యం ఇచ్చామన్నారు. రూ.51,687 కోట్లుతో రాజధానులకు అంచనా వేసి రూ.41,170 కోట్లు టెండర్లు పిలిచామన్నారు. అప్పటికి జరిగిన నిర్మాణాలకు రూ.4,318 కోట్లు బిల్లులు చెల్లించామన్నారు. రూ.1268 కోట్లు ఇప్పటికి పెండింగులో ఉన్నాయని చంద్రబాబు వివరించారు. రాష్ట్ర నిర్మాణం విషయంలో మనం కీలక లక్ష్యాలను అనుసరిస్తామన్నారు.

ప్రజల రాజధాని అమరావతి నిర్మాణాన్ని ఉపాధి కల్పన,సంపదసృష్టి,పేదరిక నిర్మూలన లక్ష్యంగా ముందుకు తీసుకుని వెళ్తామన్నారు.కేంద్రం నుంచి కుడా ఇందుకు మనకు కావాల్సిన సహకారం లభిస్తుందన్నారు.

# మార్గదర్శకాలు జారీ

>> లక్షల మెట్రిక్ టన్నుల మేర ఇసుక అందుబాటులో ఉందని ప్రభుత్వం వెల్లడించింది. రిజర్వాయర్లు, చెరువులు, ఇతర నీటి వనరుల్లో డి-సిల్టేషన్ చేపట్టాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. డి-సిల్టేషన్ ఎక్కడెక్కడా చేపట్టాలనేది జిల్లా స్థాయి కమిటీలు నిర్ణయిస్తాయని, ఇసుక లోడింగ్, రవాణా ఛార్జీలను నిర్ధారించే బాధ్యత కూడా జిల్లా కమిటీలకే ఉంటుందని తెలిపింది. స్టాక్ పాయింట్ల వద్ద లోడింగ్, రవాణా ఛార్జీల చెల్లింపులను కేవలం డిజిటల్ విధానం ద్వారానే జరపాలని స్పష్టం చేసింది. ఇసుకను తిరిగి విక్రయించినా, ఇతర ఇసుకను మరే ఇతర అవసరాలకు వినియోగించవద్దని తెలిపింది. ఇసుక అక్రమ రవాణా చేసినా, ఫిల్లింగ్ చేసినా జరినామాలు ఉంటాయని ఉత్తర్వుల్లో పేర్కొంది.

**కొన్ని జిల్లాల్లో ఉచిత ఇసుక సరఫరాను ప్రారంభించిన మంత్రులు**

రాష్ట్ర వ్యాప్తంగా ఉచిత ఇసుక విధానం అమలు చేస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. కొన్ని జిల్లాల్లో స్టాక్ పాయింట్ల వద్ద ఉచిత ఇసుక సరఫరాను మంత్రులు మొదలుపెట్టారు. ప్రస్తుతం వేర్వేరు స్టాక్ పాయింట్ల వద్ద 49 లక్షల మెట్రిక్ టన్నుల ఇసుక నిల్వలున్నాయి. స్టాక్ పాయింట్ల నుంచి ఉచిత ఇసుక సరఫరాపై అధికారికంగా ఉత్తర్వులు విడుదల కాలేదు. అయితే స్టాక్ పాయింట్లు తెరిచారు.విధి విధానాలు వచ్చిన వెంటనే ఇసుకను తీసుకుని వెళ్లడానికి స్టాక్ పాయింట్లుకు అనుమతినిస్తారు.

# ఎపి టెట్ 2024 షెడ్యూల్‌లో మార్పులు

**విజయవాడ.జూలై8,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపిటెట్ 2024షెడ్యూల్‌లో కొన్నిమార్పులుచేస్తూతాజాగా సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది.ఇప్పటికే ఈ నెల 2న టెట్ నోటిఫికేషన్‌ను ప్రభుత్వం విడుదల చేసింది. అభ్యర్దుల విజ్ఞప్తి మేరకు నోటిఫికేషన్‌లో మార్పులు తీసుకుంది టెట్, డీఎస్సీలకు సన్నద్ధమయ్యేందుకు ప్రభుత్వం మరింత గడువును ఇస్తూ నిర్ణయం తీసుకుంది. ఇందుకు సంబంధించిన సవరించిన షెడ్యూల్‌ను విడుదల చేసింది. పాత నోటిఫికేషన్ ప్రకారం ఆగస్టు 5 నుంచి 20వరకు టెట్ పరీక్షలు జరగాల్సి ఉంది.వాటిని అక్టోబరు 3 నుంచి 20వరకు నిర్వహించాలని నిర్ణయించింది. డీఎస్సీలో టెట్‌కు 20శాతం వెయిటేజీ లభిస్తోంది.అప్పటికే టెట్ నోటిఫికేషన్ విడుదలై. పరీక్షల ఫీజుల చెల్లింపు జరుగుతుంది. ఆన్‌లైన్‌లో దరఖాస్తులు ఆగస్టు 3 వరకు తీసుకుంటారు,సెప్టెంబరు మ19నుంచి ఆన్‌లైన్ మాక్‌టెస్ట్ అందుబాటులోకి వస్తుంది.జూలై22 నుంచి హాల్ టిక్కెట్లు డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. అక్టోబరు 3 నుంచి 20 వరకు టెట్ పరీక్షలు రెండు సెషన్లలో జరుగుతుంది. అక్టోబరు 4న ప్రొవిజినల్ కీ విడుదలవుతుంది.దీనిపై అక్టోబరు 5 నుంచి అభ్యంతరాలు స్వీకరిస్తారు. అక్టోబరు 27న తుది కీ విడుదల చేస్తారు.నవంబరు2న టెట్ ఫలితాలు విడుదలవుతాయి.ఎపిటెట్ 2024 షెడ్యూల్‌లో చోటుచేసుకున్న మార్పులను అభ్యర్దులు గమనించాలని ప్రభుత్వం సూచించింది. అభ్యర్దుల నుంచి వచ్చిన విజ్ఞప్తులను అనుసరించి మాత్రమే ఈ మార్పులు చేసామని ప్రభుత్వం తాజా ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది.



అసోంలోని లఖింపూర్ జిల్లాలో వరద బాధితులను పరామర్శిస్తున్న రాహుల్ గాంధీ

# 'నీట్' లీకేజి వాస్తవమే

>> సమగ్ర దర్యాప్తుజరగాలని ధర్మాసనం ఆదేశించింది. అన్నీ పరిశీలించినతర్వాతనే దీనిపై తీర్పు చెపుతామని వెల్లడించింది. విచారణను గురువారానికి వాయిదా వేసింది. నీట్ వ్యవహారంపై దర్యాప్తు ఎక్కడిదాకా వచ్చిందో తెలుపుతూ తమకు నివేదిక అందించాలని సిబిఐని కోర్టు ఆదేశించింది. ప్రశ్నాపత్రం తొలిసారి లీకైందన్న అంశాన్ని కూడా ఎప్పుడు లీక్ అయిందో వివరించాలని ఆదేశించింది. ఈ ఏడాదిమే 5వ తేదీ దేశవ్యాప్తంగా నీట్ యుజి 2024 పరీక్ష నిర్వహించారు. అయితే పరీక్ష పేపర్ లీక్ అవడంతో పాటు పరీక్ష నిర్వహణలో అవకతవకలు చోటుచేసుకున్నట్లు వార్తలువచ్చాయి.

దేశవ్యాప్తంగా ఆందోళ నలు జరిగాయని, ఫలితాల్లో ఏకంగా 67 మందికి జాతీయ స్థాయిలో మొదటి ర్యాంకు రావడంపైనా పలు అనుమానాలు వ్యక్తంఅయ్యాయి. ఈ క్రమంలోనే సుప్రీం ఆదేశాల మేరకు గ్రేస్‌మార్కులు కలిపిన 1563 మందికి మళ్లీపరీక్షనిర్వహించి సవరించిననీట్ ర్యాంకుల జాబితాను నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ విడుదల చేసింది. తాజా పరిణామాల్లో కౌన్సెలింగ్‌ను వాయిదావేసింది.

## 40 వేల నుంచి లక్ష

>> స్పష్టం చేసింది. అలా చేసేవారిపై చట్టప్రకారం జరిమానా విధించడంతోపాటు న్యాయపరమైన చర్యలు తీసుకుంటామని పేర్కొంది. పెండింగ్‌లో ఉన్న రిట్ పిటిషన్లపై ఆంధ్రప్రదేశ్ హైకోర్టు తీర్పునకు లోబడి రుసుములు ఉంటాయని ఉత్తర్వుల్లో ఉన్నత విద్యాశాఖ కార్యదర్శి సౌరబ్‌గౌర్ పేర్కొన్నారు. గుంటురులోని ఆర్‌వీఆర్ అండ్ జేసీ, విశాఖలోని గాయత్రీ విద్యాపరిషత్ విద్యాసంస్థలు విజయవాడలోని ప్రసాద్ వి పొట్లూరి సిద్ధార్థ, విఆర్, భీమవరంలోని ఎస్‌ఆర్‌కెఆర్, శ్రీవిష్ణు ఇంజినీరింగ్ కాలేజి ఫర్ ఉమెన్ కళాశాలలకు రూ.1.05 లక్షల చొప్పున, విష్ణు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాలకు రూ.1.03 లక్షలుగా ఖరారు చేశారు. విశాఖలోని జివిపి కాలేజీ ఫర్ డిగ్రీ, పిజి కాలేజీకి రూ.92,400, పెద్దాపురంలోని ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాల ఫీజు రూ.93,700గా ఉంది.

## పర్యావరణాన్ని రక్షిద్దాం

>> పలువురు నిపుణులు సూచించారు. అలాంటి కవర్ల స్థానంలో చిన్నపాటి తాటాకు బుట్టలు, ఆకులతో చేసిన దొన్నెలు వాడితే అవి వ్యర్థాల నిర్వహణ కూడా సులభం, వీటి వినియోగాన్ని పిఠాపురం నియోజకవర్గంలో ఉన్న ఆలయాల్లో ప్రయోగాత్మకంగా చేపట్టేందుకు కార్యాచరణ రూపొందించబోతున్నామన్నారు.

## తిరుమల ఆలయం ఇవో ధర్మారెడ్డి, మాజీ ఛైర్మన్ భూమనపై సిఎస్‌కు ఫిర్యాదు

**అమరావతి, జులై 8, ప్రభాతవార్త ప్రతినిధి:** తిరుమల తిరుపతి దేవస్థానం మాజీ ఈఓ ధర్మారెడ్డి, మాజీ ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డిలపై సిఎస్ నీరభ్‌కుమార్ ప్రసాద్‌కు సోమవారం టిడిపి నేతలు ఫిర్యాదు చేశారు. వైకాపాకు లబ్ది చేకూర్చేందుకు ధర్మారెడ్డి , భూమన కరుణాకర్‌రెడ్డి అక్రమాలకు తెగబడ్డారని, సాంప్రదాయాలకు విరుద్ధంగా నడుకున్నారని అన్నారు. కాబట్టి వారిపై సిబిసిఐడి లేదా విజిలెన్స్ శాఖతో వివరాలు జరిపి అక్రమాలను వెలికితీయాలని కోరారు.

THE GOVERNMENT OF BODOLAND
Results of 08/07/2024
M.R.P. ₹.10/-
DrawDate on:08/07/24

NAGARAJA SERIES Dr No:2
1st Prize Rs.5000/- NE 707712
2nd Prize Rs.1000000/- 367894
3rd Prize Rs.7000/- 44766
4th Prize Rs.3500/-
20759 29263 32591 54821 68425
74575 81482 91873 92146 98049
5th Prize Rs.200/-
2757 3842 3920 5262 5636
5926 6227 7723 9641 9695
6th Prize Rs.100/-
0051 1701 3056 3997 4788
6154 7239 8272 8832 9048
7th Prize Rs.50/-
002 116 217 379 413
562 630 707 823 965
8st Prize Rs.100000/- 707712
9st Prize Rs. 50000/- 07712
10st Prize Rs. 30000/- 7712
11st Prize Rs. 1000/- 712
12st Prize Rs. 100/- 12
13st Prize Rs. 10/- 2

SINGAM SERIES Dr No:2
1st Prize Rs.5000/- SH 138758
2nd Prize Rs.1000000/- 794219
3rd Prize Rs.7000/- 85662
4th Prize Rs.3500/-
07832 08195 14498 24952 37122
43246 46724 52660 58491 77899
5th Prize Rs.200/-
0643 1248 4015 6176 7452
7804 9024 9121 9392 9890
6th Prize Rs.100/-
0007 0011 0518 0594 1584
4987 5807 5924 7290 7436
7th Prize Rs.50/-
008 178 297 375 418
596 627 760 895 976
8st Prize Rs.100000/- 138758
9st Prize Rs. 50000/- 38758
10st Prize Rs. 30000/- 8758
11st Prize Rs. 1000/- 758
12st Prize Rs. 100/- 58
13st Prize Rs. 10/- 8

DrawDate on:08/07/24

KUIL SERIES Dr No:2
1st Prize Rs.5000/- LD 502072
2nd Prize Rs.1000000/- 342103
3rd Prize Rs.7000/- 19109
4th Prize Rs.3500/-
03686 26069 43169 45784 54672
55218 87044 94926 95092 97656
5th Prize Rs.200/-
0416 0583 1778 2285 2640
4785 5736 6180 6733 9232
6th Prize Rs.100/-
2132 2413 3583 4610 6721
6745 7258 8435 8737 9840
7th Prize Rs.50/-
016 147 284 302 424
524 653 759 831 950
8st Prize Rs.100000/- 502072
9st Prize Rs. 50000/- 02072
10st Prize Rs. 30000/- 2072
11st Prize Rs. 1000/- 072
12st Prize Rs. 100/- 72
13st Prize Rs. 10/- 2

ROSA SERIES Dr No:2
1st Prize Rs.5000/- SK 423147
2nd Prize Rs.1000000/- 261661
3rd Prize Rs.7000/- 59899
4th Prize Rs.3500/-
01240 08393 12304 21605 42087
49080 78022 81136 93767 97895
5th Prize Rs.200/-
0120 0677 1559 4235 5062
6294 6629 6898 9634 9998
6th Prize Rs.100/-
1287 2456 2754 3615 5180
7380 7554 9021 9332 9570
7th Prize Rs.50/-
020 181 242 357 448
584 604 793 863 954
8st Prize Rs.100000/- 423147
9st Prize Rs. 50000/- 23147
10st Prize Rs. 30000/- 3147
11st Prize Rs. 1000/- 147
12st Prize Rs. 100/- 47
13st Prize Rs. 10/- 7

DrawDate on:08/07/24

DEAR SERIES Dr No:2
1st Prize Rs.5000/- AC 316217
2nd Prize Rs.1000000/- 613348
3rd Prize Rs.7000/- 39530
4th Prize Rs.3500/-
03996 07073 45729 49922 58350
59377 64360 69438 95876 96024
5th Prize Rs.200/-
0945 0975 1823 3821 4773
5077 6053 8087 8174 9318
6th Prize Rs.100/-
1315 1415 1532 2232 2872
5653 6261 6774 8274 9089
7th Prize Rs.50/-
008 167 228 391 400
598 631 768 811 931
8st Prize Rs.100000/- 316217
9st Prize Rs. 50000/- 16217
10st Prize Rs. 30000/- 6217
11st Prize Rs. 1000/- 217
12st Prize Rs. 100/- 17
13st Prize Rs. 10/- 7

ABBLE SERIES Dr No:2
1st Prize Rs.5000/- EK 279581
2nd Prize Rs.1000000/- 155745
3rd Prize Rs.7000/- 41215
4th Prize Rs.3500/-
00944 15149 20633 26098 52133
54490 60454 68029 76138 98506
5th Prize Rs.200/-
0069 4218 4637 5171 5421
6293 6822 7256 8553 9283
6th Prize Rs.100/-
1161 1464 1778 1937 2639
2838 3690 5677 5959 8239
7th Prize Rs.50/-
062 145 297 323 427
599 658 793 879 987
8st Prize Rs.100000/- 279581
9st Prize Rs. 50000/- 79581
10st Prize Rs. 30000/- 9581
11st Prize Rs. 1000/- 581
12st Prize Rs. 100/- 81
13st Prize Rs. 10/- 1

THE GOVERNMENT OF BODOLAND
Results of 08/07/2024
M.R.P. ₹.2/-
DrawDate on:08/07/24

THANGAM SERIES Dr No:2
1st Prize Rs.100000/- 985535
2nd Prize Rs.7000/- 62666
3rd Prize Rs.3500/-
06935 15851 35370 56145 62228
72930 74547 75812 81193 98945
4th Prize Rs.200/-
0951 2333 2708 4108 5506
5900 6781 6912 7771 9832
5th Prize Rs.100/-
1730 2024 3026 5747 8015
8251 8337 8444 9416 9704
6th Prize Rs.50/-
007 186 202 364 414
557 664 752 858 922

NALLANERAM SERIES Dr No:2
1st Prize Rs.100000/- 833416
2nd Prize Rs.7000/- 24341
3rd Prize Rs.3500/-
11265 24631 59597 61835 62514
62809 70511 78572 90618 92951
4th Prize Rs.200/-
2647 3156 3638 4185 4326
4917 7134 7624 9486 9516
5th Prize Rs.100/-
0174 1708 2224 2720 6713
7853 8016 9363 9524 9845
6th Prize Rs.50/-
062 175 229 365 477
573 672 799 802 905

DrawDate on:08/07/24

KUMARAN SERIES Dr No:2
1st Prize Rs.100000/- 754848
2nd Prize Rs.7000/- 42627
3rd Prize Rs.3500/-
21653 23054 31302 54571 63024
72305 78043 80774 81788 82942
4th Prize Rs.200/-
1539 1561 2094 4265 4797
5207 5407 6679 7413 8269
5th Prize Rs.100/-
0589 0673 1055 2930 3343
3595 3714 5626 8906 9654
6th Prize Rs.50/-
035 112 215 344 463
522 622 768 819 912

VISHNU SERIES Dr No:2
1st Prize Rs.100000/- 483432
2nd Prize Rs.7000/- 64734
3rd Prize Rs.3500/-
12686 25065 25132 25681 37500
49037 81669 83864 90611 98105
4th Prize Rs.200/-
0819 1642 3127 3135 3830
6230 7180 8631 8965 9486
5th Prize Rs.100/-
0250 0511 0749 4163 5143
7122 7235 8752 8776 9015
6th Prize Rs.50/-
048 102 206 384 425
591 671 700 897 988

DrawDate on:08/07/24

SWARNALAXMI SERIES Dr No:2
1st Prize Rs.100000/- 824627
2nd Prize Rs.7000/- 13723
3rd Prize Rs.3500/-
24318 35172 46611 46779 57326
68363 79778 81701 81870 92693
4th Prize Rs.200/-
1425 2465 2550 4270 4298
5217 5475 7101 7511 7606
5th Prize Rs.100/-
1836 2088 3641 4165 4962
5451 6133 7396 8775 8984
6th Prize Rs.50/-
049 169 260 313 450
543 695 776 818 989

LION SERIES Dr No:2
1st Prize Rs.100000/- 178121
2nd Prize Rs.7000/- 89517
3rd Prize Rs.3500/-
12608 23846 34953 45581 45706
56854 67996 78697 89718 91759
4th Prize Rs.200/-
3562 4073 4155 4182 4388
5313 5492 6316 7331 8915
5th Prize Rs.100/-
0088 1328 2122 2468 2732
2916 4990 5218 5311 6101
6th Prize Rs.50/-
025 158 278 390 431
521 624 744 827 934

# 11 నుంచి రైతు బజార్లలో కందిపప్పు, బియ్యం విక్రయాలు

## పౌరసరఫరాల శాఖా మంత్రి నాదెండ్ల మనోహార్

**విజయవాడ.జూలై8,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలోని అన్ని రైతు బజారుల్లో ఈ నెల11 నుంచి బియ్యం, కందిపప్పు విక్రయాలు జరుపుతామని రాష్ట్ర పౌరసరఫరాల మంత్రి నాదెండ్ల మనోహార్ తెలిపారు.బియ్యం,కందిపప్పు వ్యాపారులతో ఆయన సోమవారం సమావేశం అయ్యారు.బ్లాక్ మార్కెట్ వంటి చర్యలకు పాల్పడవద్దని వారిని హెచ్చరించారు.రైతు బజారుల్లో బియ్యం, కందిపప్పు విక్రయాలను జరపాలని మంత్రి నిర్ణయించారు. రైతు బజారుల్లో అమ్మే బియ్యం, కంది పప్పు ధరలను మంత్రి ఖరారు చేసారు. కిలో కందిపప్పుధర రూ.160. స్టీమ్‌రైస్ రూ.49.ముడి బియ్యం రూ.48గా ఉంటుందని వెల్లడించారు. బహిరంగ మార్కెట్లో కందిపప్పు ధర రూ.180, స్టీమ్ రైస్ రూ.55.85గాను, ముడి బియ్యం రూ.52.40కి విక్రయిస్తున్నారు.

# నేడు ఇంధనశాఖపై శ్వేత పత్రం విడుదల

**విజయవాడ,జులై 8,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మంగళవారం ఇంధన శాఖపై శ్వేత పత్రం విడుదల చేస్తోంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సచివాలయం 1వ బ్లాక్‌లోని ఫస్ట్ ఫ్లోర్‌లో మధ్యాహ్నం 3గంటలకు శ్వేతపత్రాన్ని విడుదల చేసి, అనంతరం మీడియా సమావేశంలో రాష్ట్రంలో విద్యుత్తు ఉత్పత్తి పరిస్దితులు,బయట మార్కెట్లో కొనుగోలు చేస్తున్నందున ఆర్ధిక భారం.ఆయా డిస్కమ్‌ల పరిధిలో బకాయిల గురించి వివరిస్తారు.

రాష్ట్రంలో ఇంధనశాఖపై ఉన్న 1.20లక్షకోట్ల ఆర్ధిక భారాన్ని అధిగమించే పరిస్దితులు ఇతరంశాలను వివరిస్తారు. మధ్యాహ్నం జరిగే ఈ కార్యక్రమంలో ఇంధనశాఖా మంత్రి,వివిధ డిస్కంల అధికారులు పాల్గొంటారు.

# 22 నుంచి అసెంబ్లీ!

**విజయవాడ,జులై8,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి ఆర్దిక ప్రణాళిక సమావేశాలు ఈ నెల 22 నుంచి ఆరంభమవుతాయంటున్నారు.పూర్తి స్థాయి బడ్జెట్‌ను ఈ సమావేశాల్లో ప్రవేశపెట్టాలని ఆర్దిక శాఖ కసరత్తు చేస్తుంది.అయితే ఇది సాధ్యమయ్యేటట్లు కన్పించడం లేదు.ఈ క్రమంలో ఇప్పటికిప్పుడు పూర్తి స్థాయి ఆర్దిక ప్రణాళికను ప్రవేశపెట్టబడం కష్టం కాబట్టి ఓటాన్ అకౌంట్ మరో నాలుగు నెలలుపాటు కొనసాగేలా ఆర్డినెన్స్ తేవాలని ఆర్దికశాఖ భావిస్తోన్నట్లు సమాచారం. ఆర్థిక వెసులు బాటు వివిధ శాఖల్లోని ఆర్దిక పరిస్దితిపై స్పష్టత రావడానికి మరి కొంత సమయం పడుతుంది. వాటిపై స్పష్టత వచ్చిన తరువాత సెప్టెంబరులో పూర్తి స్థాయి బడ్జెట్ ప్రవేశ పెట్టాలనే ఆలోచనలో ఆర్దిక శాఖ ఉందంటున్నరు. ఆర్డినెన్స్ ప్రవేశపెట్టాలనే ప్రతిపాదనపై సీఎం చంద్రబాబు ఆమోదం కోసం ఆర్దిక శాఖ ఎదురు చూస్తున్నట్లు సమాచారం.

# బలమైన శక్తిగా భారత్

>> నన్నారు. ఓట్లు విషయంలో బలం పెరిగిందన్నారు. ప్రతిపక్షాలు దుష్ప్రచారం వల్ల నష ్టపోయినట్లు కూడా తెలిపారు. కాంగ్రెస్, యుపీఏ రాజ్యాంగం వందకు పైగా ఎమెండ్ మెంట్స్ చేసింది వారేనన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రాజ్యాంగాన్ని కొనియాడుతూ నమస్కరించారు. అంబేద్కర్‌కి భారతరత ్న ఇచ్చింది బిజెపి ప్రభుత్వమన్నారు. పంచతీర్థ అభివృద్ధికి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కారణమన్నారు. 21 నెలలు ఎమర్జెన్సీ విధించిన పార్టీ కాంగ్రెస్ అని ఆరోపించారు. మోడీ గ్యారంటీ కనుకనే ప్రజలు ఓట్లు వేసి గెలిపించారన్నారు. వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ మాట్లాడుతూ ఎన్నికల సరళి దేశంలో ఏన్డీ ్డయే కూటమి ఏర్పాటు అక్కడ జరిగిన ఎన్నికల సరళిపై సమీక్షలు చేయడం జరిగిందన్నారు. ఈసమావేశంలో రెండు తీర్మానాలు చేసుకున్నామని ఒకటి నరేంద్రమోడీకీ అభినం దనలు, రెండవది రాష్ట్రంలో అద్భుత విజయం ఇచ్చిన ప్రజలకు ధన్యవాదాలన్నారు. తీర్మానాన్ని కేంద్ర సహాయ మంత్రి శ్రీనివాసరావు రాజు, సీఎం రమేష్, సోము వీర్రాజు సమర్పించారు.25 కోట ్ల మంది ప్రజలు పేదరికం నుండి బయటకి వచ్చి సంతోషంగా జీవిస్తుందనే పరిస్థితులు గురించి వివరించారు. రైతులకు పీఎం కిషన్ సహాయం ఎరువుల సహాయం పూర్తికాని పెండింగ్ ప్రాజెక్టుల గురించి వివరించారు. 50కోట్ల మందికి ఆయు ష్మాన్ భారత్ కింద కోట్ల లబ్ధి , 30కోట్ల ్ల సురక్ష భీమ యోజన, 45 కోట్ల మందికి ముద్ర యోజన లబ్ధిపొందారని గుర్తు చేశారు. కూటమి ఏర్పాటుకు ప్రధాన పాత్ర పోషించిన జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌కి, కార్యకర్తల మధ్య సమన్వయాన్ని సక్రమంగా ఉండేలా చూసిన చంద్రబాబుకు ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలో అవినీతి పాలన నుండి విముక్తి కల్పించి, రాక్షస పార్టీ వైఎస్ఆర్‌సిపి అంతానికి చరమగీతం పాడటానికి కారణమైన ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు.

## వారం - వర్జ్యం

తేది : 09-07-2024, మంగళవారం,
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
ఆషాఢమాసం, ఉత్తరాయనం,
గ్రీష్మ ఋతువు, శుక్లపక్షం,
తదియ ఉ.6.09
ఆశ్లేష ఉ.7.52
వర్జ్యం రా.9.03-10.48
దు.ఉ.8.24-9.16, 2) రా.12.09-1.01
శుభసమయం : ఉ.7.00-7.30,
సా.5.40-6.18
రాహుకాలం - మ.3.00-4.30

## వార్తాఫలం

**మేషం :** నూతన ప్రయత్నాల్లో ఆటంకాలు ఎదురైన అధిగమిస్తారు. బంధువుల నుండి కీలక సమాచారం అందుకొంటారు.

**వృషభం :** పాత మిత్రులను కలిసి ఆనందంగా గడుపుతారు. దూర ప్రాంతాల నుండి కీలక సమాచారం అందుకొంటారు.

**మిథునం:** అనుకోని సమస్యలు ఎదురైన అధిగమిస్తారు. సేవ కార్యక్రమాలలో పాల్గొంటారు.

**కర్కాటకం :** నూతన వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. సోదరులను కలిసి ఆనందంగా గడుపు తారు.

**సింహం:** పనులలో విజయం సాధిస్తారు. అనుకోని సమస్యలు ఎదురైన అధిగమిస్తారు.

**కన్య :** అనుకోని విధంగా ధన, వస్తు లాభాలు పొందుతారు. భూవివాదాలు తీరి లబ్ధిపొందుతారు.

**తుల :** ఆర్థికలావాదేవీలు లాభసాటిగా సాగుతాయి. ప్రముఖుల కలయిక. రుణబాధలు తీరి ఊరట చెందుతారు.

**వృశ్చికం:** దూరపు బంధువులతో ఏర్పడిన విరోధాలు పరిష్కరించుకొంటారు. నూతన ఉదోగావకాశాలు.

**ధనుస్సు:** ఉద్యోగాలలో పదోన్నతులు పొందుతారు. వృత్తి, వ్యాపారాలలో అభివృద్ధి సాధిస్తారు.

**మకరం:** ముఖ్యమైన పనులు నెమ్మదిగా సాగుతాయి. ప్రయాణాలలో ఆటంకాలు ఎదురైన అధిగమిస్తారు.

**కుంభం:** ముఖ్యమైన నిర్ణయాలలో జీవిత భాగస్వామి సలహాలు తీసుకొంటారు. బంధువుల నుండి శుభవార్తలు.

**మీనం :** ప్రముఖుల కలయిక. సంఘంలో గౌరవం. విందు, వినోదాలు శుభకార్యాలలో పాల్గొంటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

9-7Pg3exHMNWJQEPKC.qxd:9-7Pg3exHMNWJQEPKC.qxd 1/1/02 5:49 AM Page 1





# అంగన్‌వాడీ పిల్లల ఆహారం తనిఖీ

## ప్యాకేజీ అందాకే కాలనీలకు తరలించాలి ఏలూరు కలెక్టర్ కె.వెట్రిసెల్వి

**ప్రభాతవార్త: ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా (కుక్కునూరు):** ఏలూరు జిల్లా కుక్కునూరి మండలంలో ఇబ్రహీంపేట తదితర ప్రాంతాలలో పోలవరం ప్రాజెక్టు నిర్వాసితుల సమస్యలను పరిష్కరించాలని అంతవరకు వారిని కాలనీలకు పంపవద్దని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు.మండలంలోని ఇబ్రహీంపేటలో సోమవారం ఆమె పర్యటించారు.ఈ సందర్భంగా ముంపు మండలాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై మాట్లాడారు ఈ సందర్భంగా కాలనీ ప్రజలు వచ్చి సమస్యలు వివరించారు.గోదావరి గట్టుకు ఆనుకుని ఉన్న ప్రజలుకు ప్రాజెక్టు నష్టపరిహారం ఈరోజు వరకు అందలేదని వారు ఆవేదన చెందారు.విద్యుత్ కనెక్షన్ సమస్యలను పెదరాయగూడెంలో ఉన్నత పాఠశాలలో నెలకొన్న సమస్యలను, ఉప్పెనపల్లి స్కూల్ సమస్యలను ప్రజలు వివరించగా వెంటనే కలెక్టర్ విద్యాశాఖాధికారులను తక్షణం పరిష్కరించాలని ఆదేశించారు. పీసా చట్టం ప్రకారం మండలంలో ఎటువంటి సమావేశం నిర్వహించలేదని ప్రజలు కలెక్టర్‌కు పిర్యాదు చేసారు.పొలాలకు విద్యుత్ కనెక్షన్‌లు లేక ఇబ్బందిపడు తున్నామని రైతులు వివరించారు.కలెక్టర్ దామచర్లలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసారు. అక్కడ పిల్లలకు పెడుతున్న ఆహారాన్ని రుచి చూసి సంతృప్తి వ్యక్తంచేసారు. మెను తప్పనిసరిగా అందించాలన్నారు. ఎల్లప్పగూడెంలో పలువురు ప్యాకేజీలో నగదు,ఇంటి వసతి అందలేదని తెలిపారు ఆర్డీఓ కె.అద్దయ్య పాల్గొన్నారు కాగా ఏలూరు కలెక్టరేట్‌లో నిర్వహించిన మీ కోసం పిర్యాదుల విభాగంలో 234 పిర్యాదులను జాయింట్ కలెక్టర్ బి.లావణ్యవేణి స్వీకరించారు అత్యధికంగా భూ కబ్జాలు,ఆన్‌లైన్ సమస్యలు,కరెంట్ సమస్యలు వచ్చాయి.జిల్లా కలెక్టర్ వరద ప్రమాదాలకు సంబంధించి రివ్యూ నిర్వహించారు. ముంపు మండలాలకు సంబంధించి ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు.లైఫ్ బోట్లు, జాకెట్లు, రవాణ వాహనాలు సిద్దంచేసుకోవలన్నారు. అధికారులు ఎం.సూర్యతేజ, కె.అద్దయ్య, శాంతకుమారి, తూతిక శ్రీనివాస్,శ్రీహరి, చిన్నారావు,లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు.

# టిటిడి ఇంజినీరింగ్ పనుల నిధుల్లో వాటాలెందరికి?

**తిరుపతి,జులై 8ప్రభాతవార్తప్రతినిధి:** ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానమ్‌లోని ఇంజనీరింగ్ విభాగంలో గత ఐదుసంవత్సరాలుగా "రివర్స్ టెండరింగ్"పేరుతో చేపట్టిన పనులు నిధులు కేటాయింపుల్లో ఎవరి వాటాలెంత? అనేది ఇప్పుడు టిటిడి వర్గాల్లో పెద్ద దుమారం రేపుతోంది. కోట్లాదిరూపాయల పనులను కొందరికే అప్పగించడంపై ఆంతర్యమేమిటని ?లబ్ధిపొందిన కాంట్రాక్టర్‌కు, టిటిడి ఇంజనీరింగ్ విభాగం ఉన్నతాధికారులకు,ధర్మకర్తలమండలి పెద్దలకు ఆర్థిక లావాదేవీలు జరిగాయనే కోణంలో ప్రభుత్వ విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు రికార్డులు స్వాధీనం చేసుకున్నారు. ఈ రికార్డులు పరిశీలనలో విస్తుగొల్పే విషయాలు వెలుగుచూశాయనేది టిటిడిలో గుప్పుమంటోంది. దీనికి తగ్గట్లు తిరుపతికి చెందిన శ్రీవారి భక్తుడు, బిజెపి నేత పి.నవీన్‌కుమార్‌రెడ్డి స్వయంగా విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం ఎస్పీ అధికారి కరీముల్లా షరీఫ్‌ను కలసి ఆధారాలు అందజేయడం ఇప్పుడు సంచలనంగా మారింది. టిటిడిలో గత ఐదేళ్ళలో 14 అంశాలకు సంబంధించి జరిగిన అవినీతి అక్రమాలపై 40మంది సభ్యులున్న ప్రభుత్వ విజిలెన్స్ బృందం తిరుపతిలోని టిటిడి పరిపాలన భవనంలో తనిఖీలు, రికార్డులు స్వాధీనం చేసుకోవడం, పలువురి బాధ్యులైన అధికారులను, ఉద్యోగులను విచారణ చేసి వివరాలు రాబట్టడం జరిగింది. గత వారంలో మూడురోజులు తిరుపతిలోనే తిష్టవేసిన విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం అధికారులకు ఇంజనీరింగ్ పనులకు సంబంధించి ఆదివారం కొన్ని ఆధారాలతో నివేదికలు అందడంతో సోమవారం మరింత లోతుగా టిటిడి పరిపాలన

**-ప్రభుత్వ విజిలెన్స్ తనిఖీల్లో నిధులు దుర్వినియోగం జరిగాయనే వాదనలు !!**

భవనంలో సోదాలు చేశారు. కోట్లాదిరూపాయలు ఇంజనీరింగ్ పనులు కొంతమంది కాంట్రాక్టర్లకే కట్టబెట్టడం వెనుక ఉన్న లావాదేవీలు, టిటిడికి ఏంత నష్టం జరిగిందనే కోణంలో సమాచారం రాబట్టారు. నివేదికలు తయారుచేసిన విజిలెన్స్ అధికారులు ప్రభుత్వానికి సమర్పించి తదుపరి చర్యలకు ఉపక్రమిస్తుందనేది టిటిడిలో చర్చనీయాంశంగా మారింది. గత మూడునాలుగు నెలలకాలంలో టిటిడి ధర్మకర్తలమండలి, అధికారులు తీర్మానం చేసి నిధులు మంజూరుచేసిన పనుల్లో కొన్ని పూర్తిచేయడం, మరికొన్ని జరుగుతుండటం, ఇంకా కొన్ని పనులు అస్సలు మొదలుపెట్టకపోవడం కూడా ఉందనేది సమాచారం రాబట్టారు. మొత్తం 19 పనుల్లో ఐదువరకు ఇంజనీరింగ్ పనులు మొదలు కాకపోగా తిరుపతిలో శ్రీనివాసం సబ్‌వే పనులు టెండర్లు రద్దుయ్యాయి. దాదాపు 3కోట్ల రూపాయలతో శ్రీనివాసం సబ్‌వే పనులు చేపట్టేందుకు గుంటూరుకు చెందిన ఓ సంస్థకు అప్పగించారు.అయితే ఈ పని చివరినిమిషంలో రద్దయ్యింది. అయితే ఇందులో 30లక్షలు రూపాయల వరకు చేతులు మారాయనేది తీవ్ర ఆరోపణ, అలాగే తిరుపతి రూరల్ చెర్లోపల్లినుండి శ్రీనివాసమంగాపురం వరకు తారురోడ్డు నిర్మాణానికి 16కోట్ల రూపాయలు వ్యయం అంచనా వేయగా 1.5కోట్లు చేతులుమారాయనేది ఆరోపణలు. తిరుపతికి చెందిన ఓ కాంట్రాక్టర్‌కు పని అప్పగించారు. ఈ పనులు ప్రారంభంకాలేదు. తిరుచానూరులో యాత్రికుల వసతి సముదాయం (పిఎసి)నిర్మాణం కోసం 20కోట్లు రూపాయలు వ్యయంగా అంచనావేయగా 2కోట్లు దుర్వినియోగం అయ్యాయనేది ఆరోపణలు. ఈ పనులు తిరుపతికి చెందిన ఓ సంస్థకు అప్పగించారు. తిరుమలలో ఆకాశగంగ -పాపవినాశనం మార్గం సిమెంట్‌రోడ్డు, తారురోడ్డు నిర్మాణానికి40కోట్లు రూపాయలు వ్యయం అంచనా వేయగా దీనిలో కూడా 4కోట్ల రూపాయలవరకు దుర్వినియోగం అవుతాయనేది ప్రధాన ఆరోపణ. ఇంకా తిరుపతిలో కొన్ని పనులు పూర్తవగా, మరికొన్ని పనులు అంచనాలలోనే ఉన్నాయి. ఈ పనులకు కాంట్రాక్టర్లకు అప్పగించినా మరీ ఏమేరకు నిధులు చేతులు మారాయి?దుర్వినియోగం అయ్యాయనేది విజిలెన్స్ అధికారుల దర్యాప్తులో వెలుగుచూడనున్నాయి.

# ఎపి, తెలంగాణ సిఎంల సమావేశంపై రాని స్పష్టత



**విజయవాడ,జూలై 8,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ,తెలంగాణా ముఖ్యమంత్రుల నడుమ జరిగిన సమావేశంలో ఏం జరిగిందనే అంశంపై స్పష్టత లేదని జలవనరులశాఖ మాజీ మంత్రి అంబటి రాంబాబు వ్యాఖ్యానించారు,ఈ సమావేశం కేవలం చంద్రబాబు,రేవంత్‌రెడ్డిలు తమ,తమ రాజకీయ ప్రయోజనాల కోసం జరుపుకున్నట్లు ఉందన్నారు.ఆయన సోమవారం మీడియాతో మాట్లాడుతూ తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చుకున్న లీకులను బట్టి చూస్తే అక్కడ ఆంధ్రప్రదేశ్ హక్కులను ముఖ్యమంత్రి చంద్రబాబు గాలికి వదిలేసినట్లు కన్పడుతుందన్నారు.పోలవరం విషయంలో తెలంగాణా, ఆంధ్రప్రదేశ్,ఛతీస్‌గఢ్ మధ్య బేదాభిప్రాయాలున్నాయన్నారు.పోలవరం ప్రాజెక్టుకు ద్రోహం చేసే పనిని చంద్రబాబు చేస్తున్నారన్నారు.చంద్రబాబు ప్రచారాన్ని చేసి అబద్దాలను నిజంలా ప్రచారం చేస్తారని

**- మాజీ మంత్రి అంబటి రాంబాబు**

విమర్శించారు.రివర్స్ టెండరింగ్,కాంట్రాక్టర్ మార్చడం వలన పోలవరానికి నష్టం జరుగలేదన్నారు. చంద్రబాబు ప్రభుత్వం డయాఫ్రమ్ వాల్ మిస్టేక్‌గా కట్టడం వలన నష్టం జరిగిందన్నారు. పోలవరం మీద చంద్రబాబుకి చిత్తశుద్ధి లేదన్నారు.దానిపై డబ్బు సంపాదించుకోవాలనే ఆలోచన చంద్రబాబుదన్నారు. మోడీనే గతంలో చంద్రబాబు పోలవరాన్ని ఎటీఎంలా వాడుతున్నారని విమర్శించారన్నారు. రాష్ట్ర విభజన హామీలలో తెలంగాణా ప్రభుత్వం డిమాండ్స్ ఎక్కువగా ఉన్నట్లు తెలుస్తుందన్నారు.చంద్రబాబుగారరు ఆంధ్రప్రదేశ్ కోసం పనిచేయాలన్నారు.సీఎంగా ఆయన చేస్తున్న పని మంచిది కాదన్నారు. చంద్రబాబు జగన్ మీద అనేక ఆరోపణలు చేస్తున్నారు.నీచంగా దిగజారి వ్యక్తిత్వంపై ఆరోపణలు చేస్తున్నారన్నారు.ఆ స్థాయిలో చంద్రబాబుపై తాము చేస్తే ఆయన పరిస్థితి ఎంటీ అన్నారు.ప్రజల్లో జగన్‌కు ఆదరణ తగ్గలేదన్నారు.ఈ విషయం చంద్రబాబుకు తెలుసు,మేం ఓడిపోయాం కాబట్టి మౌనంగా ఉంటున్నామని చంద్రబాబు తమపై కామెంట్ చేసారన్నారు.మేము ప్రజల్లో ఉన్నాం,తమది మౌనమో వ్యూహమో ఆయనకు తెలియంది కాదన్నారు.దేశంలో నెంబర్1 రాజకీయ నాయకుడిగా చెప్పుకునే చంద్రబాబు హోదా ఎందుకు వదిలేసారు.2014లో కేసుల కోసం ఏపీణి పణంగా చంద్రబాబు పెట్టార న్నారు ఇద్దరు సీఎంలు కలవడం కాదు, చర్చాం శాలను రహస్యంగా ఉంచారన్నారు. రాష్ట్ర విభజన జరిగాక అనేక అంశాలు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. విభజన జరిగాక మొదటి సీఎంగా చంద్రబాబు పనిచేసారు.ఆయన ఎందుకు ఉమ్మడి రాజధానిని వదిలేసి పారిపోయి వచ్చారన్నారు. తప్పు చేసాడు కాబట్టి మెడపట్టుకుని చంద్రబాబును హైదారాబాద్ నుంచి గెంటుపాకన్నారు. చంద్రబాబుకు అమరావతిపై చిత్తశుద్ధి ఉంటే ఎందుకు అక్కడ తాత్కాలిక భవనాలను కట్టారన్నారు.

# తిరుమల సమాచారం

## విద్యాప్రసన్నతీర్థస్వామికి టిటిడి పెద్దమర్యాద



**తిరుమల,జులై 8ప్రభాతవార్తప్రతినిధి:** కర్నాటక కుక్కే సుబ్రమణ్యమఠం పీఠాధిపతి విద్యాప్రసన్నతీర్థస్వామికి తిరుమల తిరుపతి దేవస్థానమ్ అధికారులు పెద్దమర్యాదతో స్వాగతం పలికారు.చాతుర్మాసదీక్షలకు ముందు సోమవారం ఉదయం శిష్యులతోకలసి తిరుమలకు చేరుకున్న విద్యాప్రసన్నతీర్థస్వామికి టిటిడి జెఇఒ వీరబ్రహ్మం, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఆలయ అర్చకులు సంప్రదాయంగా స్వాగతం పలికారు. ఆలయంలోనికి చేరుకున్న స్వామి తొలుత ధ్వజస్తంభం మొక్కారు.

అనంతరం రంగనాయకుల మండ పంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. జెఇఒ వీరబ్రహ్మం స్వామివారికి శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## శ్రీవారి ఆశీస్సులతో అంతా శుభాలు కలగాలి

**- గోవా రాష్ట్ర స్పీకర్ రమేశ్ తవట్కర్**



**తిరుమల,జులై 8ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో ప్రజలందరికీ శుభాలు కలగాలని, గోవా రాష్ట్రం మరింతగా పర్యాటకంలో కొత్తపుంతలు తొక్కాలని ఆ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ రమేశ్ తవట్కర్ అన్నారు. దేవుడ్ని దర్శించుకుంటే మనసు ఎంతో ఉల్లాసంగా ఉంటుందన్నారు. సోమవారం ఉదయం కుటుంబంతో కలసి తిరుమలకు వచ్చిన గోవా స్పీకర్ తవట్కర్‌కు టిటిడి అధికారులు స్వాగతం పలికి స్వామివారి దర్శనం చేయించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు స్వామి వారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## అందరిపై వెంకన్న ఆశీస్సులుండాలి

**- శ్రీవారిసేవలో ఎమ్మెల్యే యరపతినేని**



**తిరుమల,జులై 8ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో తెలుగుప్రజలకు శుభాలు కలగాలని స్వామివారిని ప్రార్థించినట్లు గురజాల ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసులు తెలిపారు. కుటుంబంతో కలసి సోమవారం ఆయన తిరుమలకు చేరుకుని విఐపి బ్రేక్ దర్శనాల సమయంలో వెంకన్నను దర్శించుకున్నారు. రంగ నాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# ఘనంగా వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలు



వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి వేడుకల్లో మాట్లాడుతున్న సజ్జల

**విజయవాడ,జూలై8,ప్రభాతవార్తప్రతినిధి:** వైఎస్ రాజశేఖరరెడ్డి 75వ జయంతి వేడుకలను తాడేపల్లిలోని వైసీపీ కేంద్ర కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో వైకాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి, మాజీ మంత్రులు అంబటి రాంబాబు, పార్టీ నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి అంబటి రాంబాబు మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో సీఎంగా పని చేసి రాష్ట్ర అభివృద్ధికోసం పాటుపడిన నాయకుడు రాజశేఖర్ రెడ్డి అని కొనియాడారు. గుర్తుండి పోయే పథకాలు పెట్టి ప్రజలు గుండెల్లో నిలిచి పోయారు. ఆయన చనిపోకుండా ఉంటే రాష్ట్రం పరిస్థితి వేరులా ఉండేదని అంబటి రాంబాబు అన్నారు. రాజశేఖర్ రెడ్డికి కూడా ఒడి దుడుకులు వచ్చాయి. ఆయనే మనకు స్ఫూర్తి. కార్యకర్తలు ఎవరు నిరుత్సాహ పడకుండా ఉండాలని అంబటి సూచించారు.సజ్జల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ..ప్రపంచ వ్యాప్తంగా ఉన్నవైఎస్ఆర్ అభిమానులకు శుభాకాంక్షలు సమాకాలిన చరిత్రలో రాజశేఖర్ రెడ్డిని చూశాం. ఆయన స్ఫూర్తి నుండి పుట్టిన పార్టీ వైఎస్సార్సీపీ. జగన్ మోహన్ రెడ్డి రాష్ట్ర అభివృద్ధికోసం, పేద ప్రజలకోసం పనిచేశారు. గడిచిన ఐదేళ్ళలో ఇచ్చిన హామీలన్నీ అమలు చేసి ఓట్లు అడిగాం. అయినా, ఫలితాలు వేరుగా వచ్చాయి. రాజకీయాలలో ఒడిదుడుకులు కామన్ అని సజ్జల అన్నారు. రాష్ట్ర పరిస్థితి దారుణంగా ఉందన్న కూటమి అమలుకాని హామీలు ఇచ్చారు. రాష్ట్ర పరిస్థితి తెలిసి చంద్రబాబు ఎలా హామీలు ఇచ్చాడని సజ్జల ప్రశ్నించారు. గత పాలనలో కులం, మతం చూడకుండా పథకాలు ఇచ్చామని సజ్జల తెలిపారు. కూటమి అధికారంలోకి వచ్చాక దాడులు పెరిగాయని ఆరోపించారు. కూటమి వచ్చాక అన్ని వ్యవస్థలను బలహీన పరుస్తున్నారు. చంద్రబాబు పాలన రాష్ట్రం మళ్ళీ వెనక్కి వెళ్లేలా ఉంది. రాబోయేకాలంలో పార్టీలో లోపాలను సరిదిద్దుకొని ముందుకు పోతాం. పోరాటం చేయడం జగన్ మోహన్ రెడ్డికి కొత్త కాదు. కార్యకర్తలు అందరూ స్ట్రాంగ్ గా ఉండాలని సజ్జల సూచించారు. ఇచ్చిన హామీలు పక్కదారి పట్టేలా చంద్రబాబు చూస్తున్నాడు, ప్రజల పక్షం వైసీపీ ఉంటుంది. రాబోయే రోజుల్లో అంతా మంచే జరుగుతుందని సజ్జల అన్నారు.

**నాన్నా..ఈరోజు మా అందరికీ పండుగ రోజు - ఎక్స్‌వేదికగా మాజీ సీఎం జగన్ ట్వీట్**

తన తండ్రి దివంగత వైఎస్ రాజశేఖర్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి జగన్ ఎక్స్ వేదికగా భావోద్వేగంతో కూడిన ట్వీట్ చేశారు. 'నాన్నా...మీ 75వ పుట్టినరోజు మా అందరికీ పండుగ రోజు కోట్లాది కుటుంబాలు ఇవాళ మిమ్మల్ని జ్ఞాపకం చేసుకుంటున్నాయి. వైసీపీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు మీ పుట్టినరోజున సేవా కార్యక్రమాల్లో ముందుకు సాగుతున్నారు. శ్రేయస్సు కోసం మీరు చూపిన మార్గం మాకు శిరోధార్యం. జీవితాంతం మీరు పాటించిన క్రమశిక్షణ, చేసిన కఠోర శ్రమ, రాజకీయాల్లో మీరు చూపిన ధైర్యసాహసాలు మాకు మార్గం. మీ ఆశయాల సాధనే లక్ష్యంగా, కోట్లాది కుటుంబాల క్షేమమే ధ్యేయంగా..చివరివరకూ మా కృషి' అని ఆయన ట్వీట్ చేశారు. మరోవైపు ఇడుపులపాయలోని వైస్ ఘాట్ వద్ద తన భార్య భారతితో కలిసి జగన్ నివాళి అర్పించారు.భర్త, కొడుకు, కోడలు, కూతురుతో కలిసి ఏపీసీసీ అధ్యక్షురాలు షర్మిల నివాళి అర్పించారు. జగన్, షర్మిల ఇద్దరూ విడివిడిగా తమ త్రండికి నివాళి అర్పించి, ప్రార్థనలు నిర్వహించారు. పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల నేతృత్వంలో రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ వైఎస్ రాజశేఖరరెడ్డి 75వ జయింతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.విజయవాడ ఆంధ్రరత్న భవనంలో వైఎస్ రాజశేఖరరెడ్డి చిత్రపటానికి పలువురు నేతలు నివాళులర్పించారు.

## జోడో పాదయాత్రకు వైఎస్ఆర్ స్ఫూర్తి:

**వీడియో సందేశంలో రాహుల్ గాంధీ**

**విజయవాడ.జూలై8,ప్రభాతవార్తప్రతినిధి:** వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అసలైన ప్రజా నాయకుడు అని కాంగ్రెస్ అగ్రనేత,లోక్‌సభలో విపక్షనేత రాహుల్ గాంధీ అన్నారు. వైఎస్ఆర్ జయంతి సందర్భంగా నివాళి అర్పించి ప్రత్యేకంగా వీడియో సందేశం విడుదల చేశారు. ఎల్లప్పుడూ ప్రజల కోసమే బతికిన నాయకుడు రాజశేఖర్‌రెడ్డి అని కొనియాడారు. ఆయన బతికి ఉంటే ఏపీ ముఖచిత్రం వేరేలా ఉండేదన్నారు. కష్టాలు, కన్నీళ్లు ఉండేవి కావని తెలిపారు. వైఎస్ఆర్ వారసత్వాన్ని షర్మిల సమర్థంగా ముందుగా తీసుకువెళ్తుందని పేర్కొన్నారు. ఆమె నాయకత్వం లో కాంగ్రెస్ పార్టీ బలోపేతం అవుతుందని చెప్పారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి నుంచి తాను వ్యక్తిగతంగా ఎంతో నేర్చుకున్నట్లు చెప్పారు. జోడో యాత్రకు ఆయన పాదయాత్రే స్ఫూర్తి అని రాహుల్ గాంధీ పేర్కొన్నారు.

## పేరుకు రక్షక భట నిలయం - భవనాలు ఫుల్, సిబ్బంది నిల్ శ్రీకాళహస్తి రూరల్ పోలీస్‌స్టేషన్ దీనస్థితి

**శ్రీకాళహస్తి రూరల్ జూలై 8 ప్రభాతవార్త** గత కొన్ని సంవత్సరాలుగా రక్షకభట నిలయాలు కేవలం ప్రజా ప్రతినిధుల సేవకే పరిమితమయ్యారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలకు సంబంధించిన పోలీసు స్టేషన్ల పరిస్థితి దయనీయంగా మారింది.ఐదేళ్ళ పాటు ఈ పోలీసు స్టేషన్లకు జనం వెళ్ళాలంటే భయం. మూడు నక్షత్రాలు ధరించిన ఖాకీ అధికారులు కేవలం అధికార పార్టీ నాయకుల ఎస్కార్ట్‌కు పరిమితయ్యారు. అధికార పార్టీ ఆదేశాలతో కేసుల నమోదుకే సరిపోయారు. ఇక పై స్థాయి అధికారులు కూడా పాలకుల అదేశాలతో ఎవరు కావాలంటే వారిని పోస్టింగ్ ఇచ్చారు. ప్రజల రక్షణ గాలిలో దీపమైంది. ఏ పోలీసు స్టేషన్‌కు కూడా సామాన్య ప్రజలకు న్యాయం కోసం వెళ్ళాలంటే తమపైనే ఎక్కడ కేసులు బనాయిస్తారో అని వణికిపోయారు.పోలీసు స్టేషన్లో మూడు స్టార్లు కల్గిన అధికారే సర్వాధికారి. శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని రూరల్ పోలీసు స్టేషన్ పరిస్థితి దయనీయంగా మారింది.ఇది పేరుకే పోలీస్‌స్టేషన్ కానీ ఇక్కడ సిబ్బంది కరువు.ప్రజలకు భద్రత కల్పించాల్సి న పోలీసుస్టేషన్ 'ఇన్‌చార్జిల'తో సాగుతుంది. శ్రీకాళహస్తి మండలం రాష్ట్రంలోనే అతి పెద్దది. ఇందులో 46 పంచాయతీలు,66 రెవెన్యూ గ్రామాలు సుమారు వంద కిలో మీటర్ల నిడివి కల్గిన మండలానికి సంబంధించిన పోలీసు స్టేషన్‌లో 38 మంది కానిస్టేబుల్స్ ఉండాలి. కానీ 18 మంది ఉన్నారు. ఇక ఇద్దరు ఎస్ఐలు ఉండాలి. ఒక సిఐ ఉండాలి కానీ రెండు పోస్టులు ఖాళీగానే ఉన్నాయి. మండలానికి సంబంధించిన కార్యాలయాలన్ని శ్రీకాళహస్తిలోనే కేంద్రీకృత మయ్యాయి. ఇక మండలం కూడా ఒకే విధంగా లేదు. కొంత మండలం తూర్పు నుంచి పడమరగా ఉండగా మరి వైపు ఉత్తర దక్షిణంగా విస్తరించి ఉంది.

# ప్రకృతి వైపరీత్యాలు, ఇతర విపరిణామాల సమయంలో సమర్ధవంతంగా వ్యవహరించేలా కార్యాచరణ: హోంమంత్రి అనిత



**విజయవాడ,జూలై8,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రకృతి వైపరీత్యాలు,ఇతర విపరిణామాల సమయంలో అత్యంత సమర్ధవంతంగా రాష్ట్ర విపత్తులు నిర్వహణ మరియు అగ్నిమాపక శాఖ' పనిచేసేందుకు వీలుగా కార్యచరణ రూపొందించుకోవాలని రాష్ట్రం అంతరింగక శాఖా మంత్రి వంగలపూడి అనిత ఆదేశించారు.,సామాజిక వ్యవస్థలో అనుహ్య పరిణామాలు తలెత్తిన సందర్భంలో వ్యూహాత్మకంగా వ్యవహరించాలన్నారు.ప్రకృతి వైపరీత్యాలు సంభవించిన సమయంలోను చాకచక్యంగా పనిచేయాలన్నారు.రాష్ట్ర విపత్తులు నిర్వహణ మరియు అగ్నిమాపక శాఖ'హోమ్ శాఖ మంత్రివర్యులు శ్రీమతి వంగలపూడి అనిత గారి అధ్యక్షతన సోమవారం రాష్ట్ర విపత్తులు నిర్వహణ. అగ్నిమాపక శాఖ' పై పూర్తిస్థాయి సమీక్ష సమావేశం జరిగింది.ప్రిన్సిపల్ సెక్రటరీ హోమ్ డిపార్ట్‌మెంట్. శ్రీ హరీష్ కుమార్ గుప్తా ఐపీఎస్ డిజి ఫైర్ అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్న శ్రీ శంక బ్రత బాక్షి ఐపిఎస్ ఫైర్ శాఖ అదనపు సంచాలకులు ఫైర్ అధికారులు పాల్గున్నారు. ముఖ్యంగా అగ్నిమాపక శాఖ ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలైన అగ్నిమాపక వాహనాలు గురించి చర్చించడం మరియు భవనాల నిర్మాణానికి తగిన వనరులు సమకూర్చుకొనుట గురించి చర్చించడం జరిగినది. ఇందులో భాగంగా 15వ ఆర్థిక సంఘం" అగ్ని మాపక సేవల ఆధునికీకరణ" క్రింద వచ్చే నిధులను సక్రమంగా వినియోగించుకొనుటకు తగిన ప్రణాళిక రూపొందించుకొని, పూర్తిగా ఖర్చు పెట్టేవిధంగా తగిన చర్యలు తీసుకోవాలని ఫైర్ డిపార్ట్మెంట్ అధికారులను హోమ్ శాఖ మంత్రివర్యులు శ్రీమతి వంగలపూడి అనిత గారు ఆదేశించడమైనది. ప్రభుత్వం అత్యవసర పనులకు అవసరమైన నిధులు సమకూర్చి అగ్నిమాపక శాఖ తక్షణ అవసరాలకు ప్రాధాన్యత ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవడమైనది. రాబోవు 5 సం॥ల్లో అగిన మాపక శాఖ ఆధునీకరణ పరికరాలు మరియు వసతులతో ఒక దీర్ఘకాలిక ప్రణాళిక రూపొందించుకొని ఎటువంటి విపత్తులు,

అగ్నిప్రమాదాలు, తుఫాన్లు, వరదలు, రోడ్స్ రైల్ ప్రమాదాలను పూర్తి స్థాయిలో ఎదుర్కొనేందుకు సమాయత్తం అయ్యేలా ప్రభుత్వం పూర్తిగా సహకరిస్తుంది. కొన్ని అవాంచనీయ ఘటనలు జరిగినప్పుడు చాలా అప్రమత్తంగా ఉండాలన్నారు.ఇక రాష్ట్రంలో శాంతిభద్రతల పరిస్దితులు పూర్తి అదుపులో ఉన్నాయన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ముగ్గురు మృతి

**గమ్యం చేరకుండానే అనంతలోకాలకు**



దర్యాప్తు చేస్తున్న పోలీసులు

**ప్రభాతవార్త: ద్వారకా తిరుమల.:**ఏలూరు జిల్లా ద్వారకా తిరుమల మండలం లక్ష్మీపురం హైవే వద్ద సోమవరం తెల్లవారుజామున రోడ్డు ప్రమాదం జరిగింది ఈ ప్రమాదంలో ముగ్గురు అక్కడికక్కడే చనిపోగా మరో ఇద్దరిని ఆసుపత్రికి చేర్చారు.హైదరాబాద్ నుండి రాజోలు వెళుతుండగా ఈ ప్రమాదం జరిగింది హైదరాబాద్‌లో సాఫ్ట్‌వేర్ ఉద్యోగానికి సంబం ధించి రాచబత్తెన భాగ్యశ్రీ ఇంటర్వ్యూకు వెళ్ళారు తిరిగి వస్తుండగా ఆగి వున్న లారీని వారు ప్రయాణిస్తున్న కారు ఢీకోనడంతో భాగ్యశ్రీ, బొమ్మన కమలాదేవి, నాగ నితిన్‌కుమార్ అనే బాలుడు అక్కడకక్కడే చనిపోయారు. డ్రైవర్ దుర్గవంశీ,నాగేష్‌లను ఏలూరు ఆశ్రం ఆసుపత్రికి తరలించారు ప్రమాదం వార్త తెలియగానే జిల్లా ఎస్పీ మేరీ ప్రశాంత్ ఘటనా స్తలానికి వచ్చి పరిశీలించారు.ద్వారకా తిరుమల పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.



## బంగ్లాదేశ్ ప్రతినిధి బృందం ఆదానీ కృష్ణపట్నం ఓడరేవు సందర్శన

**ముత్తుకూరు, (నెల్లూరు) జులై 8, ప్రభాతవార్త** రెండు దేశాల మధ్య సన్నిహిత సముద్ర సహకారం, వాణిజ్యం కోసం అవకాశాలను అన్వేషించడానికి తీర ప్రాంత షిప్పింగ్ ఒప్పందంలో భాగంగా 13 మంది సభ్యుల బంగ్లాదేశ్ ప్రతినిధి బృందం ఆదానీ కృష్ణపట్నం పోర్టును సోమవారం సందర్శించింది. పరస్పర సముద్ర వాణిజ్యాన్ని పెంపొందించడానికి సున్నితమైన మరింత సమర్ధవంతమైన నావిగేషన్‌కు భరోసా ఇవ్వడానికి ఈ ఒప్పందం నిబద్ధతను నొక్కి చెబుతుంది. ప్రతినిధి బృందంతో పాటు భారత ప్రభుత్వంలోని సీనియర్ అధికారులు, భారత అంతర్గత జలమార్గాల అథారిటీ నౌకాశ్రయాలు, షిప్పింగ్, జలమార్గాల మంత్రిత్వ శాఖ, డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ షిప్పింగ్, సెంట్రల్ బోర్డ్ ఆఫ్ పరోక్ష పన్నులు, కస్టమ్స్ ప్రతినిధులు పాల్గొన్నారు. వారి పర్యటన సందర్భంగా ప్రతినిధి బృందం కృష్ణపట్నం ఓడరేవు యొక్క సాంకేతిక కార్యకలాపాలు, వాణిజ్య అవకాశాలు, సమగ్ర మౌలిక సదుపాయాలపై వివరణాత్మక ప్రదర్శనలను స్వీకరించింది. సముద్ర వాణిజ్య నావిగేషన్‌ను నిర్వహించడంలో, ఎగ్జిమ్ వాణిజ్యానికి గల సంభావ్యతను నిర్వహించడంలో పోర్ట్ యొక్క సామర్థ్యాలపై అంతర్ దృష్టిని పొందడానికి వారు కీలకమైన సౌకర్యాలను సందర్శించారు. ఈ బృందం త్వరలో విశాఖపట్నం, హాల్దియా, కోల్‌కత్తాలోని ఓడరేవులను సందర్శిస్తుంది.

పర్యటన సముద్ర వాణిజ్య నావిగేషన్‌ను పెంపొందించడానికి, వాణిజ్యం, లాజిస్టిక్స్ పరిశ్రమలో మరింత సహకారన్ని పెంపొందించడానికి భారతదేశం, బంగ్లా దేశ్‌ల నిబద్ధతను నొక్కి చెబుతుంది. ఈ కార్యక్రమంలలో ఆదాని కృష్ణపట్నం పోర్ట్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ రాజన్ బాబు, హెడ్ హెచ్‌ఆర్ అండ్ అడ్మిన్ గణేష్ శర్మ, హెడ్ కార్పొరేషన్ అఫైర్స్ కెఎం రామ్, ఎజిఎం ఆపరేషన్స్ విజయ్ మజ్జి, హెడ్ సెక్యూరిటీ వెంకటేష్ భాస్కర్, హెడ్ మెరైన్ రజత్ గార్గ్, ఎజిఎం గంగా సతీష్, సీనియర్ మేనేజర్ భాను ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తీశ్వరుని పాలకమండలి సేవాభాగ్యం ఎవరికో?!

## తనకు వద్దన్న మాజీ చైర్మెన్ కోలా ఆనంద్



శ్రీకాళహస్తీశ్వరాలయ విహంగ వీక్షణం

**శ్రీకాళహస్తి,జూలై 8 ప్రభాతవార్త** కొత్త ప్రభుత్వం ఉమ్మడి నాయకత్వం మారిన పరిపాలనా తీరు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో నామినేటెడ్ పదవులకు అవకాశం ఒక్క శ్రీకాళహస్తీశ్వ రాలయమే. గతంలో ఈ ఆలయానికి 11 మంది సభ్యులను నియమించుకునే అవకాశం ఉండేది. దానిని 16కు పెంచారు. అంతేకాక గత ప్రభుత్వం ప్రత్యేకాహ్వానితులంటూ మరో పాతిక మందికి అవకాశం కల్పించారు. జంబో ధర్మకర్తల మండలి రూపొందించారు. గతంలో పాలకమండలి ధర్మ కర్తల మండలి పదవి కాలం 2 సంవత్స రాలుగా ఉండేది. ప్రభుత్వం దరఖాస్తులను ఆహ్వాని స్తుంది. అర్హతలు ప్రకటిస్తుంది. వచ్చిన దరఖాస్తులను పరిశీలిస్తుంది. అర్హులైన వారి జాబితా మేరకు అధికార పార్టీ నాయకులకు సమాచారం అందిస్తుంది. దాని ప్రకారం బోర్డును నామినేట్ చేస్తుంది. అయితే గతంలో దీర్ఘకాలం పరిపాలించిన తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో ఎప్పుడూ ఏకాభిప్రాయం కలగలేదు. దాంతో ఐదేళ్ళ ప్రభుత్వ పాలనలో ఒక్కసారి మాత్రమే నామినేట్ చేసుకునే అవకాశం వచ్చింది. శ్రీకాళహస్తీ శ్వరాల యంలో ఈ సారి సేవా భాగ్యం ఎవరికి దక్కుతుందో అనే చర్చ చోటు చేసుకుంది. శ్రీకాళహస్తీశ్వరాలయం ఆదాయాలు 250కోట్లు పెరిగింది. గతంలో శ్రీకాళ హస్తీశ్వ రాలయ ధర్మకర్తల మండలిలో రాష్ట్రస్థాయి నాయకులతో రూపొందించేవారు. అవకాశం కల్పించే వారు. రాష్ట్రంలోని నాయకులు ఇక్కడ అవకాశం కోసం వత్తిడి తెచ్చేవారు. మరి ఈ సారి ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో వేచి చూడాలి. గత ప్రభుత్వం విధి విధానాలను మార్చేసారు. దరఖాస్తులు, పరిశీలనలకు స్వస్తి చెప్పారు. ప్రభుత్వమే పేర్ల జాబితాను జిఓ రూపంలో విడుదల చేసే విధానానికి శ్రీకారం చుట్టారు. మరి కొత్త ప్రభుత్వం ఏ విధానాలను అనుసరిస్తుందో వేచి చూడాలి. శ్రీకాళహస్తీ శ్వరాలయ పాలకమండలిని సమర్థ వంతంగా నిర్వహించిన కోలా ఆనంద్ పేరు ప్రముఖం వినబడింది. అయితే ఇక్కడ పరిస్థితిని అధ్యయనం చేసిన కోలా ఆనంద్‌కుమార్ తనకు వద్దని తిరస్కరించినట్లు సమాచారం. బిజెపి కేంద్ర నాయకులతో సన్నిహితంగా మెలుగుతున్న కోలా ఆనంద్‌కుమార్‌కు తగిన గుర్తింపు వస్తుందని భావిస్తున్నారు. అయితే స్థానిక నాయకుడు పదవులను నియోజకవర్గం వరకే పరిమితం చేస్తారా? లేక పూర్వ పద్ధతి ప్రకారం రాష్ట్ర స్థాయి నాయకులకు తండ్రిలా అవకాశం కల్పిస్తారా? అనేది చర్చనీయాంశంగా మారింది. ఇక పార్టీ కోసం పాటు పడిన వారికి ఈ పగ్గాలు అందించాలన్నది స్థానిక నాయకుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి మదిలో ఉన్నట్లు చర్చజరుగుతుంది. ఈ నేపథ్యంలో ఆది నుంచి పార్టీలో ఉంటూ కష్ట కాలంలో కూడా తమతో కలసి పయనించిన వారికి అవకాశం కల్పించాలన్నది లక్ష్యంగా భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో సామాజిక వర్గాల సమీకరణలు కకూడా పరిశీలించుకుంటున్నారు.

ఇప్పటి వరకు ప్రచారంలో ఉన్న పేర్లను పరిశీలిస్తే సామాజిక వర్గాలలో ఏర్పేడు మండల నాయకుడు పొన్నారావు పేరు పరిశీలిస్తున్నట్లు తెలిసింది. ఇక మరో సమీకరణలో గతంలో శ్రీకాళహస్తి వ్యవసాయమార్కెట్ కమిటి అధ్యక్షుడుగా సమర్థవంతంగా పని చేసి పార్టీ కష్టకాలంలోనూ, ఎన్నికల్లో బొజ్జల కుటుంబానికి చేదోడు వాదోడుగా నిలిచిన రంగినేనిచెంచయ్యనాయుడు పేరు వినబడుతుంది.

# కోనసీమ ప్రధాన పంట 'కొబ్బరి'



### - కొబ్బరి ఉప ఉత్పత్తుల పరిశ్రమలు తీసుకొచ్చేందుకు కృషి
### - అంబాజీపేటలో నాఫెడ్ కొబ్బరి కొనుగోలు కేంద్రంను ప్రారంభించిన ఎంపి హరీష్ మాధుర్, ఎమ్మెల్యే గిడ్డి

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో , జూలై 8, ప్రభాతవార్త :** డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ప్రాంతంలో కొబ్బరిని ప్రధాన పంటగా సాగు చేస్తున్నారని, కొబ్బరి ఉప ఉత్పత్తుల పరిశ్రమలు ఏర్పాటు చేయడం ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు కల్పించవచ్చని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో సంప్రదించి ఆ దిశగా ప్రయత్నాలు చేస్తామని అమలాపురం పార్లమెంటు సభ్యులు గంటి హరీష్ మాధుర్, పి.గన్నవరం శాసనసభ్యులు గిడ్డి సత్యనారాయణలు వెల్లడించారు. అంబాజీపేట వ్యవసాయ మార్కెట్ యార్డులో నాఫెడ్, ఆయిల్ ఫెడ్ సంయుక్త ఆధ్వర్యంలో కొబ్బరి కొనుగోలు కేంద్రాన్ని ఎంపీ, ఎమ్మెల్యేలు సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ రైతులు తాము సాగు చేస్తున్న కొబ్బరి, వరి, కోకో పంటలకు ఎప్పటికప్పుడు గిట్టుబాటు ధర కల్పించడం కోసమే కాఫెడ్ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కోనసీమ ప్రాంతంలో కొబ్బరిని ఎక్కువగా సాగుచేస్తున్నారని, సరైన మార్కెట్ సౌకర్యం లేకపోవడంతో కొబ్బరి ధరలు ఘననీయంగా పడిపోయాయన్నారు. కొబ్బరి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం వల్ల మార్కెట్ ధర కంటే ఎక్కువ మొత్తం రైతులకు లభిస్తుందన్నారు. లోక్‌సభ మాజీ స్పీకర్, దివంగత నాయకులు గంటి మోహన చంద్ర బాలయోగి కొబ్బరి రైతుల సంక్షేమం కోసం 2000 సంవత్సరంలో నాఫెడ్ కొబ్బరి కొనుగోలు కేంద్రాలను తొలిసారిగా ఏర్పాటు చేశారన్నారు. అప్పటి నుండి సీజనల్ వారీగా నాఫెడ్ కేంద్రాల ద్వారా రైతులను ఆదుకుంటున్నామన్నారు. ఇటీవలే కేంద్రప్రభుత్వం కొబ్బరితో పాటు మరికొన్ని పప్పు దినుసుల పంట ఉత్పత్తులకు గిట్టుబాటు ధర ప్రకటించిందని తెలిపారు. అనంతరం కొబ్బరి కొనుగోలు ఏజన్సీ కృషివల కోకోనట్ ఫార్మర్స్, ప్రొడ్యూసర్ కంపెనీ చైర్మన్ గణపతి వీర రాఘవులు ఆధ్వర్యంలో ఎంపీ హరీష్ మాధుర్, ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణలను ఘనంగా సత్కరించారు.

**కోకో గింజలకు గిట్టుబాటు ధర కల్పించండి..**

కోనసీమలో కొబ్బరి తర్వాత అంతర పంటగా కోకోను సాగుచేస్తున్నారని, కొబ్బరి, వరి పంటల మాదిరిగా కోకో గిట్టుబాటు ధర లభించడం లేదని ఎంపీ హరీష్ మాధుర్, ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ దృష్టికి రైతులు తీసుకువెళ్లారు. కనీస మద్దతు ధర లేకపోవడంతో కోకో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని పేర్కొనడంతో ఎంపీ, ఎమ్మెల్యేలు స్పందించారు. కోకో రైతుల నుండి కోకో గింజల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని వినతులు వస్తే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకువెళ్లి కొబ్బరి, వరి కొనుగోలు కేంద్రాల మాదిరిగా కోకో కొనుగోలు కేంద్రాలను కూడా ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామన్నారు.

ఈ కార్యక్రమాలలో ఏపీ ఆయిల్ ఫెడ్ మేనేజర్ యు. సుధాకరరావు, జిల్లా ఉద్యాన శాఖాధికారి బివి రమణ, ఎంపిపి దొమ్మేటి వెంకటేశ్వరరావు, సర్పంచి నాగాబత్తుల శాంతకుమారి, కృషివల సీఈఓ అడ్డాల గోపాలకృష్ణ, ముత్యాల జమీల్, నాయకులు దాసరి వీర వెంకట సత్యనారాయణ, శిరిగినీడి వెంకటేశ్వరరావు, మద్దా చంటిబాబు, బొంతు పెదబాబు,

మైపాల తాతాజీ, దొమ్మేటి సత్యమోహన్, రవణం రాము, మేడిది దుర్గాప్రసాద్, పొలిశెట్టి రాజేష్, అరిగెల సూరిబాబు, దంతులూరి శ్రీనురాజు, గూడాల ఫణి,

నాగాబత్తుల సుబ్బారావు, పెదపూడి శ్రీను, పబ్బినీడి రాంబాబు,

వడ్లమాని కామేశ్వరి, మట్టపర్తి భారతి, గుమ్మడి నాగమణి, దిగుమర్తి చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.



# హత్య కేసు నిందితుడికి జీవితఖైదు

**చిత్తూరు టౌన్, జులై 8 ప్రభాతవార్త:** బైరెడ్డిపల్లి మండలంలో 2017 సంవత్సరంలో జరిగిన ఓ హత్య కేసుకు సంబంధించి నిందితుడు ఎం.శ్రీనివాసులు అలియాస్ శ్రీనప్పకు జీవిత ఖైదు విధిస్తూ 8వ అడిషనల్ జిల్లా జడ్జి శ్రీదేవి సోమవారం తీర్పు వెల్లడించారు. బైరెడ్డిపల్లి మండలం కుప్పనపల్లికి చెందిన బి.సీనప్పకు ఇద్దరు భార్యలు. బి.సీనప్ప రెండవ భార్య అయిన సుజాతమ్మతో ఎం.శ్రీనివాసులు అలియాస్ శీనప్పకు అక్రమ సంబంధం ఏర్పడింది. ఇది తెలిసిన సీనప్ప తన భార్య సుజాతమ్మను మందలించేవాడు. ఇది తెలుసుకున్న నిందితుడు శ్రీనివాసులు అలియాస్ శ్రీనప్ప ఎలాగైనా బి.సీనప్పను హత్య చేయాలని నిర్ణయించాడు. 2017 మే 16న బి.సీనప్ప ఒంటరిగా పంట పొలాలకు వెళ్ళాడని తెలుసుకున్న నిందితుడు ఎం.శ్రీనివాసులు అక్కడికి వెళ్ళి బి.సీనప్పతో గొడవ పెట్టుకుని ప్రక్కనే వున్న బైరవస్వామి గుడి వద్దకు తీసుకెళ్ళి అతని గొంతుకు దారం బిగించి ఊపిరి ఆడనివ్వకుండా హత్య చేసి అక్కడి నుండి పారిపోయాడు. దీనిపై మృతి చెందిన సీనప్ప సోదరుడు వెంకటేశప్ప మే 17న బైరెడ్డిపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో పోలీసులు కేసు నమోదు చేసి అప్పటి ఎస్ఐ కృష్ణమోహన్ దర్యాప్తు ప్రారంభించారు. అప్పటి పలమనేరు రూరల్ ఇన్స్‌పెక్టర్ మధుసూధన్‌రావును ఈ కేసు విచారణ అధికారిగా నియమించడంతో ఆయన అనుమానితులను విచారిస్తున్న సమయంలో నిందితుడు శ్రీనివాసులు అలియాస్ శ్రీనప్పను 2018 మార్చి 2న విచారించగా తానే ఈ హత్య చేశానని అంగీకరించడంతో పోలీసులు శ్రీనివాసులు అలియాస్ శ్రీనప్పను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ మేరకు కోర్టులో విచారణకు వచ్చిన ఈ కేసు పూర్వ పరాలను విచారించిన 8వ అడిషనల్ జిల్లా కోర్టు జడ్జి శ్రీదేవి నిందితుడు శ్రీనివాసులు అలియాస్ శ్రీనప్పకు జీవిత ఖైదుతో పాటు వెయ్యి రూపాయల జరిమానా విధిస్తూ తీర్పు వెల్లడించారు.

# వర్షాకాలంలో రైలు మార్గాల నిర్వహణపై అప్రమత్తంగా ఉండండి

### - భద్రతా సమావేశంలో రైల్వే జిఎం అరుణ్‌కుమార్ జైన్

**గుంతకల్లు రైల్వే, జులై 8 ప్రభాతవార్త** ప్రస్తుత వర్షాకాలంలో రైలు మార్గాల నిర్వహణను నిత్యం అప్రమత్తంగా ఉంటూ సామర్థవంతంగా ఎదుర్కోవాలని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్ అన్నారు. సోమవారం స్థానిక రైల్‌నిలయం నుంచి నిర్వహించిన భద్రతా సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రైల్వే జోన్ పరిధిలోని వివిధ డివిజన్లలో రుతుపవనాలు ప్రభావంపై రైల్వే సిబ్బంది సన్నద్ధత, భద్రతపై ఈ సమావేశంలో ఆయన సమీక్షించారు. జోన్‌కు చెందిన వివిధ విభాగాల ప్రధాన అధికారులతోపాటు సికింద్రాబాద్, హైదరాబాద్, విజయవాడ, గుంతకల్లు, గుంటూరు, నాందేడ్ డివిజన్లకు చెందిన డివిజనల్ రైల్వే మేనేజర్లు/ అదనపు డివిజనల్ రైల్వే మేనేజర్లు వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వర్షాకాలంలో వంతెనలు, సొరంగాలు వాటి నిర్వహణ స్థితిపై ప్రాథమిక దృష్టిని పెట్టాలని సూచించారు. అత్యవసర పరికరాల లభ్యతను ఏదైనా సంఘటన జరిగినప్పుడు అవసరమైన ఇసుక, బండరాళ్లు, పైపుల వంటి అవసరమైన వస్తుసామగ్రిని, నిల్వలను కూడా ఆయన సమీక్షించారు. భారీ వర్షాలు కురిసిన పక్షంలో ప్రమాదానికి గురయ్యే వంతెనలు ట్యాంక్ బండ్‌ల వద్ద రేయింబవళ్ల పర్యవేక్షించేందుకుగాను పెట్రోలింగ్ సిబ్బందిని నియమించాలని ఆయన అధికారులను ఆదేశించారు. అత్యవసర పరిస్థితుల్లో అవసరమైన తక్షణ చర్యలు చేపట్టేందుకు ఇరవైనాలుగు గంటలు రైలు మార్గాలను పర్యవేక్షించాల్సిన అవసరం ఉందన్నారు. సైడ్ వాటర్ డ్రెయిన్లు, వాటర్ వేలను శుభ్ర పర్చడం, నిర్వహించడంతోపాటు రైలు కమ్మిలపై వరదనీరు ప్రవహించకుండా,

రైళ్లు సాఫీగా నడిచేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు తెలియజేశారు. పరికరాల సురక్షితమైన పని విధానాలను, రైలు కార్యకలాపాలకు సంబంధించిన రిజిస్టర్ల సరైన నిర్వహణ, అవసరమైన అన్ని వర్గాల జాగ్రత్తలు చేపట్టాలని ఆయన అధికారులకు, సిబ్బందికి సూచించారు.

పర్యవేక్షక సిబ్బంది జోన్ స్థాయి కార్యాచరణను నిరంతరం పర్యవేక్షించాలని, ఏవైనా సమస్య ఉత్పన్నం అయినా పక్షంలో తక్షణమే హాజరు కావాలని, వీలైనంత త్వరగా పరిస్థితిని సరిదిద్దాలన్నారు. గ్రూప్‌మీటింగ్‌లు, వ్యక్తిగత కౌన్సిలింగ్ సెషన్‌ల ద్వారా భద్రతా కేటగిరి సిబ్బందికి క్రమం తప్పకుండా అవగాహన కల్పించాలని ఆయన అధికారులకు సూచించారు.

# ఆల్ట్రాటెక్ సిమెంట్ ఫ్యాక్టరీ ప్రమాదంలో కార్మికుడి మృతి

### మృతుని కుటుంబానికి రూ.50 లక్షల చెక్కు అందజేత - ఉపాధి కల్పిస్తామని ఫ్యాక్టరీ లిఖితపూర్వకంగా హామీ, అన్ని విధాలుగా ఆదుకుంటామన్న జిల్లా కలెక్టర్ సృజన, ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్

**జగ్గయ్యపేట, జూలై 8, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలం బూదవాడ గ్రామంలోని ఆల్ట్రాటెక్ సిమెంట్ ఫ్యాక్టరీలో జరిగిన ప్రమాదంలో మృతి చెందిన, గాయపడిన కార్మికుల కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకుంటామని జిల్లా కలెక్టర్ డాక్టర్ డి సృజన, ఎంఎల్‌ఏ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) హామీ ఇచ్చారు. ఆల్ట్రాటెక్ సిమెంట్ ఫ్యాక్టరీ ప్రమాదంలో మృతి చెందిన కార్మికుడు ఆవుల వెంకటేష్ కుటుంబానికి రూ.50 లక్షల చెక్కును సోమవారం అందజేశారు. మృతుని కుటుంబంలో ఒకరికి ఉపాధి కల్పిస్తామని ఫ్యాక్టరీ ద్వారా లిఖితపూరకంగా లేఖను బాధితుని కుటుంబ సభ్యులకు అందించారు. ప్రమాదంలో బూదవాడ గ్రామానికి చెందిన ఆవుల వెంకటేష్ మృతి చెందటంతో గ్రామస్థులు, వెంకటేష్ కుటుంబ సభ్యులు ఫ్యాక్టరీ ప్రధాన ద్వారం వద్ద సోమవారం ఆందోళన చేపట్టారు. పరిస్థితులు ఉద్రిక్తకరంగా మారుతుండగా జిల్లా కలెక్టర్ సృజన, స్థానిక ఎంఎల్‌ఏ శ్రీరాం రాజగోపాల్ వారితో చర్చలు జరిపి బాధిత కుటుంబాలకు అన్ని విధాలుగా న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. బాధితులను అన్ని విధాలుగా ఆదుకుంటామన్న జిల్లా కలెక్టర్ సృజన, ఎంఎల్‌ఏ శ్రీరాం రాజగోపాల్ హామీ ఇచ్చారు. అనంతరం యాజమాన్యంతో చర్చలు జరిపి మృతుని కుటుంబానికి రూ.50 లక్షల చెక్కును అప్పటికప్పుడే అందజేశారు. ఈసందర్భంగా కలెక్టర్ డాక్టర్ సృజన మాట్లాడుతూ ప్రమాద సంఘటన జరుగటం దురదృష్టకరమని, ఈఘటనలో మరణించిన వారికి రూ.50 లక్షలు, తీవ్రంగా గాయపడిన వారికి రూ.25 లక్షలు, స్వల్పంగా గాయపడిన వారికి రూ.5 లక్షల వంతున ప్రభుత్వం నుండి అందిస్తామన్నారు. ప్రమాదంలో మొత్తం 16 మందికి గాయాలయ్యాని వీరిలో ఒకరు మరణించగా మిగిలిన వారు విజయవాడ మణిపాల్, ఆంధ్రా ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారన్నారు. సిఎం చంద్రబాబునాయుడు బాధిత కుటుంబాలకు న్యాయం జరిగేలా కంపెనీవారితో మాట్లాడి మెరుగైన నష్టపరిహారం అందించేలా చర్యలు తీసుకోమని ఆదేశించారన్నారు. నష్టపరిహారంతో పాటు కుటుంబంలో అర్హత కలిగిన భార్య, పిల్లలు ఉంటే వారికి కంపెనీలోనే ఉద్యోగ అవకాశం



మృతి చెందిన ఆవుల వెంకటేష్ కుటుంబ సభ్యులకు రూ.50 లక్షల చెక్కును అందజేస్తున్న జగ్గయ్యపేట ఎంఎల్‌ఏ శ్రీరాం రాజగోపాల్, కలెక్టర్

కల్పించమన్నారని తెలిపారు. గ్రామాభివృద్ధికి కూడా ఎంఎల్‌ఏతో కమిటీని ఏర్పాటుచేసి అవసరమైన సదుపాయాలు కల్పిస్తామన్నారు. ప్రత్యేక వైద్యశిబిరం ఏర్పాటుచేసి నెఫ్రాలజీ, యూరాలజీ, కార్డియాలజీ, డెర్మటాలజిస్ట్ వంటి స్పెషలిస్ట్ వైద్యులతో గ్రామంలో ప్రతి ఒక్కరికి వైద్యపరీక్షలు నిర్వహిస్తామన్నారు. ఎంఎల్‌ఏ రాజగోపాల్ మాట్లాడుతూ సిఎం చంద్రబాబు, మంత్రులు నారా లోకేష్, కొల్లు రవీంద్ర ఈసంఘటనపై ఎప్పటికప్పుడు వివరాలు అడిగి తెలుసుకుంటూ మెరుగైన వైద్యం అందేలా సూచనలిచ్చారన్నారు.

# కడప - రేణిగుంట జాతీయ రహదారికి పనులు ప్రారంభించి.. మరలా నిలిపివేత

### 100హెక్టార్ల అటవీ క్లియరెన్స్ కోసం యేడాదిగా పడిగాపులు



రైల్వేకోడూరు-రేణిగుంట మధ్య ఫారెస్ట్ క్లియరెన్స్ కావాల్సిన అటవీ ప్రాంతం

**రాజంపేట అర్బన్, జూలై 08, ప్రభాతవార్త:** 2254కోట్ల విలువైన జాతీయ రహదారి పనులకు దిక్కు లేదు. అడిగే వారు లేరు. పట్టించుకునే వారు లేరు. ఎన్డీఏ ప్రభుత్వం గత ఆర్థిక సంవత్సరంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కడప-రేణిగుంట జాతీయ రహదారి పనులకు ఫారెస్ట్ క్లియరెన్స్ లేకపోవడంతో ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లుగా తయారైంది. ఏడాది క్రితం పనులు ప్రారంభించి మరల నిలిపివేశారు. ఫలితంగా ఈ జాతీయ రహదారి పనులు జరుగుతాయా లేక మరల టెండర్లు పిలుస్తారా అన్న అనుమానాలు కూడ వ్యక్తం అవుతున్నాయి. వివరాల్లోకి వెలితే...కడప, అన్నమయ్య తిరుపతి జిల్లాల పరిధిలో 2254కోట్ల వ్యయంతో జాతీయరహదారుల మంత్రిత్వ శాఖ గత ఏడాది ఆగస్టులో టెండర్లను పిలిచింది. విజయవాడకు చెందిన లక్ష్మి ఇన్‌ఫ్రా అనే సంస్థ 2254.43కోట్ల వ్యయంతో రెండు రీచ్‌లను టెండర్లలో కైవసం చేసుకుంది. దీనికి సంబంధించి అక్టోబర్‌లో టెండర్ల ప్రక్రియ కూడ ముగిసింది. గుత్తేదారులను ప్రకటించారు. అనంతరం ఏ జరిగిందో తెలియదు కానీ పనుల్లో కదలిక లేదు. మూడు జిల్లాల పరిధిలో 100హెక్టార్ల అటవీ భూమి రోడ్డు నిర్మాణానికి అవసరమైంది. దీనికి సంబంధించి అధికారులు వివరాలు సిద్ధం చేశారు.


నష్ట పరిహారం చెల్లించేందుకు అవసరమైన భూసేకరణ ప్రక్రియ కూడ ముగిసింది. కాదంటే 100హెక్టార్ల అటవీ భూమికి క్లియరెన్స్ లభించాల్సి ఉంది. 122 కిలోమీటర్ల పొడవైన ఈ రహదారిని రెండు రీచ్‌లుగా విభజించి టెండర్లు పిలిచారు. మొదటి రీచ్‌ను 1245.66కోట్ల అంచనా వ్యయంతో లక్ష్మి ఇన్‌ఫ్రా దక్కించుకుంది.

# పలు ప్రాంతాలనుండి దుర్గమ్మకు ఆషాఢమాసం సారె

**ఇంద్రకీలాద్రి, జూలై 8, ప్రభాత'వార్త' :** అమ్మలగన్నమ్మ బెజవాడ దుర్గమ్మకు ఆషాడం సారెను సమర్పించడానికి సోమవారం భక్తులు పెద్ద ఎత్తున తరలిరాగా దుర్గమ్మ ఆలయ మంతా భక్తబృందాల కోలాహలంతో కళకళలాడింది. శ్రీ కనకదుర్గా లలితా పారాయణ బృందం 400 మంది సభ్యులు, వివిధ ప్రాంతాలకుచెందిన భక్తబృందాలు కలిపి మొత్తం 723 మంది పైగా శ్రీ దుర్గామల్లేశ్వరస్వామివార్ల దేవస్థానం అధికారులు మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ ఆలయమర్యాదలతో స్వాగతంపలికారు. అనంతరం వారు



భక్తబృందాలు అమ్మవారి కి తెచ్చిన ఆషాడం సారె



అమ్మవారి దర్శనం చేసుకుని తదుపరి మహా మండపం 6వఅంతస్థు కు చేరుకుని అక్కడ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారికి అర్చకులు ఆశీర్వచనమందించారు. దుర్గమ్మ బృంద సభ్యులతో కలిసి దుర్గమ్మకు సారె తీసుకుని ఊరేగింపుగా ఆలయానికి చేరుకున్నారు. వారు సారెను మేళతాళాలు, మంగళవాయిద్యాల నడుమ దుర్గమ్మ ఆలయానికి తీసుకురాగా అక్కడ దర్శనం ఏర్పాటు చేశారు.

- కూచిపూడి శైలిలో దుర్గమ్మకు నృత్యార్చన: దుర్గమ్మ ఆలయంలో జరిగే ధర్మపథంలో భాగంగా కళావేదికపై సాయిసులేఖ డ్యాన్స్ అకాడమికి చెందిన నాట్యాచార్యులు ఎ భానురేక నేతృత్వంలో భజేమానస, మహాగణపతిం, భాగ్యదాలక్ష్మి, అయిగిరినందిని, ఓంకారనాదాలు, బ్రహ్మోత్సవం, శక్తి, ఒకపరి, గణనాయకాయ, కళ్యాణం, శుక్లాంబరదరం, తిరుతిరుగణనాధ, భావము లోన, అఖిలాండేశ్వరి, చంద్రచూడ, అలోకాయ, కృష్ణం కలయసఖి, కళ్యాణరామ, పౌర్ణమి, మురిపాల గోపాల వంటి కీర్తనలకు లయబద్ధంగా నృత్యరీతులను పలికిస్తూ భక్తుల మన్ననలందుకున్నారు.

దుర్గమ్మ ఆలయానికి జరుగుతున్న స్వర్ణతాపడం పనులకు సోమవారం హైదరాబాద్‌కు చెందిన ఉల్లగంటి వనజ, సుబ్బారావులు రు.1,00,001ల విరాళాన్ని అందించారు. వారికి దుర్గమ్మ దర్శనం ఏర్పాటు చేసిన అనంతరం ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటో అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.

- భూములపై ఆదాయం పెంచాలి- ఇఒ ఆదేశాలు: శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం దత్తత దేవాలయమైన గూఢవల్లిలోని శ్రీ కోదండ రామస్వామివారి ఆలయ భూములకు సంబంధించిన ఆదాయం పెంచేలా చర్యలు తీసుకోవాలని ఇఒ కెఎస్ రామారావు అధికారులను ఆదేశించారు. సోమవారం ఆయన శ్రీ కోదండ రామస్వామివార్ల ఆలయాన్ని సందర్శించి కార్యాలయ అధికారులు, సిబ్బందితో చర్చించారు. అనంతరం ఆదాయం పెంపు చేయాలని ఆదేశాలిచ్చారు.



# ప్రజాసమస్యల పరిష్కారమే ధ్యేయం: మంత్రి బాలవీరాంజనేయస్వామి

**అమరావతి, జూలై 8, ప్రభాతవార్త ప్రతినిధి:** అమరావతి,. జూలై 7, ప్రభాతవార్త ప్రతినిధి: ప్రజాసమస్యల పరిష్కారమే తమ ప్రభుత్వ ఉద్దేశ్యమని తమ దృష్టికి వచ్చిన ప్రతి సమస్యకు సత్వరమే పరిష్కారం చూపుతామని, రాష్ట్ర మంత్రి అగగాని సత్యప్రసాద్ పేర్కొన్నారురు. సోమవారం వెలగలపూడిలోన సచివాయంలో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజల నుంచి మంత్రి లోకేష్‌అడిగి తెలుసుకున్నారు. వృద్ధులు, విభిన్న ప్రతిభావంతుల అసోసియేషన్ ప్రతినిధులు పాల్గొనానరు.

# జనసేన ఎంఎల్‌సి అభ్యర్థి పిడుగు హరిప్రసాద్ ఎన్నిక ఏకగ్రీవం -ధృవీకరణ పత్రం అందజేసిన రిటర్నింగ్ అధికారి

**విజయవాడ,జూలై8,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజాభ్యున్నతే జనసేన పార్టీ లక్ష్యమని,ఆ దిశలో తనకు గురుతర బాధ్యతను అప్పగించిన ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు జీవితాంతం రుణపడి ఉంటానని జెఎస్పీ ఎంఎల్‌సీ పిడుగు హరిప్రసాద్ తెలిపారు,ఎమ్మెల్యే కోటాలో జనసేన పార్టీ తరపున ఎమ్మెల్సీ అభ్యర్థిగా జులై 5న నామినేషన్ దాఖలు చేసిన పిడుగు హరి ప్రసాద్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.జెఎస్పీకి శాసనమండలిలో ఆయన తొలి ఎంఎల్‌సీ. హరిప్రసాద్ ఎమ్మెల్సీ గా ఖరారు చేస్తూ రిటర్నింగ్ అధికారి ఎం.విజయ రాజు శాసన సభ కార్యాలయంలో సోమవారం ధ్రువీకరణ పత్రం అంద జేశారు. పత్రికా రంగంలో సుమారు ఇరవై సంవత్సరాలకు పైగా పనిచేసిన అనుభవం ఉన్న శ్రీ హరి ప్రసాద్ ఏలూరు వాస్తవ్యులు, జనసేన అధినేత శ్రీ కొణిదెల పవన్ కళ్యాణ్ కు రాజకీయ కార్యదర్శిగా వ్యవహరించారు.ఎంఎల్‌సీ ఎన్నికైనట్లు దృవీకరణ పత్రం స్వీకరించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ తన సుదీర్ఘ పాత్రికేయ అనుభవంలో ప్రజాసమస్యలను నేరుగా గమనించానన్నారు.సామాన్య మధ్యతరగతి జీవన విధానంపై తనకు అవగాహన ఉందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని ఎన్డీఏ ప్రభుత్వ విధానాలను ప్రజల్లోకి తీసుకుని వెళ్తానన్నారు.వారి సమస్యల పరిష్కారం కోసం శ్రమిస్తానన్నారు.ఎంఎల్‌సీగా ఏకగ్రీవమైన హరిప్రసాద్ తన ఎన్నికను దృవీకరించిన రిటర్నింగ్ అధికారికి ధన్యవాదులు తెలిపారు.






సోమవారం ఉధృతంగా కురిసిన వర్షానికి మహారాష్ట్రలోని పలు ప్రాంతాలు నీటమునిగిన దృశ్యం

# ముంబయిలో కుండపోత

## 50 విమానాల దారి మళ్లింపు

## ఇళ్ల నుంచి బయటకు రావొద్దని ప్రజలకు సిఎం షిండే సూచన



**ముంబయి, జులై 8 :** ముంబయిలో వర్షాలు ఎయిర్‌పోర్టు కార్యకలాలపాలపై ప్రతికూల ప్రభావం చూపుతున్నాయి. దాదాపు50 విమానాలను దారి మళ్లించారు. ముంబయిలో భారీ వర్షాల ప్రభావం ఎయిర్‌పోర్టుపై తీవ్రంగా ఉంది. కొద్దిసేపు రన్‌వే కార్యకలాపాలను సస్పెండ్ చేయ గా మొత్తం 27 విమానాలను దారి మళ్లిం చారు. ఇవి హైదరాబాద్, అహ్మదాబాద్, ఇండోర్ వంటి ప్రాంతాల్లో ల్యాండ్ అయ్యాయి. ఇక రన్‌వేపై కార్యకలా పాలను నిలిపివేశారు. తాము అరైవల్స్‌కు అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు ఎయిర్‌పోర్టు వర్గాలు వెల్లడించాయి. దీని ప్రకారం దారి మళ్లించిన విమానాలకు, డిపర్చర్లలో ఆలస్యమైతే అవసరమైన ఏర్పాట్లు చేయడంపైనా దృష్టి పెడతామన్నారు. పెద్ద సంఖ్యలో ప్రయాణికులు విమానాశ్రయంలో చిక్కుకుపోయారు. బయల్దేరే ముందు విమాన సర్వీసు స్టేటస్‌ను చెక్ చేసుకోవాలని ముంబయి విమానాశ్రయ వర్గాలు వెల్లడించాయి. 'ప్రతికూల వాతావరణం, అతి భారీ వర్షాల కారణంగా ప్రయాణికులు తమ విమాన సర్వీసులు అప్‌డేట్‌ను సంబంధిత ఎయి ర్‌లైన్స్ నుంచి ఎప్పటికప్పుడు తెలుసుకోవాలి. ప్రయాణానికి కొద్దిసేపు ముందు విమానాశ్రయానికి చేరుకోవాల్లి' అని సీఎస్ఓఎం ఏ ఎయిర్‌పోర్టు ఎక్స్ ఖాతాలో పోస్టు చేసింది. సోమవారం ఉదయం 7గంటల వరకు ముంబయి వ్యాప్తంగా భారీ వర్షం కురిసింది. దీంతో 300 మిల్లీ మీటర్లకు పైగా వర్షపాతం నమోదైంది. అత్యధికంగా గోవండి ప్రాంతంలో 315 మి.మి., పోవాయ్‌లో 314 మిల్లీమీటర్ల వర్షం కురిసినట్లు అధికారులు వెల్లడించారు. వర్షం కారణంగా సెంట్రల్ రైల్వే సబ్బరన్ సర్వీసులకు అంతరాయం ఏర్పడింది. పట్టాలు మునిపోవడంతో చాలా లోకల్ రైళ్ల రాకపోకలు నిలిచిపోయాయి. అన్ని విద్యాసంస్థలకు సెలవు ప్రకటించారు. రైల్వేస్టేషన్లలో నిలిచిన నీటిని తొలగించేందుకు శక్తివంతమైన మోటార్లను ఏర్పాటు చేశారు. కుర్లా వద్ద భారీవర్షాల కారణంగా రాష్ట్రమంత్రి అనిల్ పటేల్ సహా 15 మంది ప్రజాప్రతినిధులు ఒక రైలులో చిక్కుకుపోయారు. ముంబైని భారీ వర్షం ముంచెత్తడంతో ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే అప్రమత్తమయ్యారు. అవసరమైతే తప్ప ప్రజలు ఎవరూ ఇళ్లనుంచి బయటకు రావొద్దని విజ్ఞప్తి చేశారు. సోమవారం ఏకధాటిగా కేవలం ఏడుగంటల వ్యవధిలోనే సుమారు 300 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. దీంతో నగరం మొత్తం జలదిగ్బంధంలోకి వెళ్లిపోయింది. రోడ్లన్ని నదులును తలపిస్తున్నాయి. పలు ప్రాంతాల్లో కార్లు, బైక్‌లు నీటిపై తేలాడుతున్నాయి. లోతట్టు ప్రాంతాల్లోని ఇళ్లలోకి నీరుచేరింది. దీంతో నగరంలో జనజీవనం స్తంభించిపోయింది. రానున్న రోజుల్లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ హెచ్చరికలు జారీ చేసింది. ఈ మేరకు ఎల్లో అలర్ట్ కూడా ప్రకటించింది. ఈ నేపథ్యంలో ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ అప్రమత్తమయ్యారు.




# అసోంను ముంచెత్తిన వరదలు

## కంజిరంగ పార్కులోని వన్యప్రాణులు మృత్యువాత

**గౌహాటి, జులై 8:** వరదలు అస్సాంను అతలాకుతలం చేస్తున్నాయి. ఇప్పటివరకు 24 లక్షల మంది ప్రభావితమయ్యారు. ఈ వరదల వల్ల అక్కడి కంజిరంగ నేషనల్ పార్క్‌లోని 131 వన్యప్రాణులు మృత్యువాత పడినట్లు అధికారులు వెల్లడించారు. కజిరంగా నేషనల్ పార్క్‌లోకి భారీగా చేరిన వరద నీటిలో ఖడ్గమృగం ఇబ్బంది పడుతున్న వీడియోను రాష్ట్ర ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మ ఎక్స్ వేదికగా పంచుకున్నారు. 'ఇటీవల కజిరంగాలో వరద పరిస్థితుల గురించి తెలుసుకుంటున్నప్పుడు, వరద నీటిలో చిక్కుకొని ఒంటరిగా ఉన్న ఓ ఈ ఖడ్గమృగాన్ని గమనించి, దానిని వెంటనే రక్షించాల్సిందిగా అధికారులను ఆదేశించాను. రాష్ట్రాన్ని ముంచెత్తుతున్న వరదలు మానవులకు, వ్యప్రాణులకు ప్రమాదకరంగా మారాయి. ప్రజల సంరక్షణార్థం రాష్ట్రంలోని సహాయక బృందాల బృందం 24 గంటలు శ్రమిస్తున్నాయ్లు' అని శర్మ తన పోస్ట్ పేర్కొన్నారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం వరదల కారణంగా ఇప్పటి వరకు 6ఖడ్గమృగాలు, 117హాగ్ జింకలు, రెండు సాంబార్, ఒక ఒట్టర్ సహా 131 వన్యప్రాణులు ప్రాణాలు కోల్పోయాయి. మరికొన్ని హాగ్ జింకలు, 2 ఖడ్గమృగాలు, సాంబార్ సహా 97 వన్యప్రాణులను రక్షించారు. 25 జంతువులు వైద్యసంరక్షణలో ఉన్నట్లు అధికారులు తెలిపారు. మరో 52 జంతువులను చికిత్స తర్వాత సురక్షిత ప్రాంతంలో వదిలినట్లు పేర్కొన్నారు. కాగా 2017 సంవత్సరంలో సంభవించిన భారీ వరదలకు ఈ పార్క్‌లోని 350 వన్యప్రాణాలు మృత్యువాత పడ్డాయి. ఈ ఏడాది వరదలకు రాష్ట్రంలో 24 లక్షమంది ప్రభావితమయ్యారు. బ్రహ్మపుత్ర దాని ఉపనదులు ప్రమాదకర స్థాయి దాటి ప్రవహిస్తున్నాయి. కామరూప్ జిల్లాలో కొండచరియలు విరిగిపడడంతో ఇద్దరు ప్రాణాలు కోల్పోయారు. వరదలు, కొండచరియలు విరిగిపడడం, తుఫానుల కారణంగా ఇప్పటివరకు మరణించిన వారి సంఖ్య 64కి చేరింది.

# 27న ప్రధాని మోడీ అధ్యక్షతన నీతి ఆయోగ్ 9వ పాలక మండలి సమావేశం



**న్యూఢిల్లీ, జులై 8:** నీతి ఆయోగ్ తొమ్మిదవ పాలక మండలి సమావేశం ఈ నెల 27న ప్రధాన మంత్రి నరేంద్రమోడీ అధ్యక్షతన నిర్వహించనున్నట్లు సీనియర్ ప్రభుత్వ అధికారి ఒకరు సోమవారం తెలిపారు. ఈ సమావేశంలో భారత్‌ను అభివృద్ధి చెందిన దేశంగా రూపుదిద్దాలన్న సంకల్పంతో ఉద్దేశించిన వికసిత్ భారత్-2047పై చర్చించనున్నట్లు ఆయన చెప్పారు. నీతి ఆయోగ్ పాలకమండలిలో అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులు, కేంద్రపాలిత ప్రాంతాల లెఫ్టినెంట్ గవర్నర్లు, పలువురు కేంద్రమంత్రులు ఉంటారు. ఈ పాలకమండలి సమావేశానికి ముందుగా.. ఈ నెల 23న జరిగే బడ్జెట్ సమావేశంలో కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలాసీతారామన్ వికసిత్ భారత్ దృష్టి కోణం, కార్యాచరణపై సంగ్రహంగా విశదీకరించే అవకాశముందని ఆయన అన్నారు. 2047వ సంవత్సరం నాటికి, అంటే నూరవ స్వాతంత్ర్య దినోత్సం వరకు 30 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక శక్తిగా భారత్ అభివృద్ధి చెందేలా ఓ విజన్ డాక్యుమెంట్‌ను రూపొందిస్తున్నారు. 2023లో నిర్వహించిన నీతి ఆయోగ్ సదస్సులో 2047 వికసిత్ భారత్ సాధన నేపథ్యంలో దేశంలోని కీలకమైన పది రంగాలను ఏకీకృతం చేయాలనే లక్ష్యాన్ని నిర్దేశించారు. అందులో భాగంగా దేశ ఆర్థిక ప్రగతి, సామాజిక ప్రగతి, సుపరిపాలన, పర్యావరణ సమతుల్యత వంటి వివిధ అంశాలను ఈ విజన్ డాక్యుమెంట్‌లో పొందుపరిచారు.

# నెపోలియన్ తుపాకుల వేలం

## 1.69 మిలియన్ యూరోలకు అమ్ముడైన వైనం



**ప్యారిస్, జులై 8:** ఐరోపా చరిత్రపై తిరుగులేని ముద్రవేసిన ఫ్రెంచ్ చక్రవర్తి నెపోలియన్ బోనాపార్టేకు చెందిన అరుదైన వస్తువులు వేలం వేశారు. వీటిల్లో రెండు పిస్తోళ్లు ఉన్నాయి. వీటిల్లో ఒకటి తన ఆత్మహత్యకు వినియోగించాలని నెపోలియన్ భావించాడు. వీటిని వేలం వేయగా 1.69మిలియన్ యూరోలకు అవి అమ్ముడుపోయాయి. భారత కరెన్సీ ప్రకారం రూ. 15 కోట్లు పైమాటే. బ్లూఫొంటేన్ ప్యాలెన్ పక్కనే ఉన్న ఓసెనాట్ ఆక్షన్‌హౌస్‌లో ఆదివారం వీటి వేలం జరిగింది. అదే ప్యాలెస్‌లో 1814 ఏప్రిల్ 12వతేదీన నెపోలియన్ ఆత్మహత్య చేసుకోవాలని భావించారు. ఈ విషయాన్ని ఆయనే స్వయంగా వెల్లడించారు. నెపోలియన్ వాడిన తుపాకులను లూయిస్ మెరైన్ గోస్సెట్ అనే కంపెనీ తయారుచేసింది.

ఆ కంపెనీ ఆశించిన మొత్తం కంటే ఎక్కువే ఈ వేలంలో లభించింది. ఫ్రాన్స్ ప్రభుత్వం ఈ తుపాకులను జాతీయ సంపదగా ఇటీవలే ప్రకటించింది. ఆ తర్వాతే ఈ వేలం వేయడం గమనార్హం. కొత్త నిబంధనల ప్రకారం ఈ వస్తువులను ఎగుమతి చేయడంపై నిషేధం అమలులోకి రానుంది.

అదే సమయం లో ఇవి ఎవరి వద్ద ఉంటే వారి నుంచి 30 నెలల్లోపు ఫ్రాన్ ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది. ఈ తుపాకుల తయారీలో బంగారం, వెండి విని యోగించారు. అవి నెపోలియన్ సైనికాధికారి కుటుంబానికి వారసత్వంగా లభించాయి. ఈ వేలంలో తుపాకులు, వాటి బాక్స్, పౌడర్ హార్న్ ఇతర యాక్సెసరీస్‌లు కూడా వేలంలో పెట్టారు. గతంలో నెపోలియన్‌కు చెందిన ట్రైకార్న్ హ్యాట్‌ను వేలం వేయగా 1.9 మిలియన్ డాలర్లు లభించాయి.

1815లో ప్రవాసం నుంచి అధి.కారం చేపట్టిన నెపోలియన్ బ్యాటిల్ ఆఫ్ వాట ర్‌లూలో ఓటమి పాలయ్యారు. 1821లో ఆయన మరణించారు.

# నెలసరి సెలవులు మంచిదే కానీ..

## పిటిషన్‌ను కొట్టివేసిన సుప్రీం కోర్టు



**న్యూఢిల్లీ, జులై8 :** మహిళల ప్రయోజనాల కోసం కొన్ని సార్లు మనం చేసే ప్రయత్నాలు వారికి ప్రతికూలంగా మారొచ్చని సుప్రీంకోర్టు అభిప్రాయపడింది. నెలసరి సెలవుల అంశంపై కోర్టు ఈ వ్యాఖ్యలు చేసింది. మహిళా ఉద్యోగులకు నెలసరి సెలవులను తప్పనిసరి చేయాలంటూ దాఖలైన పిటిషన్‌ను సుప్రీంకోర్టు కొట్టివేసింది. విధానపరమైన నిర్ణయాల్లో తాము జోక్యం చేసుకోలేమని తెలిపింది. ఈ సందర్భంగా సర్వోన్నత న్యాయస్థానం కీలకవ్యాఖ్యలు చేసింది. నెలసరి సెలవులు మంచి నిర్ణయమే అయినప్పటికీ దాని వల్ల మహిళలు ఉద్యోగ అవకాశాలకు దూరం కావొచ్చని అభిప్రాయపడింది. ప్రస్తుతం దేశంలో రెండు రాష్ట్రాలు మహిళలకు నెలసరి సెలవులు ఇస్తున్నాయని, మిగతా రాష్ట్రాల్లోనూ దీన్ని పాటించేలా ఆదేశాలు జారీ చేయాలని సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలైంది. దీనిపై భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై. చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం సోమవారం విచారణ జరిపింది. 'మహిళలకు నెలసరి సెలవులు ఇస్తే వారు మరింత ఎక్కువగా ఉద్యోగాలు చేసేందుకు ప్రోత్సహించినట్లు అవుతుంది. అయితే, వీటిని తప్పనిసరి చేయాలని యజమానులను బలవంతపెడితే అది ప్రతికూల పరిస్థితులకు దారితీయొచ్చు. మహిళలను ఉద్యోగాల్లో నియమించుకునే అవకాశాలు కూడా తగ్గొచ్చు. అది మేం కోరుకోవట్లేదు. మహిళల ప్రయోజనాల కోసం కొన్నిసార్లు మనం చేసే ప్రయత్నాలు వారి భవిష్యత్తుకు అడ్డంకిగా మారొచ్చు' అని ధర్మాసనం వ్యాఖ్యానించింది.

# ఆయుష్మాన్ భారత్ బీమా కవరేజీ పెంపు



**న్యూఢిల్లీ, జులై 8:** ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య బీమా పథకం లబ్ధిదారుల సంఖ్యను రెట్టింపు చేయాలని ప్రభుత్వం యోచిస్తోంది. ఈ మేరకు కేంద్ర బడ్జెట్ 2024లో ప్రతిపాదనలు వెలువడే అవకాశం ఉన్నట్లు అధికారికి వర్గాలు తెలిపాయి. వచ్చే మూడేళ్లలో ఈ లక్ష్యాన్ని చేరుకోవాలని ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలిసింది. అధికారిక వర్గాలు తెలిపిన వివరాల ప్రకారం ఆయుష్మాన్ భారత్ ద్వారా అందించే వార్షిక కవరేజీని రూ.5లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచాలనే ప్రతిపాదన ఉంది. ఈ పథకాన్ని 70 ఏళ్లు పైబడిన వారికి విస్తరించాలని యోచిస్తున్నారు. వచ్చే మూడేళ్లలో ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య బీమా పథకం లబ్ధిదారుల సంఖ్యను రెట్టింపు చేయాలని కేంద్రంపరిశీలిస్తోంది. దీనిపై రాబోయే బడ్జెట్ సమావేశాల్లో స్పష్టత వచ్చే అవకాశం ఉంది. ఫిబ్రవరిలో ప్రవేశపెట్టిన తాత్కాలిక బడ్జెట్‌లో కేంద్రం ఆయుష్మాన్ భారత్ ప్రధానమంత్రి జన ఆరోగ్య యోజనను 12 కోట్ల కుటుంబాలకు విస్తరిస్తున్నట్లు ప్రకటించింది. తద్వారా కేటాయింపులు రూ.7,200 కోట్లకు పెంచింది. మరో రూ.646 కోట్లు ఆయుష్మాన్ భారత్ హెల్త్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మిషన్‌కు కేటాయించారు. రానున్న బడ్జెట్ సమావేశాల్లో కొత్త ప్రతిపాదనలకు ఆమోదం లభిస్తే నేషనల్ హెల్త్ అథారిటీ రూపొందించిన అంచనాల ప్రకారం కేంద్ర ఖజానాపై ఏడాదికి రూ.12,076 కోట్ల అదనపు భారం పడుతుంది. బడ్జెట్‌రూపొందించడానికి ముందు ప్రభుత్వం వివిధ పరిశ్రమల వర్గాలను సంప్రదించింది. అందులో బడ్జెట్‌లో ఆర్థిక వనరులను పెంచాలని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ డిమాండ్ చేసింది. ఆరోగ్యంపై ప్రభుత్వం తక్కువ ఖర్చు చేస్తుదని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు రాసిన లేఖలో ఐఎంఎ ఆందోళన వ్యక్తం చేసింది. ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా దేశ జిడిపిలో 1.1 శాతం నుంచి 1.6 శాతం మాత్రమే ఆరోగ్య సంక్షేమానికి కేటాయింపులు ఉన్నాయని తెలిపింది. వీక్షిత్ భారత్ 2047 లక్ష్యాలను సాధించడానికి ఆరోగ్య రంగాన్ని ప్రోత్సహించాలని చెప్పింది. పరిశ్రమలు, విద్య, వ్యవసాయం వంటి ప్రాధాన్యతా రంగంగా ఆరోగ్య రంగాన్ని మార్చాలని సూచించింది.

## బాయ్‌ఫ్రెండ్ కోసం ఎయిర్ పోర్టుకు బాంబు బెదరింపు కాల్

**బెంగళూరు, జులై 8:** తన ప్రియుడిని విడిచి ఉండలేక ఒక ఆకతాయి యువతి చేసినపని ఆమెను కటకటాల్లోకి నెట్టింది. తన ప్రేమికుడు విమానం ఎక్కకుండా ఆపేందుకు ఆ యువతి చేసినపని ఇపుడు సోషల్‌మీడియాలో వైరల్ అవుతోంది. పూణెకు చెందిన ఇంద్రా రాజ్వర్(29) అనే యువతి తన బాయ్‌ఫ్రెండ్‌ప్రయాణాన్ని అడ్డుకోవాలనే ఉద్దేశంతో బెంగళూరులోని కెంపెగౌడ అంతర్జాతీయ విమానాశ్రయానికి బాంబు బెదిరింపుకాల్ చేసింది. బెంగళూరు నుంచి ముంబయి వెళుతున్న తన ప్రియుడు మీర్‌రజా మెహదీ తన లగేజిలో బాంబు పెట్టుకుని ఉన్నాడని రాజ్వర్ ఎయిర్‌పోర్టు అధికారులకు తప్పుడు సమాచారం అందించింది. వెంటనే ఎయిర్‌పోర్టు పోలీసులు మీర్‌రజాను క్షుణ్ణంగా తనిఖీచేసారు. కానీ ఆతడి వద్ద ఎలాంటిపేలుడు పదార్థాలు లభించలేదు. అది బూటకపు బాంబు బెదిరింపు కాల్ అని నిర్ధారించారు. తర్వాత ఇంద్రా రాజ్వర్ మీర్‌రజా మెహదీ ఆ సాయంత్రం విమానాశ్రయంలో ఉన్నట్లు గుర్తించారు. ఆ బూటకపు కాల్ చేయడానికి ముందు డిపార్చర్ లాంజ్‌లో ఇద్దరూ మాట్లాడుకోవడం కనిపించింది. ఇద్దరూ వేర్వేరు విమానాల్లో వేర్వేరుగా ముంబయికి వెళుతున్నారు.

ఈక్రమంలో తన ప్రియుడిని ఆపాలని భావించిన ఇంద్రా అధికారులకు ఫేక్ కాల్ చేసింది. దాంతో రాజ్వర్‌ను కెంపెగౌడ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ పోలీసులు అదుపు లోకి తీసుకున్నారు. అక్కడ ఆమె తనబాయ్ ఫ్రెండ్‌ను విడిచి పెట్టడం ఇష్టం లేకనే భూటకపు కాల్‌చేసినట్లు అంగీక రించింది. పోలీసులు ఆమపై ఐపిసి సెక్షన్ 505(1)(బి) కింద ఎఫ్ఐఆర్ నమోదుచేసారు. గతనెల 26వ తేదీ జరిగిన ఈ సంఘటన ఆలశ్యంగా వెలుగులోకి వచ్చింది.

## ఆర్మీ వాహనాలపైనే ఉగ్రమూకల టార్గెట్

**శ్రీనగర్,జులై 8:** జమ్ముకాశ్మీర్‌లో మరోసారి ఉగ్రవాదులు రెచ్చిపోయారు. ఆర్మీ వాహనాలే లక్ష్యంగా దాడులకు దిగుతున్నారు. ఈవారం లోనే రెండోసారి ఇలా దాడులు జరిగాయి. జమ్ము కాశ్మీర్‌లోని కతువా జిల్లాలో ఆర్మీ వాహనాలపై జరిగిన దాడిలో ఒక సైనికుడు చనిపోయాడు. ప్రస్తుతం ఈ దాడిపై ప్రతిదాడికి దిగారు. ప్రస్తుతం ఎదురుకాల్పులు కొనసాగు తున్నాయి. రాష్ట్రంలోగడచిన 24 గంటల్లో ఆరు గురు ఉగ్రవాదులను భద్రతా దళాలు మట్టు బెట్టాయి. జమ్ముకాశ్మీర్‌లోని కుల్గాం జిల్లాలో జరిగిన వేరువేరు ఎన్‌కౌంటర్లలో ఉగ్రవాదులు హతమయ్యారు. ఈ ఎన్‌కౌంటర్లలో ఇద్దరు సైని కులు కూడా చనిపోయారు. ఒక పారాట్రూపర్‌తో పాటు మరో సైనికుడికి తీవ్ర గాయాలయ్యాయి. మొట్టమొదటి ఎన్‌కౌంటర్ మోదర్‌గామ్ గ్రామంలో జరిగింది. సిఆర్‌పిఎఫ్ ఆర్మీ, స్థానిక పోలీసులు గాలింపు చర్యలుచేపట్టారు. దీనితో ఉగ్రవాదులు ఎదురుపడి కాల్పులు ప్రారంభించారు. ఈ కాల్పుల్లో ఒక పారాట్రూపర్ తీవ్రంగా గాయపడ్డాడు. దీనితో ఆపరేషన్‌ను ఉధృతం చేసారు. ఒక ఇంటిలో నక్కి ఉన్నారని తెలుసుకున్న దళాలు ఆ ఇంటిని చుట్టుముట్టి కాల్పులు జరిపారు. ఇద్దరు ఉగ్రవాదుల మృతదేహాలను స్వాధీనం చేసుకున్నారు. అలాగే మరో తీవ్రస్థాయి ఎదురు కాల్పులు కుల్గాంలోని ఫ్రిసాల్‌ప్రాంతంలో జరిగింది. డ్రోన్ పుటేజిని పరిశీలిస్తే నలుగురు ఉగ్రవాదుల శరీరాలు కనిపించాయి. ఒకసైనికుడు కూడా చనిపోయాడు. మరొకరికి తీవ్రగాయాలయ్యాయి.


# మణిపూర్ హింసబాధితులను పరామర్శించిన రాహుల్



**ఇంపాల్, జులై 8:** లోక్‌సభలో ఇండియా కూటమి నేత రాహుల్‌గాంధీ మణిపూర్‌లోని చుర్‌చాంద్ పూర్‌జిల్లాలోని పునరావాస శిబిరంలో తలదాచుకుంటున్న బాధితులను పరామర్శించారు. అక్కడి వారితో వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఇక్కడి శిబిరంలో తెగలవైరంతో సర్వం కోల్పోయిన బాధితులే ఉంటున్నారు. ప్రభుత్వం ఏర్పాటుచేసిన ఈ శిబిరంలో ఇంకెంతకాలం తాముండాలని, తమతమ ఇళ్లను ధ్వంసంచేసారని, తమకు జీవనాధారం లేకుండా చేసారని బాధితులు రాహుల్ ఎదుట వాపోయారు. సీనియర్‌కాంగ్రెస్ నేతలతో కలిసి రాహుల్ ఈశిబిరంలో బాధితులను పరామర్శించారు. క్షేత్రస్థాయిలో మణిపూర్‌పరిస్థితిని అంచనావేసేందుకే రాహుల్ ఇంపాల్ పర్యటనకు వచ్చారని పార్టీ నాయకులు ప్రకటించారు. రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు కీషమ్ మేఘచంద్ర మాట్లాడుతూ ఇటీవలి జాతుల వైరంలో నష్టపోయిన ప్రజలకు పూర్తి మద్దతుగా నిలుస్తామని ప్రకటించారు. అదేవిధంగా జిరిబామ్‌జిల్లాలో ఉన్న మరొక పునరావాసశిబిరాన్ని కూడా సందర్శించారు. మైయిటీ, కుకీ తెగలమధ్య గత ఏడాది మేనెలనుంచి హింస రావణకాష్టంలా రగులుతున్న సంగతి తెలిసిందే. సుమారుగా 200 మందికిపైగా ఈ హింసకు బలయిపోగా వేలాదిమంది నిరాశ్రయులయ్యారు.

అంతకుముందు రాహుల్‌గాంధీ అస్సాంలోని వరదలకు తీవ్రంగా నష్టపోయిన బాధితులను కూడా కలుసుకున్నారు. అస్సాం ప్రజలసైనికుడిగానే తాను వారి సమస్యలను పార్లమెంటులో నినదిస్తానని పేర్కొన్నారు. కేంద్రప్రభుత్వం పూర్తి వరదలతో నిండిపోయి సతమతం అవుతున్న అస్సాంకు పూర్తిసాయం అందించేవిధంగా కృషిచేస్తానన్నారు. అస్సాంలోని కచార్‌జిల్లాలో ఫులేర్టల్‌లో ఉన్న వరద శిబిరంలో బాధితులను పరామర్శించి అనంతరం మాట్లాడారు. పునరావాసం, పరిహారం అనేది తాత్కాలికమేనని ఈశాన్య ప్రాంత రాష్ట్రాలన్నింటికీ ఒకే జలవనరుల నిర్వ హణ అథారిటీని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తామన్నారు. ఈసంస్థ ఏర్పాటుతోనే వరదల నియంత్రణకు సమన్వయంతో కూడిన కృషి జరుగుతుందని రాహుల్ అభిప్రాయపడ్డారు.

## హిందూత్వంపై రాహుల్ వ్యాఖ్యలకు మఠాధిపతి మద్దతు



**న్యూఢిల్లీ,జులై 8:** లోక్‌సభలో రాష్ట్రపతి ప్రసంగంపై ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై జరిగిన చర్చలో రాహుల్‌గాంధీ చేసిన ప్రసంగానికి 46వ శంకరాచార్య జ్యోతిర్మఠ్ అధిపతి మద్దతుగా నిలిచారు. స్వామి అవిముక్తేశ్వరానంద మాట్లాడుతూ రాహుల్‌గాంధీ మొత్తంప్రసంగాన్ని విన్నామని హిందూత్వం హింసను తిరస్కరిస్తుందని నిష్కర్షగా చెప్పారన్నారు. సోషల్‌మీడియాలో ఈ మఠాధిపతి చేసిన వ్యాఖ్యలు వైరల్ అయ్యాయి. రాహుల్‌గాంధీ ప్రసంగంలో కొంతభాగాన్ని ఎంపికచేసి ప్రచారంచేసారని, రాహుల్‌గాంధీ ప్రసంగంలోని కొన్ని ముక్కలను తీసి సోషల్‌మీడియాలో ప్రచారంచేసారని, ఇలాంటి చర్యలు అనైతికమని వీటికి బాధ్యులైనవారిని కఠినంగా శిక్షించాలని కోరారు. పార్లమెంటులో రాహుల్‌గాంధీ చేసినప్రసంగంపై మోడీసైతం స్పందించి రాహుల్ మొత్తం హిందూమతాన్నే హింసాత్మక మతమని చెపుతున్నారని ఆరోపించారు. దీనిపై వాడివేడి వాదనలు కూడా జరిగాయి. చివరకు స్పీకర్ కొన్ని వివాదాస్పద వ్యాఖ్యలను రికార్డులనుంచి తొలగించారు. రాహుల్‌ప్రసంగాన్ని తాము మొత్తం విన్నామని, తమకు అనువుగా ఉన్న కొన్ని భాగాలను మాత్రమే తీసుకుని ప్రచారంచేయడం హిందూ ధర్మానికి వ్యతిరేకమని అన్నారు.

## ఒక్క పావుగంటలో మంత్రిగా రెండుసార్లు ప్రమాణం

**భోపాల్,జులై 8:** ఒక ఎమ్మెల్యే 15 నిమిషాల్లో రెండుసార్లు మంత్రి అయ్యారు. రొటీన్‌కు భిన్నంగా మంత్రిగా రెండుసార్లు ప్రమాణ స్వీకారం చేశారు. బీజేపీ పాలిత మధ్యప్రదేశ్‌లో ఈ అసాధారణ, విచిత్ర సంఘటన చోటు చేసుకుంది. లోక్‌సభ ఎన్నికల ముందు బీజేపీలో చేరిన కాంగ్రెస్ విజయపూర్ ఎమ్మెల్యే రాంనివాస్‌ను సీఎం మోహన్ యాదవ్ తన మంత్రి వర్గంలోకి తీసుకురావాలని నిర్ణయించారు. ఇందుకోసం సోమవారం రాజ్‌భవన్‌లో ప్రమాణ స్వీకార కార్యక్రమం ఏర్పాటు చేశారు. గవర్నర్ మంగూభాయ్ సి.పటేల్.. రామ్ నివాస్‌రావత్ చేత ఉదయం 9గం.ల 3నిమిషాలకు మంత్రిగా ప్రమాణం చేయించారు. అయితే కేబినెట్ మంత్రి బదులు సహాయ మంత్రిగా ఆయన పొరపాటున ప్రమాణ స్వీకారం పూర్తిచేశారు. చివరకు జరిగిన పొరపాటును గుర్తించి 15 నిమిషాల తర్వాత కేబినెట్ మంత్రిగా మరోసారి ఆయన ప్రమాణం చేశారు. కానీ ఈ కార్యక్రమం నిర్వహణా లోపాలను బయటపెట్టింది. మంత్రిగా ప్రమాణం చేసి రావత్ మరో వెరైటీ రికార్డును కూడా తన ఖాతాలో వేసుకున్నారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేగా కొనసాగుతూనే మధ్యప్రదేశ్ బీజేపీ ప్రభుత్వంలో మంత్రి అయిన తొలివ్యక్తిగా నిలిచారు. ఎందుకంటే.. ఆయన ఇంకా తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయలేదు.



## బంగారు గనిలో ప్రమాదం.. 11 మంది మృతి

**జకార్తా, జులై8:** ఇండోనేషియాలోని ఓ బంగారు కొండచరియలు విరిగిపడడంతో 11 మంది కార్మికులు మృతి చెందారు. ఇండోనేషియా, సులవేసి ద్వీపంలోని ఓ బంగారు గనిలో భారీ ప్రమాదం చోటుచేసుకుంది. ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా గనిలో కొండ చరియలు విరిగిపడడంతో 11 మంది కార్మికులు మృతి చెందినట్లుగా అధికారులు వెల్లడించారు. అంతర్జాతీయ వార్తా సంస్థల కథనం ప్రకారం గోరంటాలో ప్రావిన్స్‌లోని రిమోట్ బోన్ బొలాంగో ప్రాంతలో కొందరు బంగారు గనిని అక్రమంగా నిర్వహిస్తున్నారు. సుమారు 33 మంది గ్రామస్థులు బంగారు గని పనులు చేస్తుండగా భారీ వర్షాల కారణంగా కొండచరియలు ఒక్కసారిగా విరిగి వారిపై పడినట్లు గోరంటా సెర్చ్ అండ్ రెస్క్యూ ఏజన్సీ ప్రతినిధి ఆఫీఫుద్దిన్ ఇలాహుడే తెలిపారు. కాగా రక్షణ బృందాలు సహాయక చర్యల్లో భాగంగా ఒకరిని రక్షించారు. మిగిలిన వారంతా గనిలో చిక్కుకుపోయారు. సోమవారం 11 మృతదేహాలను వెలికితీసినట్లు అధికారులు పేర్కొన్నారు. గల్లంతైన మరో 20 మంది కోసం గాలిస్తున్నామన్నారు. అయితే ఇండోనేషియాలో ఇటువంటి అనధికార మైనింగ్ కార్యకలాపాలు నిర్వహించడం సర్వసాధారణంగా మారిందని అధికారులు పేర్కొన్నారు. కాగా, ఈ ప్రాంతంలో కుండపోతగా వర్షాలు కురుస్తున్నట్లు జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ ప్రతినిధి అబ్దుల్ ముహీరీ తెలిపారు. ఈ వర్షాలకు ఓ కట్ట కూడా విరిగిందని దీంతో బోన్ బొలాంగోలోని ఐదు గ్రామాలను వరదలు ముంచెత్తినట్లు పేర్కొ న్నారు. ఈ వరదలకు దాదాపు 300 ఇళ్ల ప్రభావితమయ్యాయి. 1,000 మందికి పైగా ప్రజలు సురక్షితంగా బయటపడ్డారని వివరించారు.

## 12వ వార్డులో వైఎస్సాఆర్ జయంతి



ఆరిలోవ, జూలై 8, ప్రభాతవార్త

దివంగతనేత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 75వ జయంతి వేడుకలు సోమవారం స్థానిక 12వ వార్డు సంతపాలెంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా వార్డు కార్పొరేటర్ అక్కరమాని రోహిణి రామన్ హాజరయ్యారు. అనంతరం ఆమె వైఎస్సాఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్ళుర్పించారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు కన్నెటీ సుబ్బారెడ్డి, ముద్దాడ పాపారావు, మువ్వల శ్రీను తదితర ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

## వైఎస్సాఆర్ జయంతి సందర్భంగా పేదలకు అన్నదానం

ఆరిలోవ, జూలై 8, ప్రభాతవార్త



పేద ప్రజల అభ్యుదయానికి విశేష కృషి చేసిన మహోన్నత వ్యక్తి డా॥ వైఎస్ రాజశేఖ రరెడ్డి అని నగర మేయర్ గొలగాని హరివెంకట కుమారి పేర్కొన్నారు. సోమవారం ఆమె 2వ జోన్ 13 వార్డులోని వివేకానందనగర్, డ్రైవర్స్ కాలనీలో వైఎస్సాఆర్ జయంతి సందర్భంగా వృద్ధాశ్రయం లోని పేదలకు అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ కష్టకాలంలో ఆదుకునే నాయకుడే గొప్ప నాయకుడని ఆనాడు ఉమ్మడి రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా పేద ప్రజలకు ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిన మహోన్నత వ్యక్తి రాజశేఖర్‌రెడ్డి అని ఆయన లేని లోటు ఎవరూ తీర్చలేరని ఆమె పేర్కొన్నారు. అనంతరం ఆమె చేతులు మీదగా వృద్ధాశ్రమంలోని పేద ప్రజలకు అన్నదానం కార్యక్రమం చేశారు.

## పచ్చిమేతతో అధిక పాల దిగుబడి



ఆనందపురం, జూలై 8, ప్రభాతవార్త

పాడి పశువులకు పచ్చి మేతను అందించడం వలన అధిక పాల ఉత్పత్తిని సాధించవచ్చని పశుసంవర్ధక శాఖ జిల్లా డిప్యూటీ డైరెక్టర్ చంద్రశేఖర్ చెప్పారు. ఆయన సోమవారం మండలంలోని శొంఠ్యాం, వెల్లంకి గ్రామాల్లో నిర్వహించిన పశుగ్రాస వారోత్సవాలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డీడి చంద్రశేఖర్ మాట్లాడుతూ పశుగ్రాసాన్ని పశువులకు వేయడం వలన70శాతం వరకూ ఇతర మేత ఖర్చులు ఆదా అవుతాయని వివరించారు. చౌకగా లభ్యమయ్యే పశుగ్రాస పంటల పచ్చిమేత రుచిగా ఉండడమే కాకుండా అధిక పోషక విలువలు కలిగి ఉండడంతో తొందరగా జీర్ణం అవుతుందనిచెప్పారు. అధిక పాల ఉత్పత్తి సామర్థ్యం ఉన్న సంకరజాతి ఆవులు, గేదెలకు అధిక పాల దిగుబడుకై పశ్చి మేత ఎంతైనా అవసరం ఉంటుందని చెప్పారు. అధిక పచ్చిమేత దిగుబడుకై రైతులు అధికారులు సలహాలు తీసుకొని ఒక ప్రణాళిక బద్ధంగా పచ్చిమేత పంటను పండించాలన్నారు. పశువులకు మేతగా ఉపయోగించే పంటలలో ధాన్యపు జాతి, గడ్డి జాతి, పుప్పుజాతి ముఖ్యమైనవిగా పేర్కొన్నారు. రైతుసేవ కేంద్రాలలో గాని వ్యవసాయ కార్యాలయాల్లో గాని గడ్డి విత్తనాలు పొందవచ్చునని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆనందపురం, శొంఠ్యాం పశు వైద్య కేంద్రాల అధికారులు పి అనిల్ కుమార్, కన్నమ నాయుడు, రైతులు పాల్గొన్నారు.

## మాదిగ జనసంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బాబుజగజీవన్ రావు వర్ధంతి కార్యక్రమాలు

మధురవాడ, జూలై 8, ప్రభాతవార్త



గాయిత్రీ నగర్‌లతో సాయంకాలం 6గంటలకు మాదిగ జనసంక్షేమ సంఘం ఆధ్వర్యంలో గాయిత్రి నగర్‌లో బాబు జగజీవన్‌రావు వర్ధంతి మాదిగ జనసంక్షేమ సంఘ అధ్యక్షులు వై జెనెహెమ్యా అధ్యక్షతన ఈకార్యక్రమానికి ముఖ్య అతిధిగా తాతపూడి ప్రదీప్ కుమార్ భారతీయ జనతా పాఈర్ట స్టేట్ ఎగ్జిక్యూటివ్ నెంబర్ పాల్గొనడం జరిగినది బాబు జగ్జీవన్‌రావ్ వర్ధంతి సందర్భంగా బాబు జగ్జీవన్ రావ్ చిత్రపటానికి వన్నెల ప్రసాదరావు సెక్రటరీ చిన్నారావు సత్యనారాయణ రావు పూలమాలవేసి అనంతరం బాబు జగజీవన్ రావు అట్టడుగు నున్న వర్గాల కొరకు ఆయన జీవితన్నా త్యాగం చేసిన మహనీయుడనని కొనియాడారు. ప్రసాదరావు మాదిగల ఐక్యత కొరకు బాబు జగజీవన్ రావు వర్ధంతి గురించి తెలియజేస్తూ రానున్న దినాల్లో మాదిగల ఐక్యత కావాలని చెప్పి ఆయన పిలుపునివ్వడం జరిగింది. ఎగ్జిక్యూటివ్ బాడీ మెంబర్ శేఖర్ రాము ప్రవీణ్ కార్తీక్ గోపి పుష్పమమ మంగమ్మ తదితరులు ఈకార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## రోడ్డు మధ్యలో గొయ్యితో ప్రమాదాలు



ఆనందపురం, జూలై 8, ప్రభాతవార్త

ఆనందపురం బోని రూట్‌లో చందక గ్రామం వద్ద రోడ్డు మధ్యలో ఏర్పడిన గొయ్యి ప్రమాదకరంగా మారింది. కోట్ల రూపాయలతో రోడ్డుని అభివృద్ధి పరిచిన అధికారులు అక్కడ గల గొయ్యిని మాత్రం బాగు చేయలేకపోయారు. దీంతో అధికారులు నిర్లక్ష్యం కొట్టొచ్చినట్లు కనబడుతోంది అధ్వాన్నంగా ఉన్న రోడ్డుని మూడేళ్లక్రితం సుమారు 8కోట్లతో విస్తరించి అభివృద్ధి పరిచారు దీంతో ప్రజలకు ఉపయోగకరంగా మారింది కాగా చందక గ్రామం వద్ద రోడ్డుకు అనుకొని ఉన్న నివాస గృహాలలోని వాడుక నీటిని నేరుగా రోడ్డుపైకి విడిచి పెడుతుండడంతో అక్కడ మొదట గుంట ఏర్పడింది. తర్వాత రెండు అడుగుల లోతున పెద్ద గొయ్యిగా తయారయింది. దీంతో ఆ గోతిలో దిగుతున్న వాహన దారులు అదుపుతప్పి బోల్తాపడడంతో గాయాలు పాలవుతున్నారు. ముఖ్యంగా రాత్రివేళ అక్కడ గోయ్యి ఉన్న సంగతి తెలియని ఈ రూట్లో ప్రయాణించే ఇతర ప్రాంతాలు వారు అందులో పడి గాయాల పాలవుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి గోతుని పూడ్చి వేసి చర్యలు తీసుకోవాలని వాహన చోదకులు కోరుతున్నారు.

## ఆనంత్ అంబానీకి సృజనాత్మక జ్ఞాపిక

### పెన్సిల్ ఆర్ట్ కళాకారుడు ఆర్తుకు కంచర్ల అభినందన

విశాఖపట్నం, జూలై 8, ప్రభాతవార్త



ప్రముఖ వ్యాపార దిగ్గజం అంబానీ కుమారుడు అనంత్ అంబానీ,రాధికలకు ఉత్తరాంధ్ర నుంచి ఓ సృజనాత్మక జ్ఞాపికను జాతీయ పెన్సిల్ ఆర్ట్ కళాకారుడు ఆర్తు సంఘవి అందిస్తున్నాడు. ఈనెల 12వ తేదీ లోపు నూతన వధూవరులకు ఆ జ్ఞాపిక చేరే విధంగా ఉపకార్ ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ సినిని ర్మాత కంచర్ల అచ్యుతరావు ఏర్పాటు చేస్తున్నారు. అనకాపల్లికి చెందిన యువ చిత్ర కళాకారుడు అనంత్ అంబానీకు చేర్చే ఉపకార్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కంచర్ల సూచనల మేరకు పెన్సిల్ స్కెచ్చును అకాపల్లి నూకాలమ్మ, సింహాచలం అప్పన్న శ్రీకాకుళం సూర్యనారాయణ చిత్రాలను దీవెనలుగా జోడించి నలుపు తెలుపు పెన్సిల్ ఆర్ట్ చుట్టూ ఆకర్షణీయంగా శుభాకాంక్షల జ్ఞాపిక గా రూపొందించాడు ఒరిజినల్ పెన్సిల్ స్కెచ్ చిత్రంతో పాటు ఈ సృజన్మాతక జ్ఞాపికను కూడా ప్యాకేజీ చేయించి విమానంలో ముంబైకి చేర్చుతున్నారని తెలిపారు.

## ఘనంగా కూనవరంలో దివంగత

### వైఎస్ రాజశేఖరరెడ్డి 75వ జయంతి వేడుకలు

కూనవరం, జూలై 8, ప్రభాతవార్త :



దివంగత నేత ఉమ్మడి రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి 75వ జయంతి వేడుకలను అల్లూరి జిల్లాకూనవరంలో వైఎస్సాఆర్‌సిపి శ్రేణులు ఘనంగా నిర్వహించారు. స్థానిక పాత బస్టాండ్ సెంటర్‌లో నున్న రాజశేఖరరెడ్డి విగ్రహానికి జడ్పిటిసి గుజ్జా విజయ, ఎంపిపి అధ్యక్షు రాలు పాయం రంగమ్మలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకు లు మాట్లాడుతూ పేదలకు సంక్షేమ పథకాలను అందించిన మహనీయుడని, విద్యార్థులకు ఫీజు రియంబర్స్‌మెంట్, పేదలకు ఆరోగ్యశ్రీ పథకం లాంటివి ప్రవేశపెట్టిన దివంగతనేత తెలుగు రాష్ట్రాల ప్రజల హృదయాల్లో చిరస్మరణీయుడని అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సాఆర్‌సిపి నాయకులు ఆవుల మరియాదాస్, సర్పంచ్‌లు కారం పార్వతి, సున్నం అభిరామ్, గుజ్జా బాబు, పునుగుపాటి భరతమూర్తి, కొమ్మాని మోహనరావు, కొండలరావు, సత్యనారాయణ, లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

## 29వ వార్డులో ఒమ్మికి ఘనసన్మానం



విశాఖపట్నం, జూలై 8, ప్రభాతవార్త

జీవీఎంసీ పరిధిలోని 29వ వార్డు జిల్లా పరిషత్ జంక్షన్‌లో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు వార్డు ఉత్తమ కార్యకర్త అవార్డ గ్రహీత ఒమ్మి శ్రీనివాసరావుకు దక్షిణ నియోజక వర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ చేతుల మీదుగా శాలువాతో సన్మానించారు. 2024 ఎన్నికలలో 29వ వార్డులో 185బూత్‌లో ఎక్కువ మెజారిటీ సాధించినందుకు శ్రీనివాస్‌కు సన్మానించడం జరిగింది. ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ అభినందన సభ కార్యక్రమంలో శ్రీనివాస్‌ని అభినం దించారు. శ్రీనివాస్ గత 30సంవత్సరాలుగా తెలుగుదేశం పార్టీకి సేవలందిస్తున్నారు అని కొనియాడారు. ఒమ్మి శ్రీనివాస్ 2003సంవత్సరంలో వార్డు ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు. శ్రీ విశ్వేశ్వరస్వామి దేవస్థానం పాలకమండలి సభ్యులుగా పని చేశారు అని అన్నారు.

## రోగులకు మత్తుమందు ఇవ్వడంలో కొత్త పద్ధతులకు శ్రీకారం



విశాఖపట్నం, జూలై 8, ప్రభాతవార్త

గ్రీన్ హౌస్ టెక్నాలజీ పర్యావరణ పరిరక్షణ నేపథ్యంలో ఆపరేషన్ చేసే రోగులకు మత్తుమందు ఇవ్వడంలో కొత్త పద్ధతులకు శ్రీకారం చుట్టే ప్రక్రియ మొద లైంది కొమ్మాదిలోని గాయిత్రి విద్యాపరిషత్ మెడికల్ కళాశాలలో మత్తుమందు వినియో గంలో కొత్త పద్ధతులకు శ్రీకారం చుట్టే ప్రక్రియ మెదలైంది. కొమ్మాదిలోని గాయిత్రి విద్యాపరిషత్ మెడికల్ కళాశాలలో మత్తుమందు వినియోగంలో కొత్త విధానంపై జూలై 7న సదస్సు జరిగింది. ఈసదస్సుకు ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి వందమందికి పైగా మత్తుమం దు వైద్యులు, సర్జన్లు హాజరయ్యారు సదస్సుకు ఆర్గనైజింగ్ కమిటీ చైర్మన్‌గా డాక్టర్ కల్లేపల్లి కూర్మనాథ్ వ్యవహరించారు ముఖ్య అతిధిగా గాయిత్రి విద్యా పరిషత్ ట్రస్ట్ సెక్రటరీ పి సోమరాజు హాజరు కాగా సదస్సులో మెడికల్ డీన్ డాక్టర్ సుబ్బారావు డైరెక్టర్ డా.వరప్రసాద్ డా. రంగారావులు పాల్గొన్నారు. రోగికిశస్త్రచికిత్స జరిగే సమయంలో రెగ్యులర్గా గ్యాస్ వినియోగిస్తూ మత్తుమందు ఇస్తారు. ఆ పద్ధతి కాదని ఆధునాతన ఇంజక్షన్లను ప్రత్యేక పంపుద్వారా రోగికి ఇవ్వడంపై సదస్సులో ప్రధానంగా చర్చ జరిగింది. టిఐవిఎ, టిసిఐ పద్ధతిలో మత్తుమందు ఇవ్వడం వల్ల ఆపరేషన్ జరిగిన తక్కువ సమయంలోనే రోగి మత్తునుంచి బయటపడే ఆవకాశం ఉంటుంది. అదే విధంగా ఆసుపత్రిలో తక్కువ సమయం ఉండడం ఖర్చు తగ్గడం, సైడ్ ఎఫెక్ట్ లేకుండా కూడా ఉంటుంది. ఇది కేవలం ఎన్విరాన్మెం టల్ ప్రొటెక్షన్‌కు తగిన విధానంగా రూపొందించడం జరిగిందని డాక్టర్ కూర్మనాద్ తెలిపారు. ఈసదస్సులో శస్త్ర చికిత్స నిపుణులు డాక్టర్ ఆర్జున, డాక్టర్ ద్వారకానాథ్, డా.నిహారిక, డా. భాగ్యశ్రీ, డా. సూర్యప్రకాశరావు పాల్గొన్నారు. అదేవిధంగా ఇండియన్ ఏనస్తిషియాలజీ అధ్యక్షులు డా. రాజశేఖర, ఏ పీ మెడికల్ కౌన్సిల్ ప్రతినిధి డా. కృష్ణ చైతన్య పాల్గొని ప్రసంగించారు. ఇతర వైద్యులు డా.మంజుల డా. శాలిని, డా. వసుంధర, డా. నిహారిక, డా. సరళ, సదస్సు జయప్రదం అయ్యేందుకు తగు సహకారం అందించారు.

## ప్రజల హృదయాల్లో చెరగని జ్ఞాపకం మహానేత వైయస్సార్

### మాజీ మంత్రి ముత్తంశెట్టి

విశాఖపట్నం, జూలై 8, ప్రభాతవార్త



సంక్షేమం అభివృద్ధికి మానవీయతను జోడించి పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపి విద్య భవిష యత్తు వికాసం అంటూ పేద మధ్యతరగతి విద్యార్థుల ఉన్నత చదవులుకు ఫీజు రీయంబర్స్మెంట్ పథకానికి రూప కల్పనచేసి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మహనీయుడు వైయస్సార్ అని యంపిపి బోని బంగారు నాయుడు అన్నారు. ప్రజలు కోసం బ్రతికిన వాడు ప్రగతి కోసం జీవించిన నాయకుడు చరిత్ర మరిచిపోలేని పేరు జనం గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోయిన మహానీయుడు తెలుగువాడి గుండె చప్పుడు వైయస్సార్ అని అక్కరమాని రామానాయుడు అన్నారు. దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 75వ జయంతి నిపురష్కరించుకుని మాజీ మ ంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆదేశాలతో ఆయన సోదరుడైన ముత్తంశెట్టి మహేష్ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో జయంతి కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. వేడుకలలో భాగంగా నాయకులు, కార్యకర్తలు రాజన్న విగ్రహాలకు పూలమాలలు వేసి జోహార్ వైయస్సార్ అంటూ నినాదాలతో కేక్ కటింగ్ చేశారు. ఈసందర్భంగా మహేష్ మాట్లాడుతూ వైయస్సార్ అంటే పేద ప్రజలకు ఓ బరోసా అలాంటి ఆయన భౌతికంగా మన మధ్య లేకపోయినా తన ప్రజా పాలనలో పేద మధ్యతరగతి బడుగు వర్గాల వారి జీవితాలు మార్పు కోసం ప్రశేశ పెట్టి సంక్షేమపథకాలు అమలురూపంలో ప్రతీ పేదవాడి గుండె చప్పుడు లో చిరస్థాయిగా బ్రతికే ఉన్నారని అంతేకాక ఆరోగ్య శ్రీ పథకంలో ఎందరికో పునర్జన్మ అందించిన జీవన ప్రధాత వైయస్సాఆర్ అని ఆయన చేపట్టిన ప్రజాప్రస్థానంలో పాదయాత్రలో రైతుల కష్టాలు చూసి చలించిపోయారు. తొలి హరితాంధ్ర నాయకుడు రాజన్న అని ఆయన రాజకీయ ప్రస్థావన లో పేదలకు ఎలా మంచి చేయాలని ఆలోచించే వారిని అందులో భాగంగా వైద్య వృత్తిలో కూడా ఒక్క రూపాయి ఫీజు తీసుకొని పేదలకు వైద్యం అందించారని, ఆయన పేదల కోసం రెండు అడుగులు ముందుకు వేసి సంక్షేమం అభివృద్ధి రెండు కళ్లుగా పాలన అందించారని రాజనన నాడు నేడు కూడా పేదల పెదవులపై చిరునవ్వు రెండు రాష్ట్రాలులో ఆయన పేరు తెలియని వారు లేరని అన్నారు. అనంతరం అవంతి పిలుపుతో నియోజకవర్గం మొత్తం మీద జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించిన వైసీపీ శ్రేణులు కు కార్యకర్తలకు అభిమానులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ వేడుకల్లో భీమిలి నియోజకవర్గం వైసీపీ కార్పొరేటర్లు ఇంచార్జిలు వార్డు ప్రెసిడెంట్‌లు మూడు మండలాల యంపిపిలు జెడ్పిటీసీలు వైస్ యంపిపిలు సర్పంచ్‌లు ఆయా ఆయా పదవుల్లో ఉన్న వారు కార్యకర్తలు అభిమానులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

## డైసన్ ఎయిర్‌స్ట్రైట్‌తో జట్టును నిటారుగా చేసేందుకు కొత్తమార్గం

### హాట్ ప్లేట్లు హీట్ డ్యామేజ్ ఉండదు

విశాఖపట్నం, జూలై 8, ప్రభాతవార్త

రోజువారీ సాంకేతికతను మెరుగుపరచాలనే లక్ష్యంతో డైసన్ నేడు డైసన్ ఎయిర్‌స్ట్రేట్ స్ట్రెయిట్‌నర్‌ను విడుదల చేసింది గాలితో తడిగా ఉన్న జట్టును ఆరబెటుతూనే చిక్కులు లేకుండా నిటారుగా చేస్తుంది. వివిధ జట్టు రకాలను దృష్టిలో ఉంచుకుని తయారు చేసిన స్టైలర్‌లు శరీరం, కదలికలతో సమాజమైన స్ట్రెయిట్ స్టైయిల్ సాధిస్తుంది. శక్తివంతమైన వాయుప్రవాహపు సామర్థ్యాన్ని ఎలా మార్చాలి గ్రహించాలి అనే దానిపై బలమైన అవగాహన కలిగి ఉండడం డైసన్ ఎయిర్‌స్ట్రైట్ టిఎం స్ట్రెయిట్‌నర్ పనితీరుకు ప్రాధమికమైనది గత 25ఏళ్లుగా మేము పొందిన ఈ నైపుణ్యం హీట్ ప్లేట్లు లేకుండా ఉష్ణోగ్రతతో జట్టుకు ఎటువంటి నష్టం లేకుండా డ్రై స్ట్రెయిట్‌నర్ ద్వారా తడి జట్టును పొడిగా మార్చేందుకు సహకారాన్ని అందించింది. ప్రజలు స్ట్రెయిట్‌నర్‌లను ఇష్టపడే సౌలభ్యాన్ని అందిస్తూనే అధిక వేగంతో పనిచేసే ఎయిర్ బ్లేడ్‌లతో సమయాన్ని ఆదా చేస్తుంది. అలాగే జట్టు దృఢత్వాన్ని కాపాడుతూ నిత్యం సహజమైన సరళ శైలిలో అలంకరణలకు ఆవకాశం కల్పిస్తుంది. అని వ్యవస్థాపకుడు చీఫ్ ఇంజనీర్ జేమ్స్ డైసన్ పేర్కొన్నారు.

## శ్రీజగన్నాథుడు కూర్మావతారంలో భక్తులకు దర్శనం

అగనంపూడి, జూలై 8, ప్రభాతవార్త



శ్రీ జగన్నాథస్వామి రథయాత్రలో భాగంగా శ్రీజగన్నాథ సామి వార కూర్మావతారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని శ్రీస్వామి వారికి విశేష పూజలు నిర్వహించారు. అలాగే ఆలయం వద్ద శ్రీ బోర మాంబ పారాయణ సమితి వారు విష్ణు, లలిత సహస్ర పారాయణం పటించారు. అలాగే సాయంత్రం శ్రీ షిరిడీ సాయి భజన మండలి ఆధ్వర్యంలో భజన కార్యక్రమం కూడా ఘనంగా నిర్వహించారు. కమిటీ సభ్యులు కరణం పైడిరాజు, గల్లా సాయికుమార్, మామిడి నాగేశ్వరరావు, నాగమణి కుసుమంచి కుమారి వరద రాణి, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## నల్లగొండలో వైఎస్ఆర్ జయంతివేడుకలు

కొయ్యూరు, జూలై8, ప్రభాతవార్త



మండలంలోని నల్లగొండలో సోమవారం చింతపల్లి ఎఎంసిమా జీచైర్మన్ జైతిరాజులమ్మ ఆధ్వర్యంలో దివంగత ముఖ్యమంత్రి డా.వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 75వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. వైఎస ఆర్ చిత్రపటానికి పూలమాల వేసి, అటుపై కేక్‌కట్‌చేసారు. కార్యక్రమంలో మాజీసర్పంచ్ బచ్చులజగదీశ్వరి, ఎఎంసిడైరెక్టర్ కమలమ్మ, గృహసారధి కొప్పునాగమణి, బచ్చులచంద్రమ్మ, కె.అచ్యుత్ తదితరులు పాల్గొన్నారు.

## సారూ..ప్రాధమికపాఠశాలను మంజూరుచేయరూ..!

### విద్యాశాఖాధికారులకు రేవళ్లసర్పంచ్, గ్రామస్థుల విన్నపం



కొయ్యూరు, జూలై8, ప్రభాతవార్త

సుమారు 250మంది ప్రాధమిక విద్యాభ్యాసస్థా యి విద్యార్థులుగల రేవళ్లపంచాయితీ కేంద్రంలో ప్రాధమికపాఠశాలలేక విద్యార్థులు విద్యాభ్యాసానికి దూరమవుతున్నారని, అధికారులు స్పందించి రేవళ్ల గ్రామానికి ప్రభుత్వప్రాధమికపాఠశాలను మంజూరుచే యాలని కోరుతూ సర్పంచ్ జనుమూరి వెంకటలక్ష్మి, టిడిపినేతలు మట్టపర్తి అప్పలరాజు, చవాకులస్వామి తదితరులు మండలవిద్యాశాఖాధికారి రాంబాబుకు వినతిని అందించారు. గతేడాది వరకు రేవళ్లగ్రామ ంలోగల లూథరన్ ఎయిడెడ్‌పాఠశాల అనివార్యకారణాలతో మూతపడిందని, అప్పటినుండి గ్రామంతో పాటు, చుట్టుప్రక్కలగల పంచాయితీపరిధి గ్రామాల్లోని విద్యార్థులంతా విద్యాభ్యాసానికై కొయ్యూరు, కాకరపాడు, రాజేంద్రపాలెం తదితర సుదూరప్రాంతాలకు ప్రతీరోజూ రాకపోకలు సాగించాల్సివస్తుందని వాపోయారు. దీనితో వర్షాకాలం విద్యార్థులు మరిన్ని అవస్థలు పడకతప్పడంలేదన్నారు. ఈ కారణంగా కొంతమంది తల్లిదండ్రులు ఆందోళనకుగురై తమ పిల్లలను దూరప్రాంతంలోని పాఠశాలకు పంపించకపో వడంతో, గ్రామంలో పాఠశాల లేకపోవడంతోనూ ఆ విద్యార్థులు చదువుకు దూరమవుతున్నారని విచా రం వ్యక్తంచేసారు. జిల్లా విద్యాశాఖాధికారికి కూడా వినతులు పంపించనున్నట్టు వారు తెలిపారు.

## అల్లూరి జిల్లా ప్రభుత్వ నూతన పెన్షన్‌దార్లసంఘం ఏర్పాటు

పాడేరు, జూలై8, ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రభుత్వ పెన్షన్‌దార్ల సంఘం అల్లూరి సీతారామరాజు జిల్లా నూతన కార్యవర్గం ఎన్నికలు విశాఖ జిల్లా సంఘం అధ్యక్షులు డిడి ప్రసాదరావు, కార్యదర్శి పి.కృష్ణమూర్తి, పివి రమణమూర్తి, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రం పాడేరు శ్రీ మోదకొండమ్మ అమ్మవారి కళ్యాణమండపంలో సోమవారం నిర్వహించారు. అల్లూరిసీతారామరాజు జిల్లా ప్రభుత్వ పెన్షన్‌దార్ల సంఘం నతన జిల్లా గౌరవ అధ్యక్షులుగా టి.అప్పారావు, జిల్లా అధ్యక్షులుగా రొబ్బానాగభూషణం రాజు, అసోషియేట్ ప్రెసిడెంట్‌గా సూర్యనారాయణ, ప్రధానకార్యదర్శిగా జి.శ్రీహరి రావు, కోశాధికారిగా జి.మోహన రావు, ఉపాధ్యక్షులుగా మఠం చినరామునాయుడు, మోహన రావు, జె.వెంక టరమణ, వై.రామకృష్ణారావు, బి.త్రినాధరావు, బి. ఆనందరావు, కె.మచ్చయ్య, ఎం.చిన్నయ్య, ఎస్.శివ ప్రసాద్, ఎల్.కృష్ణ, సిహెచ్ ప్రసాదరావు పడాల్, కె.బాలంనాయుడు, కనకయ్య, కె.గంగన్నపడాల్, మోద కృష్ణమూర్తి, ఎ.బొంజునాయుడు, యుఆర్ కోటేశ్వరరావులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అంతకు ముందు ప్రభుత్వ జిల్లా విశ్రాంతి ఉద్యోగుల సంఘం సర్వసభ్య సమావేశం నిర్వహించి పలు సమస్యలపై చర్చించారు.

## రూ,2లక్షలవిలువైన 40కేజీల గంజాయితోపాటు యువకుడు అరసు



మాకవరపాలెం జూలై 8 ప్రభాతవార్త

మాకవరపాలెం మండలం బీమబోయినపాలెంలో రూ, 2లక్షల విలువైన గంజాయితోపాటు నిందుతుడిని పోలీసులు అదుపులో తీసుకున్నారు. ఈమేరకు సోమవారం మండలంలోని బి.బి.పాలెం చెందిన మురికుర్తి ఈశ్వరసాయి సతీష్ (20) తన ఇంటివద్ద మరుగుదొడ్డి (బాత్‌రూమ్)లో దాచిన రెండుమూటల తోకూడిన గంజాయిని పోలీసులు గుర్తించారు. బి.బి.పాలెం గ్రామానికి చెందిన సతీష్ అనే యువకుడు గంజాయి ఉందన్న విషయం సమాచారం అందుకున్న స్థానిక ఎస్సై పి.రామకృష్ణారావు తన సిబ్బందితో దాడిచేసి 40కేజీల గంజాయిని స్వాదీనం చేసుకున్నారు. ఈసందర్భంగా ఎస్సై రామకృష్ణారావు మాట్లాడుతూ గంజాయితో పట్టుబడిన సతీష్ గత రెండునెలల క్రితం గంజాయి కేసులో పట్టుబడి బెయిల్‌పై వచ్చినట్లు తెలిపారు. సతీష్ పాడేరులో గంజాయిని తక్కువ రేటుకు కొనుగోలుచేసి చెన్నైలో అమ్ముతుంటాడని ఎస్సై తెలిపారు. గంజాయితో పట్టుబడిన వ్యక్తిని గ్రామరెవిన్యూ అధికారులు సమక్షంలో అదుపులో తీసుకోవడం జరిగిందన్నారు. గంజాయి అక్రమ రవాణాలో సతీష్‌తోపాటు మరికొంతమంది ఉన్నట్లు ప్రాధమిక సమాచారం ఉందని త్వరలో దీనికి సంబందించి అక్రమార్కులను అదుపులో తీసుకోవడం జరుతుందని ఎస్సై తెలిపారు.

## వజ్రగడ టిడిపి ఫ్లెక్సీలు సంఘటలనపై 7గురుపై కేసునమోదు

మాకవరపాలెం జూలై 8 ప్రభాతవార్త ః



వజ్రగడ గ్రామంలో టిడిపి ఫ్లెక్సీలుపై వైసిపి సిద్ధం స్టిక ర్లు అంటించిన సంఘటనకు సంబందించి స్థానికులు ఫిర్యాధుమేరకు 7గురుపై కేసునమోదు చేసినట్లు ఎస్సై పి.రామకృష్ణారావు తెలిపారు. ఈమేరకు సోమవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ మండలంలోని వజ్రడగ గ్రామంలో తెలుగుదేశంపార్టీ చెందిన డిజిటల్ ఫ్లెక్సీపై అదే గ్రామానికి చెందిన గుర్తుతెలియని వ్యక్తులు వైసిపి సిద్ధం స్టిక్కర్లు అతికించారంటూ టిడిపినాయకులు తమరాన అప్పలనాయుడు మళ్లేశ్వరరావు ఫిర్యాదు చేయడం జరిగింది. ఫిర్యాధు అధారంగా వజ్రగడ గ్రామానికి చెందిన కాళ్లత్రినాద్ కాళ్లసత్యన్నారాయణ తమరాన అప్పలనాయుడు అనిమిరెడ్డి సీతారామ్ లగుడురాజునాయుడు కాళ్లదుర్గాప్రపాద్ కాళ్లపవన్‌లపై కేసునమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.




ఇండియన్ బ్యాంక్

లంకవానిపాలెం బ్రాంచ్
మెయిన్ రోడ్డు, లంకవానిపాలెం గ్రామం, పిండ్రంగి పోస్ట్, కె.కోటపాడు మండలం, అనకాపల్లి జిల్లా - 535183

**స్థిరాస్తుల అమ్మకానికి అమ్మకం ప్రకటన**

"APPENDIX- IV-A" ( రూలు 8(6)కు నిబంధన చూడండి)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూలు 8(6) నిబంధనలతో చదువబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం ప్రకటన.

ఈ విధంగా సాధారణంగా ప్రజలకు మరియు ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు నోటీసులు ఇవ్వడమైనది. క్రింద వివరించిన స్థిరాస్తి సెక్యూర్డు క్రెడిటార్, తనఖా పెట్టిన వీటిని ఇండియన్ బ్యాంక్, జోనల్ ఆఫీస్, విశాఖపట్నం శాఖ యొక్క అధీకృత అధికారి లాంఛనాత్మకంగా స్వాధీనతలోనికి తీసుకున్నారు. అమ్మకం **"ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలాగే మరియు అక్కడ ఏమున్నదో అదే"** పద్ధతిపై **ది.12-08-2024**న అమ్మబడుతుంది. **ఇండియన్ బ్యాంక్, లంకవానిపాలెం శాఖకు** బకాయి మొత్తం **ది.08-07-2024 నాటికి రూ.30,32,429/- (అక్షరాల ముప్పై లక్షల ముప్పై రెండు వేల నాలుగు వందల ఇరవై తొమ్మిది రూపాయలు మాత్రము)** తదుపరి జమకూడు వడ్డీ, ఖర్చులు, ఇతర ఛార్జీలు మొ॥నవి. **ఋణగ్రహీత /తనఖాదారు(లు): 1. మెస్సర్స్ నాయుడు కన్‌స్ట్రక్షన్స్**, చంద్రయ్యపేట, కె. కోటపాడు మండలం, అనకాపల్లి జిల్లా - 531034. **2. శ్రీమతి సబ్బవరపు పుష్పవతి,** భర్త : ఎస్. రాము నాయుడు, చంద్రయ్యపేట, కె. కోటపాడు మండలం, అనకాపల్లి జిల్లా - 531034. **3. శ్రీ సబ్బవరపు వాసుదేవన్,** తండ్రి : ఎస్. రాము నాయుడు, చంద్రయ్యపేట, కె. కోటపాడు మండలం, అనకాపల్లి జిల్లా - 531034. **4. శ్రీ సబ్బవరపు రాము నాయుడు,** తండ్రి : శ్రీరామ్ మూర్తి, చంద్రయ్యపేట, కె. కోటపాడు మండలం, అనకాపల్లి జిల్లా - 531034.

ఇ-వేలం ద్వారా అమ్మకానికి ప్రతిపాదించబడిన ఆస్తుల యొక్క నిర్దిష్ట వివరములు దిగువన పేర్కొనబడినవి

| ఆస్తి యొక్క పూర్తి వివరణ : | రిజర్వు ధర | ధరావత్తు | ఈ - వేలము తేది మరియు సమయం | ఆస్తిపై ఎన్‌కంబ్రెన్స్ |
|---|---|---|---|---|
| **తనఖా ఆస్తులు :** అనకాపల్లి జిల్లా, కె. కోటపాడు మండలం, చంద్రయ్యపేట గ్రామం, బ్లాక్ నెం.8, వార్డు నెం.8, ఎస్.నెం.80/1, జి.మెట్టు, డోర్ నెం.4-70 వద్ద 614 చ॥గ॥ల విస్తీర్ణంలోని ఇల్లు (G+1) ఆర్‌సిసి భవనంతో గల స్థలం యావత్తు ఆస్తి. **మొత్తం ఆర్‌సిసి భవనం హద్దులు: ఉత్తరం :** పంచాయితీ రోడ్డు, **దక్షిణం:** సబ్బవరపు శ్రీరామమూర్తి గారి మిగిలిన స్థలం, **తూర్పు :** సబ్బవరపు సత్యనారాయణ గారి ఆర్‌సిసి భవనం మరియు లేన్, **పడమర :** పంచాయితీ రోడ్డు.<br>**ఆస్తి ఐడి నెం.: IDIB3069277042** | రూ. 81,14,000/- (అక్షరాల ఎనభై ఒక్క లక్షల పద్నాలుగు వేల రూపాయలు మాత్రమే) | రూ. 8,11,000/- (అక్షరాల ఎనిమిది లక్షల పదకొండు వేల రూపాయలు మాత్రమే) | **12-08-2024** సమయం : ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గం॥ల వరకు (బిడ్డింగ్ ప్రక్రియలో పాల్గొనడానికి బిడ్డర్ల డిజిటల్ సిగ్నేచర్ సర్టిఫికెట్ అవసరం లేదు) బిడ్ పెంపుదల మొత్తం : రూ.10,000/- (అక్షరాల పదివేల రూపాయలు) | లేదు |

ఇ-వేలంలో పాల్గొనడానికి ఇఎమ్‌డి మొత్తాన్ని చెల్లించడానికి చివరి తేది మరియు సమయం : ది.09.08.2024 & సాయంత్రం గం.5 :00 ని॥లకు

వేలం బిడ్ ఫారం మరియు నియమనిబంధన వివరములను మా ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ MSTC LTD. వారి వెబ్‌సైట్ (www.mstcecommerce.com/auction/home/ibapi) నందు ఆన్‌లైన్ బిడ్‌లో పాల్గొనుటకు చూడవలసినదిగా బిడ్డర్స్‌కు సలహానీయటమైనది. ఇ-వేలం పూర్తి విధానం సాంకేతిక సహాయం కొరకు MSTC హెల్ప్‌డెస్క్ నెం. 033-23400020/23400021/23400022 మరియు సర్వీసు ప్రొవైడర్‌లో లభించు ఇతర హెల్ప్‌లైన్ నెంబర్‌లను సంప్రదించండి. MSTC LTD. రిజిస్ట్రేషన్ స్టేటస్ కోసం దయచేసి ibapiop@mstcecommerce.com మరియు ధరావత్తు స్టేటస్ కోసం దయచేసి ibapifin@mstcecommerce.com సంప్రదించవచ్చును. ఆస్తి వివరాలు మరియు ఆస్తి ఫొటోగ్రాఫ్ మరియు వేలం నిబంధనలు మరియు షరతుల కోసం దయచేసి https://ibapi.inను సంప్రదించండి. మరియు ఈ పోర్టల్‌కు సంబంధించిన వివరణలకోసం హెల్ప్‌లైన్ నెంబర్ '18001025026' మరియు '011-41106131' నందు సంప్రదించండి. https://ibapi.in మరియు www.mstcecommerce.comలో వెబ్‌సైట్‌లోని ఆస్తికోసం చూస్తున్నప్పుడు పైన పేర్కొన్న ఆస్తి ఐడి నెంబర్‌ను ఉపయోగించి బిడ్డర్లు చూడగలరు.

ప్రదేశం : లంకవానిపాలెం
తేది : 08-07-2024

సం/- అధీకృత అధికారి,
ఇండియన్ బ్యాంక్

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
26
వార్త
మంగళవారం, 9 జూలై, 2024





# 86వ వార్డులో వైఎస్సార్ జయంతి కార్యక్రమాలు



జిల్లా ఉపాధ్యక్షులు దామా సుబ్బారావు

8లో

# ఎంపీ శ్రీభరత్‌తో కలెక్టర్ హరేంద్ర ప్రసాద్ భేటీ



విశాఖపట్నం, జూలై 8, ప్రభాతవార్త

ఎంపీ శ్రీభరత్‌ను జిల్లా కలెక్టర్ హరేంద్రప్రసాద్ సర్క్యూట్ హౌస్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా విశాఖపట్నంలో ప్రజా సమస్యలు నగరంలో చేపట్టవలసి అభివృద్ధి కార్యక్రమాలపై చర్చిం చేందుకు సమావేశం నిర్వహించాలని శ్రీభరత్ కలెక్టర్ హరేంద్ర ప్రసాద్‌ను కోరారు.

# గిరి ప్రదక్షిణ ఏర్పాట్లు పక్కాగా ఉండాలి

## సమన్వయంతో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి : జిల్లా కలెక్టర్ ఎం.ఎస్.హరేంధితప్రసాద్



8లో

## వైజాగ్ వారియర్స్‌పై

# ఉత్తరాంధ్ర లయన్స్ విజయం



విశాఖపట్నం, జూలై 8, ప్రభాతవార్త

విశాఖ వైయస్ రాజశేఖర్‌రెడ్డి పీఎం పాలెం స్టేడియంలో జరుగుతున్న ఆంధ్రా ప్రీమియర్ లీగ్ సోమవారం మధ్యాహ్నం 2గంటలకు వైజాగ్ వారియర్స్, ఉత్తరాంధ్ర లయన్స్ తలపడ్డాయి. ఆరు వికెట్ల తేడాతో వైజాగ్ వారియర్స్‌పై ఉత్తరాంధ్ర లయన్స్ అద్భుతమయిన ఘన విజయం సాధించింది. టాస్ గెలిచిన వైజాగ్ వారియర్స్ బౌలింగ్ తీసికోగా బ్యాటింగ్ చేసిన ఉత్తరాంధ్ర లయన్స్ ఆరు వికెట్ కోల్పోయి 20ఓవర్లలోనే 197పరుగులు చేసి ఘన విజయం సాధించింది ఓపెనర్‌గా తరుణ్ (60) 42బంతుల్లో, 3 ఫ్లోర్ల్, 6 సిక్సర్లతో రాహుల్ 26, సాత్విక 21, రవికిరణ్ 13, ఉత్తరాంధ్ర లయన్స్ విజయం సాధించింది. లయిన్స్ బౌలర్ అయ్యప్ప 26రన్స్ ఇచ్చి 1 వికెట్లు లయన్స్ బౌలర్ కుమార్ 39రన్స్ ఇచ్చి 3వికెట్లు, వాసు 15రన్స్ ఇచ్చి 1వికెట్లు పృధ్వీరాజ్ 23, రన్స్ ఇచ్చి కుమార్ 37, రన్స్ మొత్తానికి 20ఓవర్స్‌కు 183పరుగులకు కోస్టల్ రైడర్స్ 6వికెట్ల కోల్పోయి కోస్టల్ రైడర్స్ కుప్పకూలింది. ఏపీల్ గేం చేంజర్‌గా లయన్స్ దీరజ్, ఏసీఏ ప్లేయిర్ ఆఫ్ ది మ్యాచ్‌గా లయన్స్ తరుణ్, ఆర్‌వివిఆర్ సూపర్‌స్ట్రేకర్‌గా లయిన్స్ ధీరజ్ విజయం సాధించడం జరిగింది.



విజయపథంలో దూసుకెళ్తున్న ఉత్తరాంధ్ర లయన్స్ వీక్షిస్తున్న కాయల సురారెడ్డి, కాయల రవికృష్ణరెడ్డి తదితరులు -విశాఖపట్నం, ప్రభాతవార్త

# మహోన్నత నాయకుడు వైఎస్సార్

## కొనియాడిన రాజ్యసభ సభ్యులు వైవి సుబ్బారెడ్డి, మాజీ మంత్రి అమర్నాథ్ -బీచ్‌రోడ్డులో ఘనంగా వైఎస్సార్ జయంతి



విశాఖపట్నం, జూలై 8, ప్రభాతవార్త

వైయస్ రాజశేఖర్‌రెడ్డి తన ఐదేళ్ల పాలనలో దేశంలో ఎక్కడా లేనివిధంగా సంక్షేమ పథకాలను ఆరంభించి ప్రజలకు మేలు చేసి వారి హృదయాల్లో చిరస్థాయిగా నిలిచారని రాజ్యసభ సభ్యులు వైవి సుబ్బారెడ్డి కొనియాడారు. రాజశేఖర్‌రెడ్డి 75వ జయంతిని పురస్కరించుకుని స్థానిక బీచ్ రోడ్డులో ఉన్న రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి సోమవారం ఎంపీ వై విసుబ్బారెడ్డి, మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్, ఎంపీ గొల్లబాబురావు, నగర మేయర్ హరివెంకటకుమారి తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వై వి సుబ్బారెడ్డి మాట్లాడుతూ రాజశేఖర్‌రెడ్డి దేశంలోని ఏ ముఖ్యమంత్రి ఆలోచించ విధంగా సంక్షేమ, అబివృద్ధి కార్యక్రమాలను ప్రవేశపెట్టి వాటికి సరికొత్త నిర్వచనం చూపించారని అన్నారు. నాణ్యమైన విద్య, వైద్యం ఉచితంగా అందించి లక్షలాది కుటుంబాలకు ఆయన ఆదుకున్నారన్నారు. మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి కూడా తన తండ్రి ప్రవేశపెట్టిన పథకాలను యాథావిధిగా కొనసాగించాలని తన పాలనలో పేదవాడు సుఖంగా జీవించాలన్నా కాంక్షతో అడుగులు ముందుకు వేశారని అన్నారు.రాష్టంలో కొత్తగా మిగతా 8లో

# జిల్లా ఎస్పీ కార్యాలయానికి 36 ఫిర్యాదులు



8లో

## మంచినీటి పథకం అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పనుల నిమిత్తం

# ఉన్నతాధికారులతో చర్చ

## యలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్



8లో

# గీతంలో అరకు కాఫీ రుచులు



8లో

# ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం కూడదు

## జిల్లా కలెక్టర్ కె.విజయకృష్ణన్



8లో

# ఇసుక రీచ్‌కు పరిశీలించిన ఎంపీ సీఎం రమేష్



8లో

## జనసేన నాయకులు మన్యాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో

# 29వ వార్డులో అభినందన సభ


## పాల్గొన్న ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్



8లో

# ఇసుక దొంగలపై చర్యలేవి?

## 65 వేల టన్నుల ఇసుక మాయం -తక్షణమే విచారణ, కేసు నమోదుపై డిమాండ్



8లో

# జివిఎంసీ ప్రజా సమస్యల పరిష్కార వేదికలో 102 వినతులు



జీవీఎంసీ అదనపు కమిషనర్ (డెవలప్‌మెంట్) కెఎస్ విశ్వనాథన్

8లో

## విశాఖ సిటీ పోలీస్ ప్రజా సమస్యల

# పరిష్కార వేదికకు 90 ఫిర్యాదులు



8లో



మన్యం ప్రాంతంలో ముంచింగి పుట్టు పరిధి కిందుగూడాలో గిరిజనుల శ్రమదానంతో తమ పిల్లల పాఠశాల కోసం ఓ పాక నిర్మించుకున్నారు. సోషల్ మీడియాలో పవన్ అనే జర్నలిస్టు దీనిని షేర్ చేశారు. ఇది నా దృష్టికి వచ్చింది తక్షణమే కిందుగూడాలో పాఠశాలలకు ఓపక్కా భవనాన్ని నిర్మించాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చాను, తమ పిల్లలకు విద్యను అందించే బడి కోసం గిరిజనులు చేసిన కృషి అభినందనీయం ఈ విషయాన్ని షోషల్ మీడియా ద్వారా తెలియజేసిన జర్నలిస్టు పవన్‌కి రాష్ట్ర విద్యా, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ధన్యవాదాలు తెలిపారు. -విశాఖపట్నం ప్రభాతవార్త

# వైకాపా పాలనలో ఐటి కంపెనీలు కుదేల్

జగదాంబ, జూలై 8, ప్రభాతవార్త

ఐటికంపెనీలకు స్వర్గధామంగా ఉండే ఐటి సెక్టార్లు వైకాపా పాలనలో నిర్వీర్యంగా ఉండి పోయాయి. గతంలో ఉండే వైకాపాప్రభుత్వం పట్టించుకోకపోవడంతో అక్కడ ఐటి కంపెనీలు న్నాయనేది కూడా మరచిపోయారు. దీంతో ఐటి కంపెనీలు నిర్వీర్యంగా మిగిలాయి. కొత్త కంపెనీలు రాకుండా రా ష్ట్రంలో ఉన్న కంపెనీలు కూడా వేరే ప్రాంతాలకు పారిపోయాయి.జగన్ సర్కార్ నుంచి రాయితీలు, ప్రోత్సాహకాలు వంద కోట్లకు పైగా అందక కంపెనీలు వెనుదిరిగాయి.వాస్తవానికి సాగర తీరాన ఉన్న స్థలాలున్నా ఐటి పరిశ్రమలు పెట్టాలి ్సన అవసరం ఉంది, హిల్‌పార్క్ మిగతా 8లో

## 29వ వార్డులో జరిగిన అభినందన సభలో పాల్గొన్న ఎమ్మెల్యే వంశీకృష్ణ

విశాఖపట్నం, జూలై 8, ప్రభాతవార్త

విశాఖ దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్‌కి 29వ వార్డు జనసేన నాయకులు మన్యాలశ్రీనివాస్ జిల్లా పరిషత్, శ్రీకృష్ణ చైతన్య మఠం దగ్గర భారీ స్థాయిలో విజయోత్సవ సభ ఏర్పాటు చేశారు. ముందుగా ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్‌కి పూర్ణకుంభంతో స్వాగతం పలికి మంగళహారతి తో స్వాగతం పలికారు. టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీ నాయకులు సమక్షంలో వంశీకి యువత, మహిళలు జై జై నినాదాలు చేశారు. అనంతరం ఆయనను ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా జనసేన నాయకులు మన్యాల శ్రీనివాస్ మాట్లాడుతూ మన దక్షిణ నియోజకవర్గానికి నూతన నాయకత్వం రావడం చాలా సంతోషంగా ఉందని, అందరి నాయకులు మాదిరి గొప్పలు చెప్పుకుంటూ సుఖాల చూసిన వ్యక్తి కాదు అని కష్టనష్టాలు దాడి వచ్చిన మనిషి వంశీకృష్ణ శ్రీనివాస్ అని కొనియాడారు. మన దక్షిణ నియోజకవర్గం రూపురేఖలు మారబోతుంది అని పార్టీకి కష్టపడిన నాయకులకు కార్యకర్తలకు అందరికీ బాసటగా నిలిచే మన వంశీ అని మనమంతా ఎల్లప్పుడూ తోడుగా వుండాలని హితవు పలికారు. అనంతరం గజమాలతో మోమెంటోతో సత్కరించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూముందుగా ఇంతటి గొప్ప కార్యక్రమం చేపట్టిన మన్యాల శ్రీనివాస్‌కి కృతజ్ఞతలు తెలిపారు. ఎవరికి ఏ కష్టం వచ్చిన నేను వున్నాను అని దక్షిణ నియోజకవర్గంని అభివృద్ధి చేసి చూపిస్తా అని అన్నారు.

## మహోన్నత నాయకుడు వైఎస్సార్

7వ పేజీ తరువాయి..

ఆధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం రాక్షస పాలన కొనసాగిస్తోందని వైసీపీ కార్యకర్తలు నాయకులు ఆస్తుల ధ్వంసానికి పాల్పడుతున్నారని సుబ్బారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో పలుచోట్ల రాజశేఖర్‌రెడ్డి విగ్రహాలను తగలబెడుతున్నారని ఇది పూర్తిగా అప్రజాస్వామిక చర్యని ఆయన అన్నారు గుంటూరు జిల్లా వేమూరులో రాజశేఖర్‌రెడ్డి విగ్రహాన్ని కూటమి నాయకులు తొలగిస్తే వైసీపీ కారయకర్తలు నాయకులు కేవలం 24గంటల్లో ఆ విగ్రహాన్ని తిరిగి ప్రతిష్టించారని వీరిస్ఫూర్తితో రాష్ట్రంలోని వైసీపీ కార్యకర్తలు కూటమి నేతలకు ఎదురు నిలబడి పోరాడాలని పిలుపునిచ్చారు. మాజీ మంత్రి అమర్నాధ్ మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత డా. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి వేడుకలను ప్రపంచవ్యాప్తంగా నిర్వహిస్తున్నారని పలుచోట్ల సేవా కార్యక్రమాలు కూడా చేపట్టారని చెప్పారు. రాజశేఖర్‌రెడ్డి సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలతో ఉమ్మడి తెలుగు రాష్ట్ర ప్రజలలో చెరుగని ముద్ర వేసుకున్నారని రాజశేఖర్‌రెడ్డి జయంతి రోజును రైతు దినోత్సవంగా రాష్ట్రంలో జరుపుకోవడం గొప్ప విషయం అని అన్నారు. గడిచిన ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పును శిరసావహిస్తామని వైయస్ రాజశేఖర్‌రెడ్డి ఆశయాలకు కొనసాగిస్తూ ఆయన ఇచ్చిన స్ఫూర్తితో ప్రజల పక్షాన నిలబడి పోరాడుతామని అమర్నాధ్ స్పష్టం చేశారు. ఎన్నికల్లో గెలుపోటములు సహజమని వచ్చే ఎన్నికల్లో మళ్లీ వైసీపీ అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఎంపీ గొల్ల బాబురావు మాట్లాడుతూ రాజశేఖర్‌రెడ్డి అణగారిన వర్గాల అభ్యుదయానికి కృషి చేశారని అన్నారు. విద ఆరోగ్య ప్రదాతగా రాజశేఖర్‌రెడ్డి ప్రజలలో చిరస్థాయిగా నిలిచిపోయారని అన్నారు.నగర మేయర్ గొలగాని హరివెంకటకుమారి మాట్లాడుతూ ప్రజలకు సంక్షేమానికి పరిచయం చేసినవ్యక్తి రాజశేఖర్‌రెడ్డి అని అన్నారు. జగన్మోహన్‌రెడ్డిని మరల ముఖ్యమంత్రిని చేసుకోవలసిన బాధ్యత పార్టీ శ్రేణులపై ఉందని ఆమె అన్నారు. పార్టీ శ్రేణులు మనో నిబ్బరంతో పనిచేస్తూ ప్రజలకు చేరువుగా ఉండాలని పిలుపునిచ్చారు. రాజశేఖర్‌రెడ్డి జయంతిని పురస్కరించుకుని నాయకులు ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు. ఈ కార ్యక్రమంలో శాసనమండలి సభ్యులు రవీంద్రబాబు వరుదు కళ్యాణి, రాష్ట్ర మాజీ మంత్రి పసుపులేటి బాలరాజు, డిప్యూటీ కోఆర్డినేటర్ తిప్పల నాగిరెడ్డి సమన్వయకర్త కే కే రాజు, వాసుపల్లి గణేష్‌కుమార్ మాజీ శాసనసభ్యులు చింతలపూడి వెంకటరమయ్య రాష్ట్ర పార్టీ కమిటీ సభ్యులు మండల క్లస్టర్ పార్టీ కమిటీలు అనుబంధ విభాగల కమిటీ లు సభ్యులు సర్పంచ్లు సచివాలయం కన్వీనర్లు గృహసారధులకు పార్టీ సీనియర్ నాయకులు పార్టీ మహిళా నాయకులు వార్డు మండలం వివిధ అనుబంధ విభాగాల అధ్యక్షులు కార ్యవర్గం సభ్యులు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం కూడదు..

అనకాపల్లి, జూలై 9, ప్రభాతవార్త

ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం కూడదని జిల్లా కలెక్టర్ కె.విజయకృష్ణన్ అన్నారు. సోమ వారం స్థానిక కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ కె.విజయకృష్ణన్ అధ్యక్షతన జరిగినప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను విన్నవిం చుకున్నారు. 303 అర్జీలు నమోదు కాగా, వినతి పత్రాల ద్వారా అర్జీదారులు తమ సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను నిశితంగా పరిశీలించి గడువులోగా పరిష్కరించాలని అర్జీలు పునరావృతం కాకుండా అధికా రులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పెండింగ్‌లో ఉన్న అర్జీలను తక్షణమే పరిష్కరించాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి అధికారులు సకాలంలో హాజరు కావాలన్నారు. అధికా రులు నిర్లిప్తత ప్రదర్శిస్తే కుదరదన్నారు. చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు. ఇన్చార్జి డిఆర్ఓ కె.శ్రీనివాస్ స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ ఎస్‌వీఎస్ సుబ్బలక్ష్మీ, డిప్యూటీ కలెక్టర్ రమామణి జిల్లా అదికారులు పాల్గొన్నారు.

## 86వ వార్డులో వైఎస్సార్ జయంతి కార్యక్రమాలు

విశాఖపట్నం, జూలై 8, ప్రభాతవార్త

దివంగత మాజీ ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి 75వ జయంతి సందర్భంగా గాజువాక నియోజకవర్గం కుర్మానపాలెం 86వ వార్డులో ఉన్న వైఎస్సార్ విగ్రహంనికి పూలమాల వేసి నివాళులర్పించిన విశాఖ జిల్లా ఉపాధ్యక్షులు దామా సుబ్బారావు ఈకార్యక్రమంలో దామా సుబ్బారావు మాట్లాడుతూ ఆరోగ్య 108అంబులెన్స్ వ్యవసాయానికి ఉచిత విద్యుత్ ఫీజు రీయింబర్స్మెంట్ జలయజ్ఞం మహిళా సంఘా లకు పావలా వడ్డీ, ఇలా వైఎస్ రాజశేఖర్‌రెడ్డి పేరు చెబితే గుర్తొచ్చే పథకాలు ఎన్నో ప్రజల గుండెల్లో చెదరని జ్ఞాపకంగా నిలిచిపోయిన డాక్టర వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 75వ జయంతి సందర్భంగా నివాళులు అర్పించారు. వార్డు అధ్యక్షులు వెలుగుల పరశురాముడు జిల్లా కార్యదర్శి చేగొండి శ్రీనివాసరావు, జెసిఎస్ మండల కన్వీనర్ వాడపల్లి రామచంద్రరాజు, సోషల్ మీడియా కన్వీనర్ శ్రీనివాస్‌పట్నాయక్ వార్డు మహిళా అధ్యక్షురాలు నిర్మలమ్మ, మాజీ శ్రీనివాసరావు భూపతిరాజు శ్రీనివాసరాజు కన్వీనర్లు బాలకృష్ణ పత్రిపాటి శ్రీనివాసరావు చంద్రిక దేవా, నరేంద్ర ప్రసాద్ రెడ్డి, నాగరాజు, అల్లావుద్దీన్ నజీమ్, ఉమా, ఇందిర, షరోన్ మూర్తి వైఎస్సార్‌సీపీ నాయకులు అభిమానులు మహిళలు పాల్గొన్నారు.

## జిల్లా ఎస్పీ కార్యాలయానికి 36 ఫిర్యాదులు

### సత్వర న్యాయం అందించాలి : జిల్లా ఎస్పీ మురళీకృష్ణ

అనకాపల్లి, జూలై 8, ప్రభాతవార్త

ప్రజా సమస్యలను చట్టపరిధిలో సత్వరమే పరిష్కరించవలసినదిగా సంబంధిత పోలీసు అధికారులతో మాట్లాడి సత్వర న్యాయం చేయవలసిందిగా జిల్లా ఎస్పీ కెవి మురళీకృష్ణ ఆదేశాలు జారీ చేశారు. జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చిన 36ఫిర్యాదులలో ఆస్తి తగాదాలు కుటుంబ కలహాలు చీటింగ్ తదితర ఫిర్యాదులు అందాయని అన్నారు. ప్రతీ సోమవారం నిర్వహించే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో భాగంగా నేరుగా ఫిర్యాదుదారుల నుండి అర్జీలను స్వీకరించి ముఖాముఖి మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకొని వారి సమస్యలను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నామని అన్నారు. ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి బాధితులకు న్యాయం చేస్తామని సమస్యలను త్వరగతిన పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో దిశ డిఎస్పీ ఎం.ఉపేంద్రబాబు ఎస్పై దివ్య పాల్గొన్నారు.

## మంచినీటి పథకం అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పనుల నిమిత్తం..

యలమంచిలి, జూలై 8, ప్రభాతవార్త

యలమంచిలి మున్సిపల్ పరిధిలో గల మంచినీటి పథకం అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పనుల నిమిత్తం ఐదు జిల్లా పరిధిలో గల సూపరింటెండెంట్ ఇంజనీర్ కార్యాలయం విశాఖపట్నం నుండు ఎలమంచిలి మున్సిపల్ అధికారులతో కలిసి శాసన సభ్యులు సుందరపు విజయకుమార్ సుడిగాలి పర్యటన ప్రస్తుత భవిష్యత్తు అవసరాల నిమిత్తం ఈ పథకాల అవసర నిమిత్తం ఉన్నతాధికారులతో చర్చించి పథకాలను అవసరమైన వందల కోట్ల రూపాయలను అందిన విలువలు కట్టి త్వరితగతిన పనులు ప్రారంభమయ్యే విధంగా అధికారులతో ముఖ్యమంత్రి ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ మున్సిపల్ మంత్రి, మంజూరు చేయించే విధంగా ఏర్పాటు చేస్తున్నారు. ఈకార్యక్రమానికి ముందు ఐదు జిల్లా సూపరింటెండెంట్ ఇంజనీర్ కార్యాలయం ప్రాంగణంలో నూతనంగా ఏర్పాటు చేసిన మొక్కగుండం విశ్వేశ్వరాయ విగ్రహాన్ని ఎలమంచిలి శాసనసభ్యులు సుందరపు విజయకుమార్ చేతుల మీదుగా ప్రారంభించి ఈ సమావేశంలో గజపతిరావు, ఎస్ఈ రాయలబాబు, ఈఈ, కమిషనర్ ప్రభాకర్, వీరయ్య డిఇ, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక రీచ్‌కు పరిశీలించిన ఎంపీ సీఎం రమేష్

అనకాపల్లి, జూలై 8, ప్రభాతవార్త

సార్వత్రిక ఎన్నికల్లో సీఎం చంద్రబాబునాయుడు ప్రజలకు ఉచిత ఇసుక సరఫరా చేస్తానన్న హామీ మంగళవారం నుంచి అమలవుతున్న సందర్భంగా నక్కపల్లి ప్రాంతంలో ఉన్న ఇసుక రీచ్‌ను అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు సీఎం రమేష్ సోమవారం పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గత జగన్ మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఇసుకతో వ్యాపారం చేసిందని విమర్శించారు. సామాన్యుమానవులకి ఇసుకను అందని ద్రాక్షలా చేసి. గత నాయకులు కోట్లాది రూపాయలు సంపాదించారని ఆరోపించారు. కాని కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఎన్నికలలో ఇచ్చిన హామీ ప్రకారం మంగళవారం నుంచి ప్రజలకు ఇసుకను ఉచితంగా సరఫరా చేసే కార్యక్రమాన్ని చేపట్టడం శుభపరిణామమని అన్నారు. తమ ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం అని దానికి ఉచిత ఇసుక సరఫరాయే ఉదాహరణ అని రమేష్ పేర్కొ న్నారు. జిల్లాలో నూతన ఇసుక విధానం అమల్లోకి రానుందని సీఎం రమేష్ చెప్పారు. స్టాక్ పాయింట్ల వద్దనిల్వ ఉంచిన ఇసుకను అందజా చేసే రెవెన్యూ అధికారులను ఆదేశించారు. ఆధార్ కార్డు అను సంధానంగా రోజుకి ఒకరికి 20మెట్రిక్ టన్నుల ఇసుకను ఇస్తారన్నారు. ఎవరు ముందుగా వస్తే వారికి ముందుగా కేటాయించే పద్ధతిలో ఇసుక సరఫరా చేస్తామన్నారు కనుక ఈ మంచి అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ పివివిఎన్ మాధవ్, సురేంద్ర మోహన్, పరుచూరి భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

## గీతంలో అరకు కాఫీ రుచులు

విశాఖపట్నం, జూలై 8, ప్రభాతవార్త

ప్రపంచం మెచ్చిన ఇటీవల దేశ ప్రధాని ప్రశంసలు అందుకున్న అరకు కాఫీ రుచులు ఇకపై గీతం సందర్శించే తల్లిదండ్రులకు ప్రముఖులకు అందుబాటులో రానున్నాది. గిరిజన సహాకర సంస్థ మార్గదర్శకంలో అరకు కాఫీ విక్రయ కేంద్రానిన గీతం అద్యక్షుడు విశాఖ పార్లమెంట్ సభ్యుడు ఎమ్ శ్రీభరత్ సోమవారం ప్రారంభించారు. అంతర్జాతీయంగా గుర్తింపు పొందిన అరకు కాఫీ గీతంలో కాలు మోపడం ఆనందం కలిగించిందన్నారు. ఎరువలు ఉపయోగించకుండా అఊలఇ జిల్లాలో ఆర్గనిక్ కాఫీని సాగుచేస్తున్న గిరిజనులు ఆంధ్రప్రదేశ్‌కు విశ్వవ్యాప్తం గుర్తింపు తెచ్చారని ప్రశంసించారు. అరకు కాఫీ ప్రధాన్యతను నరేంద్రమోదీ ఈ మధ్యనే మనకి బాత్‌లో చెప్పడంతో పాటుగా ప్రతి ఒక్కరు ఒకసారి రుచి చూడాలని చెప్పడం అందకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయడు సహితం మోధీతో కలిసి అరకు కాఫీ తాగేందుకు సిద్ధమంటూ చెప్పారని గుర్తు చేశారు. టీడీపీ ప్రభుత్వ హాయాంలో ఈ కాఫినీ జీసీసీలో ప్రమోట్ చేశామన్నారు. గీతం యూనివర్సిటీలో సత్తైం దీనిని ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. వీటితో పాటుగా జీసీసీ సహ్ ఉత్పత్తులు కూడా అందుబాటులో ఉంచడాన్ని అభినందించారు. కార్యక్రమంలో జిసిసి మేనేజింగ్ డైరెక్టర్ జి.సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక దొంగలపై చర్యలేవి?

అనకాపల్లి, జూలై 8, ప్రభాతవార్త

నర్సీపట్నంలో ఇప్పుడు ఇసుక దొంగల వ్యవహారం హాట్ టాపిక్‌గా మారింది. సుమారు 65 వేల టన్నుల ఇసుక మాయమైతే భూగర్భ గనుల శాఖ అధికారులు ఏంచేస్తున్నారంటు కూటమి నాయకుల తోపాటు ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నర్సీపట్నం గబ్బాడ ఇసుక డిపోలో జనవరి నెలలో సుమారు లక్ష టన్నులకు పైగా ఇసుక ఉండేదని తెలుస్తుంది. ఇపుడు చూస్తే 35 నుంచి 40 వేల టన్నుల ఇసుక మాత్రమే కనిపిస్తుంది. ఈ ఆరునెలల కాలంలో ఆశించిన స్థాయిలో ఇసుక అమ్మకాలు కూడా లేవని అంటున్నారు. మరి కోట్లాదిరూపాయల ఇసుకను ఎవరు అక్రమంగా తరలించుకు పోయారు? ఇప్పటి వరకు ఈ డిపో వైసిపి నాయకుల కనుసన్నల్లో ఉండేది.ప్రభుత్వం మారినా ఈ డిపోను వాళ్ళింకా స్వాధీనంచేసుకోలేదు. ఉన్నతాధికారుల పర్యవేక్షణలో సచివాలయ సిబ్బంది డిపో వ్యవహారాలు చూస్తున్నారు. ఇపుడు ఇసుకమాయం అయిందన్నది వాస్తవం. ఎవరు దొంగిలించారు. వైసిపి నాయకులు మాకు సంబంధం లేదు, అధికారులే ఈలెక్కలు తేల్చాలంటున్నారు. కూటమి నాయకులే ప్రభుత్వం మారాక ఇసుకను మాయం చేసి కోట్లాది రూపాయలు నొక్కేసారని ఆరోపణలు చేస్తుండడం విశేషం. వైసిపి నాయకులు ఇసుకను మాయం చేసి ఈ కుంభకోణం తమపైకి రాకుండా కూటమి నాయకులు, అధికారులపై నెట్టివేసే ప్రయత్నం చేస్తున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇంతకాలం అధికారం వెలగబెట్టి, డిపోను గుప్పెట్లో పెటుటకున్న ఎమ్మెల్యే గణేష్ ఇసుక ఏమైపోయిందని అమాయకంగా ప్రశ్నించడం హాస్యాస్పదంగా ఉందని దేశం నాయకులు విమర్శిస్తున్నారు. గత మూడు రోజులుగా నర్ీ ్సపట్నం ఉన్నతాధికారులతోపాటు మైన్స్ అధికారులు కూడా డిపోను పరిశీలించి ఇసుక నిల్వలు తేల్చారు. డిపోలో రికార్డులకు, ఇసుక నిల్వలకు భారీ తేడా ఉన్నట్టు విశ్వసనీయ సమాచారం. 8వ తేదీ నుంచి ఉచిత ఇసుక విధానం అమలులోకి వస్తున్న తరుణంలో అధికారులు ఎందుకు మీనమేషాలు లెక్కిస్తున్నారు? ఈపాటికే విచారణ పూర్తిచేసి ఇసుక దొంగలపై ఎఫ్ఐఆర్ నమోదు చేయాల్సి ఉండగా, ఎందుకు ఆ పనిచేయలేదు? అసలు ఇసుక అమ్మకాలు ఏమేరకు జరిగాయి?మిగులు ఇసుక ఏమైపోయింది? ప్రజలకు చౌకగా అందించాల్సి న ఇసుకను అక్రమార్గంలో తరలించి కోట్లాది రూపాయల స్కాం జరిగితే జిల్లా అధికార యంత్రాంగం ఏంచేస్తుంది? ఇసుక మాఫియా గుట్టురట్టు చేయాలని, దొంగలను కఠినంగా శిక్షించాలని నర్సీపట్నం ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

## జివిఎంసీ ప్రజా సమస్యల పరిష్కార వేదికలో 102 వినతులు

విశాఖపట్నం, జూలై 8, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక కు 102 వినతులు వచ్చాయని అదనపు కమిషనర్ కెఎస్ విశ్వనాధన్ పేర్కొన్నారు. సోమవారం ఆయన జివిఎంసీ ప్రధాన కార్యాలయంలోని పాత సమావేశ మందిరంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో ఆయన ప్రజల నుంచి అర్జీలను, ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆదనపు కమీషనర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి జీవీఎంసీకి సంబందించి 102అర్జీలు స్వీకరించడం జరిగిందని తెలి పారు. అందులో ముఖ్యంగా 2వ జోన్‌కు 12, 3వ జోన్‌కు, 28, 4వ జోన్‌కు 8, 5వ జోన్ కు 19, 6వ జోన్‌కు 14, 8వ జోన్‌కు 06, జివిఎంసీ ప్రధాన కార్యాలయానికి 15ఫిర్యాదులు అందాయిని తెలిపారు. అలాగే జివిఎంసీ పరిపాలన విభాగానిఇ 1, రెవెన్యూ విభాగంనకు 10, ప్రజారోగ్య విభాగ మునకు 5, పట్టణ ప్రణాళిక విభాగమునకు 17, ఉద్యానవనం విభాగానికి 4, యుసిడి విభాగానికి 8, కలిపి మొత్తంగా 102 ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు. ఈఫిర్యాదులకు సంబంధించిన విభాగా ధిపతులు ప్రజలు పెట్టుకున్న అర్జీలను, ఫిర్యాదులనున నిర్ణీత సమయంలో పరిష్కారించాలని జీవీఎంసీ కమిషనరు అధికారులను ఆదేశించారు. ఈకార్యక్రమంలో అదనపు కమిషనర్లు డా.వై.శ్రీనివాసరావు, డా.వి.సన్యాసిరావు, ప్రధాన ఇంజనీర్‌రవి కృష్ణరాజు చీఫ్ సిటీ ప్లానరు బి సురేష్‌కుమార్, ప్రధాన వైద్యాదికారి డా.నరేష్ కుమార్, డిసి (రెవెన్యూ) శ్రీనివాసరావు కార్యదర్శి పి.నల్లన్నయ్య, అసిస్టెంట్ ఎగ్జామినర్ ఆప్ అకౌంట్స్ అధినారాయణ ఎఫ్ఎ ఎఓ మల్లికాంబ, అందరు పర్యవేక్షక ఇంజీనర్లు డిపిఓ చంద్రిక సివిఓ డా.న్ కిషోర్ రీజినల్ ఫైడర్ ఆఫీసర్ స్పోర్ట్స్ డైరెక్టర్ రాజు, బయోలజిస్ట్ సాంబమూర్తి యుసిడి రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విశాఖ సిటీ పోలీస్ ప్రజా సమస్యల..

విశాఖక్రైమ్, ప్రభాతవార్త

విశాఖ నగర పోలీస్ ప్రజా సమస్య పరిష్కార వేదిక కు 90ఫిర్యాదులు వచ్చాయి సోమవారం పోలీస్ కాన్ఫరెన్స్ హాల్లో సీపీ శంఖబ్రత బాగ్చి ఆదేశాల మేరకు ప్రా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. జాయింట్ కమిషనర్ కెజఫక్కిరప్ప నగర సబ్ డివిజన్ ఏసీపిలు పోలీసు స్టేషన్ ఇన్స్పెక్టర్‌లు ఎస్ఐలు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఈ కార్యక్రమంలో పాల్గొని ఫిర్యాదులు స్వీకరిం చారు. పోలీసు ఉన్నతాధికారులు ఫిర్యాదులను పరిశీలించి సంబంధిత పోలీసు అధికారులతో తక్షణమే వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడి సమస్యకు సంబందించి చట్టపరంగా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వచ్చిన ఫిర్యాదలలో కుటుంబ కలహాలు భూ వివాదాలు భార్య భర్తల గొడవలు మోసానికి సంబంధించినవి, సివిల్ కేసుల విషయం సంబంధించిన ఫిర్యాదులు ఉన్నాయి.

## వైజాగ్ వారియర్స్‌పై ..

విశాఖపట్నం,జూలై 8 ప్రభాతవార్త

శ్రీ వరాహ లక్ష్మినరసింహ స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో ఈ నెల 20వ తేదీన నిర్వహించే సింహాచలం గరి ప్రదక్షిణ ఏర్పాట్లు పక్కాగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిత ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని గిరి ప్రదక్షణలో పాల్గొనే భక్తులకు ఎటువంటి అసౌకర్యం తలెత్త కుండా చూడాలని సూచించారు. కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో భక్తుల గరి ప్రదక్షిణ ఏర్పాట్లుపై సమన్వయ అధికారులతో సోమవారం కలెక్టర్ సమీక్షిం చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 20 తెల్లవారు జాము నుంచి 21 సాయంత్రం వరకు కొండదిగువ తొలిపావంచా వద్ద భక్తులను ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరణకు పోలీసు బందోబస్తు పోలీస్ శిబిరాలు, పబ్లిక్ అడ్రస్ సిస్టమ్ ఏర్పాటు చేయాలని పోలీసు అధికారులను ఆదేశించారు. క్యూలైన్లు రద్దీ ప్రదేశాలు వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు, తోపులాటలు లేకుండా గట్టి బందోస్తులను ఏర్పాటు చేయాలని పోలీస్ అధికారులుకు సూచిం చారు. లక్షల సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున తాగునీరు,మరుగుదోడ్లు, పారిశుద్ధ్యంతోపాటు రద్దీ ప్రదేశాల్లో లైటింగ్ ఏర్పాట్లు చేయాలని జీవీఎంసీ అధికారులను ఆదేశించారు. ఆలయ ఈఓ సూచనల మేరకు అవసరమైన అంబులెన్సులు, వైద్య శిబిరాలు ఏర్పాటుచేయలని అలాగే ఓఆర్ఎస్ ప్యాకెట్లు మందుల తోపాటు ఒక వైద్యుడు, ఏఎన్ఎంలేదా ఆశా వర్కర్లను శిబిరాల వద్ద ఉంచాలని వైద్యాధికారులను కలెక్టర్ ఆదే శించారు. భక్తులు ప్రదక్షణ చేసి ప్రాంతాలతో పాటు రద్దీ ప్రాంతాల్లో నిరంతరాయంగా విద్యుత్ కొనసాగాలని అవసరమైన జనరేటర్లను సిద్ధం చేసుకోవాలని ఈసీడిసిఎల్ అధికారులను ఆదేశించారు. అప్పుఘర్ వద్ద అధిక సంఖ్యలో భక్తులు స్నానాలు చేయుసమయంలో ఏవిధమైన నీటి ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు మైక్ ద్వారా జాగ్రత్తలు చెప్పాలని గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచాలని మత్స్య శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. మద్యం సేవించే వారితోఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు ముందు జాగ్రత్త చర్యగా 20,21 వ తేదీల్లో మద ం షాపులను మూయించాలని ఎక్స్ యిజ్ డిఆపార్మెంట్ అదేశించారు. భక్తుల సౌకర్యార్థం అవసరమైన బస్సులను నడపాలని ఆర్‌టిసి అధికారులను కోరారు. స్వామి వారి కొండపై అగ్నిమాపక యంత్రం తోపాటు అదనపు సిబ్బందిని అందుబాటులో ఉంచాలని తెలిపారు. గిరి ప్రదర్శన కార్యక్రమంలో అందుబాటులో ఉన్న మరుగుదోడ్ల వినియోగించుటకు ఈఓ చేసిన ప్రతిపాదనను పరిశీలించి తెలియజేయాలని కలెక్టర్ ఈఓను సూచించారు. సమాచార శాఖ పోలీసుశాఖ సిబ్బంది కమాండ్ కంట్రోల్ వద్ద ఉండాలని ఆర్‌డిఓ పర్యవేక్షణ చేస్తారని చెప్పారు. అధికారులు అందరూ ఇంటి కార్యక్రమం లా భావించి సమన్వయంతో పనిచేసి విజయవంతం కావాలని ఆకాంక్షించారు. ఈ సమావేశంలో జాయింట్ పోలీసు కమిషనర్ ఫక్కిరప్ప, జీవిఎంసీ అదనపు కమిషనర్ కె.ఎస్.విశ్వనాథన్, జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్, సింహాచలం దేవస్థానం ఆలయ ఈవో ఎస్.శ్రీనివాసమూర్తి, జిల్లా రెవెన్యూ అధికారి కె.మోహన్‌కుమార్, ఆర్,డిఓలు డిహుస్సే న్‌సాహేబ్, ఎస్ భాస్కర్‌రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.పి.జగదీశ్వర రావు, ఈసీడీసిఎల్ ఎస్.ఈ మహేం ద్రనాథ్, డిఐపిఆర్‌వో ఎస్.వి.రమణ, ఇతర జీవిఎంసీ, పోలీసు, జిల్లా అధికారులు, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వైకాపా పాలనలో ఐటి కంపెనీలు కుదేల్

7వ పేజీ తరువాయి..

ఏరియాలో ఎన్నో కంపెనీలు పెట్టే అవకాశం ఉన్నా వైకాపా పాలనలో ప్రోత్సా హకాలు లేక ఏ కంపెనీ ముందుకు రాలేదు. ఐటి రంగం వైకాపా పాలనలో కుదేలవ్వడంతో రాష్ట్రంలో ఐటి అభివృద్ధి లేక ఒడిస్సాకు కంపెనీలు వెళ్ళిపోయాయి.కంపెనీలు ఏదైతే ముందుకు వస్తే ప్రజలకు, పెట్టుబడిదారులకు నమ్మకం కలిగే విధంగా ప్రభుత్వం ఉండాలి. కాని వైకాపా అలా చేయకపోవడంతో కంపెనీలు రావడానికి సహకారం అందించలేదు.ఏవైతే కంపెనీలు ఎస్టాబ్లిస్ అయి ఉన్నాయో వాటికైనా సహకారం అందించాల్సి ఉంది.ఐటి హిల్స్ పై ఉన్న వనరులను ఉపయోగించుకుంటే యువతకు బంగారు భవిష్యత్ ఉండవచ్చన్నారు. హిల్ నెంబర్ 3లో 23 ఎకరాలున్నాయి.వాటిని పిపిపి మోడ్‌లో ఉపయోగించుకుంటే కంపెనీలు స్థాపించి ఉద్యోగులతో ఇక్కడ కార్యకలాపాలు సాగించవచ్చు. కొత్త ఐటి పాలసీ తీసుకువచ్చి ఇక్కడ కంపెనీలు ఏర్పాటు చేయవచ్చని ఇక్కడి పారిశ్రామికవేత్తలు సూచిస్తున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు, ఐటి మంత్రి నారాలోకేష్‌లు కొత్త ఐటి పాలసీ తెచ్చి ఇక్కడ కార్యకలాపాలను సాగించవచ్చని కొంత మంది నిపుణులు అభిప్రాయం వ్యక్తంచేస్తున్నారు.

## గిరి ప్రదక్షిణ ఏర్పాట్లు పక్కాగా ఉండాలి

విశాఖపట్నం,జూలై 8 ప్రభాతవార్త

శ్రీ వరాహ లక్ష్మినరసింహ స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో ఈ నెల 20న నిర్వహించే సింహాచలం గరి ప్రదక్షిణ ఏర్పాట్లు పక్కాగా ఉండాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిత ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని గిరి ప్రదక్షణలో పాల్గొనే భక్తులకు ఎటువంటి అసౌకర్యం తలెత్త కుండా చూడాలని సూచించారు. కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరం లో భక్తుల గరి ప్రదక్షిణ ఏర్పాట్లుపై సమన్వయ అధికారులతో సోమవారం కలెక్టర్ సమీక్షిం చారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 20 తెల్లవారు జాము నుంచి 21 సాయంత్రం వరకు కొండదిగువ తొలిపావంచా వద్ద భక్తులను ట్రాఫిక్ ను క్రమబద్ధీకరణకు పోలీసు బందోబస్తు పోలీస్ శిబిరాలు, పబ్లిక్ అడ్రస్ సిస్టమ్ ఏర్పాటుచేయాలని పోలీసు అధికారులను ఆదేశించారు. క్యూలైన్లు రద్దీ ప్రదేశాలు వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు, తోపులాటలు లేకుండా గట్టి బందోస్తులను ఏర్పాటు చేయాలని పోలీస్ అధికారులుకు సూచించారు. లక్షల సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున తాగునీరు,మరుగుదోడ్లు, పారిశుధ్యంతోపాటు రద్దీ ప్రదేశాల్లో లైటింగ్ ఏర్పాట్లు చేయాలని జీవీఎంసీ అధికారులను ఆదేశించారు. ఆలయ ఈఓ సూచనల మేరకు అవసరమైన అంబులెన్సులు, వైద్య శిబిరాలు ఏర్పాటుచేయలని అలాగే ఓఆర్ఎస్ ప్యాకెట్లు మందులతోపాటు ఒక వైద్యుడు, ఏఎన్ఎంలేదా ఆశా వర్కర్లను శిబిరాల వద్ద ఉంచాలని వైద్యాధికారులను కలెక్టర్ ఆదేశించారు. భక్తులు ప్రదక్షణ చేసి ప్రాంతాలతో పాటు రద్దీ ప్రాంతాల్లో నిరంతరాయంగా విద్యుత్ కొనసాగాలని అవసరమైన జనరేటర్లను సిద్ధం చేసుకోవాలని ఈసీడిసిఎల్ అధికారులను ఆదేశించారు. అప్పుఘర్ వద్ద అధిక సంఖ్యలో భక్తులు స్నానాలు చేయుసమయంలో ఏవిధమైన నీటి ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు మైక్ ద్వారా జాగ్రత్తలు చెప్పాలని గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచాలని మత్స్య శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. మద్యం సేవించే వారితోఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉండేందుకు ముందు జాగ్రత్త చర్యగా 20,21 వ తేదీల్లో మద్యం షాపులను మూయించాలని ఎక్స్ యిజ్ డిఆపార్మెంట్ అదేశించారు. భక్తుల సౌకర్యార్థం అవసరమైన బస్సులను నడపాలని ఆర్‌టిసి అధికారు లను కోరారు. స్వామి వారి కొండపై అగ్నిమాపక యంత్రం తోపాటు అదనపు సిబ్బందిని అందుబాటు లో ఉంచాలని తెలిపారు. గిరి ప్రదర్శన కార్యక్రమంలో అందుబాటులో ఉన్న మరుగుదోడ్ల వినియోగిం చుటకు ఈఓ చేసిన ప్రతిపాదనను పరిశీలించి తెలియజేయాలని కలెక్టర్ ఈఓను సూచించారు. సమాచార శాఖ పోలీసుశాఖ సిబ్బంది కమాండ్ కంట్రోల్ వద్ద ఉండాలని ఆర్‌డిఓ పర్యవేక్షణ చేస్తారని చెప్పారు. అధికారులు అందరూ ఇంటి కార్యక్రమం లా భావించి సమన్వయంతో పనిచేసి విజయవంతం కావాలని ఆకాంక్షించారు.జాయింట్ పోలీసు కమిషనర్ ఫక్కిరప్ప, జీవిఎంసీ అదనపు కమిషనర్ కె.ఎస్. విశ్వనాథన్, జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్, సింహాచలం దేవస్థానం ఆలయ ఈవో ఎస్. శ్రీనివాసమూర్తి, జిల్లా రెవెన్యూ అధికారి కె.మోహన్‌కుమార్, ఆర్,డిఓలు డిహుస్సేన్ సాహేబ్, ఎస్ భాస్కర్‌రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.పి.జగదీశ్వరరావు, ఈసీడీసిఎల్ ఎస్.ఈ మహేంద్రనాథ్, డిఐపిఆర్‌వో ఎస్.వి.రమణ,ఇతర జీవిఎంసీ,పోలీసు,జిల్లా అధికారులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమ పథకాలను రూపొందించిన మహనీయుడు వైయస్.రాజశేఖర్‌రెడ్డి

### మాజీ ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి



రాజవొమ్మంగి, జూలై 8, ప్రభాతవార్త

ప్రజా సంక్షేమ పథకాలను రూపొందించి అమలు చేసిన మహనీయుడు స్వర్గీయ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డా.వై.యస్. రాజశేఖర్‌రెడ్డిఅని రంపచోడవరం మాజీ ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి అన్నారు. శనివారం రాజవొమ్మంగి గాంధీబొమ్మసెంటర్ వద్ద వైయస్ రాజశేఖర్‌రెడ్డి 75వ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. వైయస్ఆర్ విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే ధనలక్ష్మి, మండలపార్టీ కన్వీనర్ శింగిరెడ్డి రామకృష్ణ, యంపిపి గోము వెంకటలక్ష్మి, వైస్‌యంపిపి జుర్రా రాజేశ్వరిలు పూలమాలలను వేసి నివాళులను అర్పించారు. ఈకార్యక్రమంలో శింగిరెడ్డి రామకృష్ణ, వైసిపి జిల్లా కార్యదర్శి దాట్ల వెంకటేష్‌రాజు, యంపిపి గోము వెంకటలక్ష్మి, వైస్‌యంపిపి జుర్రా రాజేశ్వరి, మండల కోఆప్షన్ సభ్యులు అడపా కామేశ్వరరావు, సర్పంచులు కొంగర మురళీకృష్ణ, చీడి శివ, మిరియాల గణిలక్ష్మి, ఎంపిటిసి కనిగిరి గంగదుర్గ, వీరబాబు, పార్టీ నాయకులు జుర్రా జాన్‌బాబు, కనిగిరి దుర్గాప్రసాద్, నాగులపల్లి కుశరాజు, చీడిపల్లి శాంతకుమారి, చింతలపూడి వెంకటరమణ, కనిగిరి రాజబాబు, శింగిరెడ్డి రవి, మంతెన ముసలయ్య, కలవలపల్లి రాంబాబు, జి.శ్రీను భారీగా కార్యకర్తలు పాల్గొన్నారు. జెడ్డంగి ఎస్సీ కాలనీ వద్ద వైయస్ఆర్ విగ్రహానికి సర్పంచ్ కె.మురళీకృష్ణ, మండల వైసిపి కన్వీనర్ శింగిరెడ్డి రామకృష్ణ పూలమాలలను వేసారు. కార్యక్రమంలో చీడెం తమ్మారావు, దొంగర శ్రీనివాస్, శింగిరెడ్డి రవి, అడపా కామేశ్వరరావు, ముంగారి పొన్నాలు, సోమరాజు, మల్లవరపు ఏసు, దుర్గ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## జెడ్డంగిలో ఎమ్మెల్యే ప్రోత్సాహంతో కంటి వైద్యశిబిరం



రాజవొమ్మంగి, జూలై 8, ప్రభాతవార్త

రంపచోడవరం ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి, భర్త, తెలుగు యువత అద్యక్షు లు యం.విజయ్‌బాస్కర్ ఆద్వర్యంలో జడ్డంగి సచివాలయం వద్దసోమవారం మండల తెలుగు యువత అద్యక్షులు బొరంగి అనుదీప్ పర్యవేక్షణలో ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహించారు. రాజమండ్రి గౌతమీ నేత్రాలయం, జగ్గంపేట శ్రీకిరణ్ కంటి ఆసుపత్రి వారు సంయుక్తంగా 150 మందికి కంటి పరీక్షలు చేసి వారిలో 20 మందికి కంటి ఆపురేషన్‌లు, 40 మంది కళ్ళజోళ్ళు అవసరమని గుర్తించారు. డా.జయరావు, ఉమామహేశ్వరి కంటి పరీక్షలను చేసారు. ఈకార్యక్రమంలో టిడిపి నాయకులు గణజాల తాతారావు, వాశంశెట్టి గంగాధర్, చెక్కా పండుబాబు, తెడ్ల రాంబాబు, కోపూరి రత్నం, సాగిన చిన్నమ్ములు, రేలంగి శ్రీను, తోట వీరబాబు, గణజాల మల్లిఖార్జున, తెడ్ల శ్రీకాంత్, తోట వీరబాబు, కంఠపురెడ్డి శ్రీను, గణజాల బాలగంగాధర్, కాకూరి చినబాబు పాల్గొన్నారు.

## వినికిడి సమస్యలపై అవగాహన సదస్సు

జగదాంబ, జూలై 8, ప్రభాతవార్త




ప్రతి ఒక్కరు చెవికి సంబంధించిన విషయాలు ఎట్టి పరిస్థితుల్లోను నిర్లక్ష్యం చేయరాదని ఇదే విషయమై తాము అవగాహన చైతన్య సదస్సులను రోటరీక్లబ్ వైజాగ్‌కపుల్స్ (ఆర్‌సివిసి) ద్వారా అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఆర్‌సివిసి అధ్యక్షుడు శివకుమార్ తెలిపారు. సోమవారం సన్ క్యాంపస్‌లో రోటరీక్లబ్ వైజాగ్ కపుల్స్ యూత్ సర్వీసెస్, ఆర్‌సివిసి సన్ ఇంటర్నేషనల్ రోటరాక్ట్‌ద్వారా కాంక్లియర్ సంయుక్త ఆద్వర్యంలో చెవి ఇంప్లాంటులు, వినికిడి చికిత్స సమస్యలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈకార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిధిగా హాజరై మాట్లాడారు. విద్యార్థి దశ నుంచే వినికిడి సమస్యలపై అవగాహన ఏర్పరచుకోవడం ద్వారా వినికిడి సమస్యల నుంచి ఉపశమనం పొందేందుకు అవకాశం కలుగుతుందన్నారు. ఆర్‌సివిసి యూత్ సర్వీస్ డైరెక్టర్స్ ఆర్‌టిఎన్ ఆశాజాస్తి, ఆర్టీఎం కరుణ మాట్లాడుతూ ఇప్పటికే సమాజఅభివృద్ధిలో భాగంగా ప్రజలను చైతన్యపరిచే కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. మనిషికి చెవులు అత్యంత కీలకమని వాటిని నిరంతరం పర్యవేక్షించుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు. అవగాహన సదస్సులో హాజరైన విద్యార్థులకు సర్టిఫికేట్‌లు ప్రదానం చేసారు.

## జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు ధరఖాస్తులు ఆహ్వానం

పాడేరు, జూలై8, ప్రభాతవార్త:

అల్లూరిసీతారామరాజు జిల్లాలోని ప్రభుత్వ,జడ్పీ,ఎంపి,ఎయిడ్ యాజమాన్యాలలోని ప్రధమిక, ప్రాధమికోన్నత,,ఉన్నత పాఠశాలల్లో పనిచేస్తున్న అన్ని కేటగిరీలకు చెందిన ఉపాధ్యాయ,ప్రధానో పాధ్యాయులు,జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు-2024 కొరకు ఆన్‌లైన్‌లో ధరఖాస్తు చేయుటకు ఈనెల 15వ తేదీ వరకూ గడువు ఉందని అల్లూరి జిల్లా విద్యాశాఖ అధికారి పి.బ్రహ్మాజీరావు సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.అర్హులైన ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులంతా క్రింది తెలుపబడిన వెబ్‌సైట్‌లో నందుగల వెబ్‌సైట్‌లో ధరఖాస్తు చేసుకోవాలన్నారు.అర్హతల ప్రకారం జాతీయ స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ధరఖాస్తు చేసుకోవలసిందిగా జిల్లా విద్యాశాఖ అధికారి బ్రహ్మాజీరావు సూచించారు.

## ఘనంగా వైయస్సార్ జయంతి వేడుకలు



చోడవరం, జూలై 8, ప్రభాతవార్త

దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 75వ జయంతి వేడుకలు సోమవారం చోడవరంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చోడవరం కొత్తూరు జంక్షన్ మండలంలో గాంధీ గ్రామంలో జరిగిన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా వైఎస్ఆర్ అందించిన సేవలను కొనియాడారు. అలాగే పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన సేవా కార్యక్రమాల్లో భాగంగా మహిళలకు చీరలు అందజేశారు. అలాగే గోవాడ గ్రామంలో కూడా మార్కెట్ కమిటీ ఛైర్మన్ ఏడువాక సత్యారావు ఆధ్వర్యంలో వైఎస్ఆర్ జయంతి వేడుకలు నిర్వహించారు. నియోజకవర్గంలో అన్ని మండలాల్లో వైఎస్ఆర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం కేక్ కటింగ్ చేసి పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చోడవరం మండలం నాయకులు, మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అన్ని విభాగాల అధ్యక్షులు, జేసీఎస్ కన్వీనర్లు, మాజీ స్టేట్ కార్పొరేషన్ డైరెక్టర్లు, మాజీ కోఆపరేటివ్ అధ్యక్షులు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచ్ లు, సచివాలయం కన్వీనర్లు, వైఎస్ఆర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అర్హులకే ప్రభుత్వ పథకాలు అందాలి : గోపాల్ రావు డిమాండ్



భీమునిపట్నం జూలై, 08,ప్రభాతవార్త

ప్రభుత్వ పథకాలు అందజేయడంలో వైసీపీ ప్రభుత్వం చేసిన తప్పు కూటమి ప్రభుత్వం చేయకూడదని మాల మహానాడు వ్యవస్థాపకులు భాగం.గోపాలరావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన ఏర్పాటు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ...అమ్మఒడి పథకం ప్రభుత్వం పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు మాత్రమే వర్తించేలా చూడాలన్నారు. రాష్ట్రంలో సుమారు రెండు లక్షల పైగా అనర్హులకు తెల్ల రేషన్ కార్డులు ఉన్నాయని కూటమి ప్రభుత్వం వెంటనే వీటిపై ఎంక్వయిరీ చేసి కార్డు తొలగించాలని డిమాండ్ చేశారు. దీనివల్ల ఆరోగ్యశ్రీ,, చేయూత,అమ్మ ఒడి,ఇతర పథకాలన్నీ తీసుకోవడం వల్ల ప్రభుత్వ ఖజానాకు చిల్లు పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మేడ అప్పలస్వామి,మామిడి శివ,ఎడ్ల రమేష్,తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్ సేవలు చిరస్మరణీయం



అనకాపల్లి, జూలై, 08,, ప్రభాతవార్త

దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి సేవలు చిరస్మరణీయమని జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు పొలమరశెట్టి ఆదిమూర్తి అన్నారు. నాగులాపల్లిలో సోమవారం జరిగిన వైఎస్ జయంతి వేడుకలలో పాల్గొని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మునగపాక మండల కాంగ్రెస్ నాయకులు కాంద్రేగుల సంజీవ్, కాంద్రేగుల లక్ష్మణరావు, ఎల్లపు రాము తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి విద్యార్థీ తల్లి పేరుతో ఒక మొక్కను నాటి సంరక్షించాలి

### ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ - డా. కె భరత్ కుమార్ నాయక్



అరకులోయ, జూలై, 08,, ప్రభాతవార్త

విద్యార్థులు ప్రతి ఒక్కరూ తమ తల్లి పేరుతో ఒక మొక్కను నాటి దానిని సంరక్షించాలని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డా. కె భరత్ కుమార్ నాయక్ పిలుపునిచ్చారు. సోమవారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల జాతీయ సేవ పథకం, బోటనీ విభాగం ఆధ్వర్యంలో అధ్యాపకులు, విద్యార్థులతో కలిసి ఆయన మొక్కలు నాటారు. బోటనీ అధ్యాపకులు బి లచ్చన్న, ఎన్ ఎస్ ఎస్ పి ఓ లు పీ నాగబాబు, వై విజయలక్ష్మి మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ ఆదేశాల మేరకు ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో తల్లి పేరుతో మొక్క నాటే కార్యక్రమాన్ని కళాశాలలో ప్రారంభించామన్నారు. ప్రతి ఎన్ఎస్ఎస్ వాలంటీర్ దీనిలో భాగస్వాములు కావాలన్నారు. కార్యక్రమం లో ఐ క్యు ఏసి కోఆర్డినేటర్ డాక్టర్ పి కొండబాబు, అధ్యాపకులు ఎల్ఎంఎస్ గణేష్, వి కామేశ్వరరావు, ఎస్ అప్పారావు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## వైయస్సార్ జయంతి వేడుకల్లో అరకు ఎంపీ తనూజరాణి

### ఇడుపులపాయలో ఘాట్ వద్ద జగన్ కుటుంబ సభ్యులతో కలిసి నివాళులు



అరకులోయ, జూలై, 08,, ప్రభాతవార్త

వైసిపి పార్టీ అధినేత జగనన్న కుటుంబ సభ్యులతో కలిసి సోమవారం అరకు ఎంపి డాక్టర్ గుమ్మ తనూజరాని, వైసీపీ యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి చెట్టి వినయ్‌లు ఇడుపులపాయలో జరిగిన వైయస్సార్ జయంతి వేడుకలకు హాజరయ్యారు. ఇడుపులపాయలో వైయస్సార్ ఘాట్ వద్ద రాజశేఖర్‌రెడ్డి 75 వ జయంతి సందర్భంగా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జగన్ కుటుంబ సభ్యులతో పాటు అరకు ఎంపీ డాక్టర్ గుమ్మ తనూజరాణి తన భర్త వినయ్ తో కలిసి పాల్గొని నివాళు లర్పించారు. వైయస్సార్ అంటే రెండక్షరాల పేరు మాత్రమే కాదని, కోట్లాది మంది గుండె చప్పుడని, తెలుగు ప్రజలు, గిరిజన ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మకుటం లేని మహారాజు ని ఈ సందర్భంగా ఎంపి తనూజరాని అన్నారు.

## అరకులో ఆదివాసి గిరిజన మహిళా సంఘం జిల్లా శిక్షణ తరగతులు




అరకులోయ, జూలై, 08,, ప్రభాతవార్త

అరకులోయ గిరిజన సంఘం కార్యాలయంలో సోమవారం ఆదివాసి గిరిజన మహిళా సంఘం ఆధ్వర్యంలో జిల్లా శిక్షణ తరగతులు ప్రారంభమయ్యాయి. రెండు రోజుల పాటు జరగనున్న ఈ శిక్షణ తరగతు లకు అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం రాష్ట్ర సెక్రెటరీ డి రమాదేవి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. మహిళలు ఇంటా, బయట హింసకు గురవుతున్నారని. స్త్రీలు అత్యాచారాలకు గురవుతున్నారని, మహిళలకు తగిన రక్షణ లేని పరిస్థితి నెలకొని ఉందని చెప్పారు. భవిష్యత్తులో మహిళలందరినీ చైతన్యం చేసే ఐక్యంగా ముందుకు సాగడానికి గిరిజన మహిళా సంఘం సంపూర్ణంగా పనిచేస్తుందని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు టి కొసల్య, జిల్లా సెక్రెటరీ ఎస్ హైమావతి, ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యులు వి.వి.జయ, గిరిజన మహిళా సంఘం జిల్లా ఉపాధ్యక్షులు శశికళ, జిల్లా జాయింట్ సెక్రెటరీ కామాక్షి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వైయస్సార్ జయంతి వేడుకలు..





ఎలమంచిలి,జూలై, 08, ప్రభాతవార్త

ఎలమంచిలి పట్టణంలో మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 75వ జయంతి సందర్భంగా ఎలమంచిలి మునిసిపాలిటీ పరిధిలో పట్టణంలో గల బస్టాండ్ కూడలి వద్ద గల రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి మాజీ డిసిసిబి చైర్మన్ సుకుమార్ వర్మ మండల ప్రజా ప్రతినిధులు పూలమాలతో ఘనంగా నివాళులర్పించారు అనంతరం పార్టీ కార్యాలయం వద్ద వృద్ధులకు నిరుపేదలకు మహిళలకు చీరలు పంపిణీ చేసి కేక్ కట్ చేశారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ బోదుపు గోవింద్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బర్రి ఎర్రయ్య ధర మున్సిపల్ వైస్ చైర్మన్లు బెజవాడ నాగేశ్వరరావు గుప్త స్థానిక నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

## ఆదివాసీ ప్రాంత ప్రజా ఆరోగ్యంపై కలెక్టర్‌తో చర్చిస్తున్న మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్



పాడేరు, జూలై, 08, ప్రభాతవార్త

అల్లూరి సీతారామరాజు జిల్లా కేంద్రంలో జిల్లా కలెక్టర్ ను మాజీ మంత్రి టీడీపీ అరకు పార్లమెంట్ అధ్యక్షులు కిడారి శ్రావణ్ కుమార్ ఆదివాసీ ప్రాంతంలో ప్రజా ఆరోగ్య సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ తో చర్చించిన అనంతరం మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ ముంచంగిపుట్టు మండలంలోని పి హెచ్ సి లో గర్భిణీ స్త్రీలకు అల్ట్రా స్కానింగ్ ఏర్పాటు చేయాలని స్కానింగ్ లేక గర్భిణీ స్త్రీలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని అలాగే గిరిజన ప్రాంతంలో పిల్లలకు పౌష్టిక ఆహారం అందిస్తేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఆదివాసులకు నిత్యావసర సరుకులతో పాటు పౌష్టికాహారం అందించే విధంగా చర్యలు తీసుకోవాలని మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ కలెక్టర్ ను కోరారు మాజీ మంత్రి వెంట డుంబ్రిగుడ మండల అధ్యక్షులు తుడుము సుబ్బారావు,హుకుంపేట మండల అధ్యక్షులు కొర్ర తులసిరావు,బాకూరు సర్పంచ్ బాకూరు వెంకటరమణ రాజు, దారేలా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి, అండీభ సర్పంచ్ తామర్ల సత్యనారాయణ, శోభకోట సర్పంచ్ పలసీ శశి భూషణం నాయుడు,హుకుంపేట ఎంపీటీసీ కొమ్ము రమ, మాజీ సర్పంచులు నరంజి ప్రసాద్, కూడా వెంకటరావు, చటరీ వెంకటరాజు, తేడబారికి గెన్ను,శతక బొంజిబాబు,అరకు పార్లమెంట్ మహిళా ప్రధాన కార్యదర్శి సాగర సత్యవతి,అరకు పార్లమెంట్ టి ఎన్ టి యు సి ప్రధాన కార్యదర్శి మాంద్యగురు స్వామి, క్లస్టర్ ఇంచార్జి రూడి త్రినాథ్,టీడీపీ మహిళా నాయకులు ఎల్ బి కళావతి,గ్రోవితి,కిముడు మహేశ్వరీ, టీడీపీ యువ నాయకులు కర్ర అర్జి బాబు,కొర్ర శేషు,మండి కిషోర్, కిల్లో లైకోన్, బాబురావు,మోహన్ రావు,గడుతుల మాణిక్ తదితరులు పాల్గొన్నారు.

## అరకులో ఘనంగా వైయస్సార్ జయంతి వేడుకలు

### ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు



అరకులోయ, జూలై, 08,, ప్రభాతవార్త

అరకులోయ లో అరకు శాసన సభ్యులు రేగం మత్స్యలింగం ఆధ్వర్యంలో సోమవారం దివంగత నేత, మాజీ ముఖ్య మంత్రి, స్వర్గీయ డా. వైఎస్ రాజశేఖర్ రెడ్డి 75వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం ఆధ్వర్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు వైస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్టింగ్ చేశారు. అలాగే అరకు ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు పాలు, పండ్లు పంపిణీ చేశారు. అంతే కాకుండా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అరకులోయ వైసిపి మండల అధ్యక్షుడు లొక్కోయి లక్ష్మణ్ కుమార్, వైసిపి ఎస్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాంగి చిన్నారావు, అరకులోయ మార్కెట్ యార్డ్ చైర్మన్ కిల్లో రాజంమీన్ బోస్, మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు రంజపల్లి ఉషారాణి, డుంబ్రిగుడ మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు బాక ఈశ్వరి, డుంబ్రిగుడ మండల ప్రాదేశిక సభ్యులు చట్టరి జానకమ్మ, ఎంపీటీసీలు దురియా ఆనంద్, సమర్ది శత్రుఘ్న, స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ శోభా సోమేశ్వరి, సర్పంచ్ లు కొర్ర రాధిక, సుస్మిత తదితరులు పాల్గొన్నారు.

## ఇంజనీరింగ్ పనులు వేగంగా పూర్తి చేయండి : జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్



పాడేరు, జూలై, 08, ప్రభాతవార్త

జిల్లాలో జరుగుతున్న ఇంజనీరింగ్ పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్ ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో పాడేరు, రంపచోడవరం, చింతూరు డివిజన్లలోని గిరిజన సంక్షేమ శాఖ, పంచాయతీ రాజ్, పి ఐయు, రహదారులు భవనాల శాఖ ఇంజనీరింగ్ అధికారులు, వివిద శాఖలో పనులు చేస్తున్న కాంట్రాక్టర్లతో పనుల పురోగతి, పెండింగ్ బిల్లులపై సోమవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చింతూరు డివిజన్ పరిధిలోని తుఫాను ప్రభావిత ప్రాంతాలలో రోడ్లు నిర్మాణాలు వేగంగా పూర్తి చేయాలని అన్నారు. పనులు సొంతం చేసుకుని చేపట్టకపోతే కాంట్రాక్టర్ను మార్చి పేరొకరి పనులుఅప్పగిస్తామన్నారు. పెండింగ్ బిల్లు చెల్లింపుకు ప్రతిపాదనలు కాంట్రాక్టర్లకు చెల్లించ వలసిన పెండింగ్ బిల్లుల వివరాలను ప్రభుత్వం అడిగిందన్నారు. పెండింగ్ బిల్లులకు ప్రభుత్వం నిధులు విడుదల చేస్తోందన్నారు. బిల్లులు చెల్లింపులకు అవసరమైన ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపిస్తున్నామని చెప్పారు. కాంట్రాక్టర్లకు అప్పగించిన పనులు నిర్దిష్టమైన సమయానికి పూర్తి చేయాలని కాంట్రాక్టర్లకు సూచించారు. కాంట్రాక్టర్ల సమస్యలను అడిగి తెలసుకున్నారు. ఎప్పటిలోగా పనులు పూర్తి చేస్తారని కాంట్రాక్టర్లను ప్రశ్నించారు. కాంట్రాక్టర్ల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్లి పరిష్కరిస్తామని చెప్పారు. రహదారులు, ప్రాధాన్యత భవన నిర్మాణాలను త్వరగా పూర్తి చేసి అప్పగించాలని పేర్కొన్నారు. రూడకోట బర్త్ వెయిటింగ్ హాలు అసంపూర్తిగా ఉందని నిర్మాణం పూర్తి చేయడానికి నిధులు విడుదల చేయాలని పాడేరు ఐటిడిఏ పిఓకు సూచించారు. ఈ సమావేశంలో పాడేరు ఐటిడి ఏ పి ఓ వి. అభిషేక్, రంపచోడవరం పి ఓ సూరజ్ గనోరే (పర్చువల్) గాను, గిరిజన సంక్షేమ శాఖ పాడేరు ఇ. ఇ. డి. వి. ఆర్. ఎం. రాజు, అరకు ఇ ఇ కె. వేణుగోపాల్, చింతూరు ఇ ఇ మురళి, పంచాయతీ రాజ్ ఇ ఇ టి.కొండయ్య పడాల్, పి ఐయు ఇ ఇ శ్రీనివాసరావు, మూడు డివిజన్ల ఇంజనీరింగ్ అధికారులు, పలువురు కాంట్రాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## పేదవాడి గుండెచప్పుడు వైయస్



గొలుగొండ జూలై, 08, ప్రభాతవార్త

దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి పేదవాడి గుండె చప్పుడు అని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లెక్కల సత్యనారాయణ అన్నారు. సోమవారం జరిగిన వైఎస్ జయంతి వేడుకలు జోగుంపేట కూడలి, గొలుగొండ, ఏ ఎల్ పురం, నాగపురం, పాత కృష్ణా దేవి పేట, చోద్యం, కొత్త మల్లంపేట, చీడిగుమ్మల, పాకలపాడు, పుత్తడిగైరంపేట పంచాయతీలో వైఎస్ జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏ ఎల్ పురం సర్పంచ్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షురాలు సుజాత, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ చిటికెల భాస్కర్ నాయుడు, ఎంపీపీ గజ్జలమణి కుమారి, వైస్ ఎంపీపీ సుర్ల ఆదినారాయణ, మాట్లాడారు. వృద్ధులకు బట్టలు, రోగులకు పండ్లు, విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు సర్పంచ్ సుజాత అందజేశారు, కార్యక్రమంలో పందిరి సత్యనారాయణ, రఘురామచంద్రరావు, బుల్లి ప్రసాద్, కవి, పోలిరెడ్డి రాజబాబు, కసిపల్లి అప్పారావు, జువ్వల లక్ష్మి, పెదిరెడ్ల నూకరత్నం, మాకిరెడ్డి రామకృష్ణ నాయుడు, ఎంపీటీసీ లెక్కల అప్పలనాయుడు, రాజ్యాన పద్మ, పత్తి రమణ, జాగు రామకృష్ణ తో పాటు ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ 'పబ్లిక్ గ్రీవెన్స్'

### ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి.. ఎంపీడీవో



గొలుగొండ జూలై, 08, ప్రభాతవార్త

ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ" కార్యక్రమాన్ని మండల పరిషత్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించారు. " పబ్లిక్ గ్రీవెన్స్" గా పిలవబడే కార్యక్రమంలో మండలంలో ఉన్న అన్ని గ్రామ పంచాయతీల ప్రజలు తమ సమస్యలపై ఫిర్యాదులు అందించవచ్చని ఎంపీడీవో డి ఏ న్ రత్నకుమారి తెలిపారు. అన్ని శాఖల అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొని శాఖల పరమైన ఫిర్యాదులను పరిష్కరించే దిశగా ప్రతి సోమవారం ఈ కార్యక్రమం కొనసాగుతుందని అన్నారు. ఈవో పి ఆర్ డి జి రమణి ఏవో బి. సత్యనారాయణమూర్తి, రఘురాం మండల ఇంజనీరింగ్ అధికారులు సుదీషణ, అరుణ కుమారి,ఐసిడిఎస్, ఎన్ఆర్ఈజీఎస్ ఈసీ రాధిక,ఐకెపి ఏపిఎం మంగ, పంచాయితీ కార్యదర్శులు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్ జయంతి వేడుకలు



వి.ఆర్.పురం, జూలై, 08, ప్రభాతవార్త

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దివంగత మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్ రాజశేఖర్ రెడ్డి 75.వ జన్మదిన వేడుకలను సోమవారం వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా జరుపుకున్నారు. రేఖపల్లిలోని వై.ఎస్.ఆర్ విగ్రహానికి ఆ పార్టీ మండల కన్వీనర్ మాదిరెడ్డి సత్తిబాబు, వై.సి.పి సీనియర్ నాయకులు మాచర్ల గంగయ్యలు పూల మాలలవేసి నివాళి అర్పించారు. అనంతరం రేఖపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణీ స్త్రీలు, బాలింతలకు పాలు,పండ్లు, రొట్టెలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో రేఖపల్లి ఎం.పి.టి.సి బంధం విజయలక్ష్మి, చిన్నమట్టపల్లి సర్పంచ్ పిట్టా రామారావు, వైసిపి మండల నాయకులు చిక్కాల బాలు, బొడ్డు సత్యనారాయణ,రేవు బాలరాజు, మాచర్ల వెంగళరావు, చీమల కాంతారావు, ముత్యాల గౌతం, మోడెం నరేష్ తదితర నాయకులు, కార్యాకర్తలు,వై.ఎస్.ఆర్ అభిమానులు పాల్గొన్నారు.

## దర్శిని కుటుంబానికి న్యాయం చేసి , సురేష్‌ని కఠినంగా శిక్షించాలి.... ఎస్ఎఫ్ఐ, ఐద్వా



ఎలమంచిలి,జూలై, 08, ప్రభాతవార్త

ఎలమంచిలి పట్టణంలో అంబేద్కర్ విగ్రహం వద్ద రెండు రోజుల క్రితం అనకాపల్లి జిల్లా రాంబిల్లి మండలం కొప్పుగుంటపాలెం గ్రామంలో జరిగిన దర్శిని హత్యను దారుణంగా ఖండిస్తూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. సమాజంలో గంజాయి మత్తు కు అలవాటు పడి ఇలాంటి దారుణానికి దిగజారే పరిస్థితి ఉందని అన్నారు , కాబట్టి గంజాయి మత్తులకి ఇలాంటి వాటికి అన్ని అరికడితేనే ఇలాంటి సమస్యలను పరిష్కరించడానికి అవుతదని అన్నారు .. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ శ్రీను రాజేష్ కృప మణికంఠ రవి తదితరులు పాల్గొన్నారు

## మైనర్ అమ్మాయి హత్య చాలా బాధాకరం



ఎలమంచిలి,జూలై, 08, ప్రభాతవార్త

రాంబిల్లి మండలం కొప్పుగొండపాలెం గ్రామంలో జరిగిన మైనర్ అమ్మాయి హత్య చాలా బాధాకరమని వైఎస్ఆర్సిపి ఎలమంచిలి ఎంపీపీ బోదుపు గోవిందు అన్నారు. సోమవారం కొప్పు గుంట పాలెం లో హత్యకు గురైన దర్శిని కుటుంబ సభ్యులను పరామర్శించిన బోదుపు గోవిందు వారికి ధైర్యం తెలియజేశారు నిందితుడికి కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో రాంబిల్లి ఎంపీపీ శ్రీనుబాబు ,కిషోర్ రాజు ,అప్పన్న దొర, వైస్ ఎంపీపీ నర్సింగరావు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు

## కసింకోటలో ఘనంగా వైఎస్ఆర్ జయంతి వేడుకలు



కసింకోట జూలై 8 ప్రభాతవార్త:

మండలంలోని సోమవారం మాజీ ముఖ్యమంత్రి దివంగత వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు వైసీపీ నాయకులు కార్యకర్తలు ఘనంగా నివాళులర్పించారు. మండలంలోని ఏఎస్పేట, తాళ్లపాలెం, కసింకోట గ్రామాలలో నియోజవర్గ ఇన్చార్జ్ మంచాల భరత్ కుమార్ ఆధ్వర్యంలో వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం అనకాపల్లి ఎన్టీఆర్ ఆసుపత్రిలో గర్భిణీ స్త్రీలకు పండ్లు రొట్లు భరత్ కుమార్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కలగాల లక్ష్మి నాయుడు, వైసీపీ మండల అధ్యక్షుడు మాసాల కిషోర్, తాళ్లపాలెం ఎంపిటిసి లెగిసెట్టి గణేష్, పెంటకోట శ్రీను, మలసాల కుమార్ రాజా తదితరులు పాల్గొన్నారు

## డ్రగ్స్, పోక్సో కేసులలో బెయిల్‌పై విడుదలైన వారిపై నిఘా అవసరం



రాంబిల్లి (అనకాపల్లి), ప్రభాత వార్త, జూలై 8 :

డ్రగ్స్, పోక్సో కేసుల్లో బెయిల్‌పై విడుదలైన వారిపై పోలీసులు పూర్తి స్థాయిలో పర్యవేక్షణ జరపాలని రాష్ట్ర బాలల హక్కుల కమిషన్,రాష్ట్ర మహిళా కమిషన్ అభిప్రాయపడింది. సోమవారం ఈ బృందం కొప్పు గుండుపాలెంలో గ్రామంలో హత్యకు గురైన బాలిక కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ డ్రగ్స్, పోక్సో కేసుల్లో బెయిల్ పై విడుదలయ్యే అనుమానిత వ్యక్తులపై పోలీస్, ఇతర సంబంధిత అధికార యంత్రాంగం నిరంతర పర్యవేక్షణ జరపాల్సిన ఆవశ్యకత ఎంతో అవసరమని అన్నారు . వారికి పూర్తి స్థాయిలో కౌన్సిలింగ్ అందించేలా చర్యలు చేపట్టాలని అన్నారు. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ చైర్మన్ కేసలి అప్పారావు, సభ్యులు గొండు సీతారాం, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మహిళా కమిషన్ సభ్యురాలు గెడ్డం ఉమ తదితర అధికార యంత్రాంగం బాలిక కుటుంబ సభ్యులును పరామర్శించి ఓదార్చి విచారం వ్యక్తం చేశారు. జరిగిన సంఘటన పై పోలీసు అధికారులు,స్థానిక సిబ్బంది,ప్రజా ప్రతినిధులతో ఆరా తీసి విచారణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్టు అధికారి ఇందిరా దేవి, శశికళ, పర్యవేక్షక అధికారి రాణి , మిషన్ వాత్సల్య సిబ్బంది లక్ష్మి, లోవరాజు పాల్గొన్నారు.

## బాలిక కేసులో నిందితున్ని పట్టి ఇస్తే రూ.50 వేలు

అనకాపల్లి, జూలై, 08,, ప్రభాతవార్త

రాంబిల్లి మండలం, కొప్పుగుండుపాలెం గ్రామంలో మైనర్ బాలిక ను హత్య చేసి తప్పించుకు తిరుగుతున్న నిందితుని ఆచూకి పై జిల్లా పోలీసులు 50 వేల రూపాయల భారీ రివార్డ్ ను ప్రకటించారు. నిందితుడు బోడాబత్తుల సురేష్ (26) ఎత్తు 5.7 అడుగులు, చామనచాయ రంగు కలిగి ఉంటాడని తెలిపారు. నిందితుని ఆచూకి స్థానిక పోలీసులకు గానీ, 100/112 నంబర్లకు తెలియ చేయాలని, ఆచూకీ తెలిపినవారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని పోలీసులు తెలిపారు.

## టీడీపీ ప్రభుత్వంలో ప్రతీ ఒక్కరికీ ఇసుక ఉచితం

### మాజీ మంత్రి అరకు పార్లమెంట్ అధ్యక్షులు కిడారి శ్రావణ్ కుమార్



పాడేరు, జూలై, 08, ప్రభాతవార్త

టీడీపీ ప్రభుత్వంలో ప్రతీ ఒక్కరికీ ఇసుక ఉచితమని, సిఎం చంద్రబాబు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారని మాజీ మంత్రి అరకు పార్లమెంట్ అధ్యక్షులు కిడారి శ్రావణ్ కుమార్ అన్నారు. సోమవారం పాడేరు నియోజక వర్గం మాజీ మంత్రి అరకు పార్లమెంట్ అధ్యక్షులు కిడారి శ్రావణ్ కుమార్ క్యాంప్ కార్యాలయంలో విలేకర్లతో అయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి అరకు పార్లమెంట్ అధ్యక్షులు తో పాటు డుంబ్రిగుడ మండల అధ్యక్షులు తుడుము సుబ్బారావు,హుకుంపేట మండల అధ్యక్షులు కొర్ర తులసిరావు,బాకూరు సర్పంచ్ బాకూరు వెంకటరమణ రాజు, దారేలా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి, అండీభ సర్పంచ్ తామర్ల సత్యనారాయణ, శోభకోట సర్పంచ్ పలసీ శశి భూషణం నాయుడు,హుకుంపేట ఎంపీటీసీ కొమ్ము రమ, మాజీ సర్పంచులు నరంజి ప్రసాద్, కూడా వెంకటరావు, చటరీ వెంకటరాజు, తేడబారికి గెన్ను,శతక బొంజిబాబు,అరకు పార్లమెంట్ మహిళా ప్రధాన కార్యదర్శి సాగర సత్యవతి,అరకు పార్లమెంట్ టి ఎన్ టి యు సి ప్రధాన కార్యదర్శి మాంద్యగురు స్వామి, క్లస్టర్ ఇంచార్జి రూడి త్రినాథ్ పాల్గొన్నారు.

## ఉచితంగా ఆయుర్వేద మందులు



నక్కపల్లి, జూలై, 08, ప్రభాతవార్త

మండలంలోని వేంపాడు ఆయుర్వేద ఆస్పత్రిలో అన్ని రకాల వ్యాధులకు ఉచితంగా మందులు పంపిణీ ప్రస్తుతం హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్గా మార్చారు. అన్ని రకాల మందులు ఇక్కడే వున్నాయి. పిల్లల నుంచి పెద్దల వరకూ అన్ని వ్యాధులకు మందులు అందుబాటులో వున్నాయి. డాక్టర్ భినయ్ కుమార్ ఆధ్వర్యంలో రోగులకు ఉచితంగా రోగాన్ని బట్టి మందులు పంపిణీ అంతేగాకుండా ఆస్పత్రి ఆవరణంతా ఔషధ గుణాలు గల వృక్షసంపద కన్పిస్తోంది. ఇటీవల కాలంలో ఆస్పత్రికి రోగుల తాకిడి మొదలైంది. సగటున రోజుకు 25 మంది రోగులు ఆయుర్వేద వైద్యసేవలు పొందుతున్నారు. ఆహ్లాదకరమైన వాతావరణంలో రోగులకు మందులు అందజేస్తున్నారు. ఇదిలా ఉండగా ఆస్పత్రి పరిధిలో ఇద్దరు పురుష, మహిళా యోగా టీచర్లు కూడా పలువురికి యోగాసనా ల్లో శిక్షణ ఇస్తున్నారు. ముఖ్యంగా ఆయుర్వేద మందులు వాడడం వల్ల ఎటువంటి సైడ్ ఎఫెక్ట్స్ వుం డవని డాక్టర్ భినయ కుమార్ చెప్పారు.

## ఘనంగా వైఎస్ఆర్ 75వ జయంతి వేడుకలు



భీమునిపట్నం జూలై, 08,ప్రభాతవార్త

సంక్షేమ ప్రధాత వైస్సార్ కు జోహార్లు మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి 75 వ జయంతి వేడుకలు భీమునిపట్నం మండలం టి. నగరపాలెంలో సోమవారం జరిగాయి. మండల పార్టీ అధ్యక్షుడు గాడు శ్రీను ఆధ్వర్యంలో భీమిలి ఇంచార్జ్ ముత్తంశెట్టి మహేష్, దాట్ల పెదబాబు,భీమిలి ఎంపీపీ దంతులూరి వాసురాజు వైస్ ఎంపీపీ బోని బంగారునాయుడు, మాజీ ఎఎంసి చైర్మన్ యలమంచిలి సూర్యనారాయణ తదితరులు హాజరై పూలదండలు వేసి కేక్ కట్ చేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్ లు, ఎంపీటీసీ లు కాద సూర్యనారాయణ, చెల్లూరి నగేష్,మజ్జి సూరినాయుడు, మజ్జి శ్రీనివాసరావు, పొట్నూరు చంద్రశేఖర్, పల్లా సన్యాసిరావు, సమ్మిడి శ్రీను,సిరిగుడి ఈశ్వరరావు, కొయ్య శ్రీనివాసరెడ్డి, బోని సన్నిబాబు, చిల్ల హరి, సాడి జంబిరెడ్డి, దుంపల ప్రభాకర్, రవ్వ ఈశ్వరరావు, కరుబుక్త అప్పలనారాయణ, అక్కరమాని రమణ, కొల్లి కోటిరెడ్డి, పూసర్ల ఎర్రయ్య, తమ్మిన సీతారామ్, కొయ్య రమేష్, రాజగిరి రామచంద్ర రావు, మల్లేటి హరి తదితరులు పాల్గొన్నారు

## తునికాకు కట్టకు ప్రభుత్వం చెల్లించే రూ 3-70 పై తక్షణం చెల్లించాలి,

### గిరిజన సంఘం డి యఫ్ ఓ కు వినతి

చింతూరు, జూలై, 08,, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ఫారెస్ట్ అధికారులు కాంట్రాక్టర్స్ ఏజెన్సీ ప్రాంతంలో సేకరించే తునికాకును గిరిజన, గిరిజ నేత్ర ప్రజానీకం అడవులకు వెళ్లి తునికాకు ప్రభుత్వం చెల్లించే రూ.3.70 పైసనలను తక్షణమే కార్మికులకు చెల్లించాలని గిరిజన సంఘం జిల్లా నాయకులు సీసం సురేష్ డిమాండ్ చేశారు. సోమవారం చింతూరు డిఎఫ్ఓ కార్యాలయం వద్ద డివిజన్ అధికారికి డబ్బులు కార్మికులకు చెల్లించాలని వినతిపత్రం అందజేశారు. గిరిజన సంఘం జిల్లా నాయకులు సీసం సురేష్ మాట్లాడుతూ ఖల్లేదారులకు అందించడంలో ప్రభుత్వం శ్రద్ధ పెట్టలేదని కల్లాలలో కార్మికులకు లక్షల రూపాయలు పెండింగులో ఉన్నాయని అరకొరగా మాత్రమే డబ్బులు ఇచ్చి కాలయాపన చేస్తున్నారని అన్నారు, మే నెల మొదటి వారంలో తునికాకు సేకరణ జరిగితే రెండు నెలలు పూర్తయినా కార్మికులకు డబ్బులు ఇవ్వలేదని అన్నారు, 2012 నుండి పెండింగ్ బోనస్ ను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు కారం సుబ్బారావు, పాండు నారాయణ, షోడే, రాఘవయ్య కారం మనోజ్, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## మహోన్నత నాయకుడు వైయస్ రాజశేఖర్ రెడ్డి "వీసం"

### ఘనంగా వైయస్సార్ జయంతి



నక్కపల్లి, జూలై, 08, ప్రభాతవార్త

పేదల హృదయాల్లో వైఎస్ఆర్ చిరస్థాయిగా నిలిచారని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు వీసం రామకృష్ణ కొనియాడారు. రాజశేఖర్ రెడ్డి 75వ జయంతిని పురస్కరించుకుని స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ పార్టీ కార్యాలయ ఆవరణలో ఉన్న రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి సోమవారం వీసం రామకృష్ణ తోపాటు పలువురు పార్టీ పెద్దలు ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం జడ్పిటిసి గోశల కాసులమ్మ మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ పిఎసిఎస్ వేంపాడు గుడ్డి చెర్ల అధ్యక్షులు అయినంపూడి మణిరాజు పొడగట్ల పాపారావు తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో వెలగ ఈశ్వరరావు, వీసం రాజు, సురకాసులు గోవిందు , ఎల్లేటి సత్యనారాయణ, గొర్ల గోవిందు, గంట తిరుపతిరావు, తల్లా భార్గవ్, సాది రెడ్డి శ్రీను, కొలుకులూరి సురేష్ వర్మ ,నల్లల రామకృష్ణ, కరణం ఈశ్వరరావు, ముద్ద శ్రీను, దేశెట్టి గంగా నాగేశ్వరరావు, గొడుగుల బంగారాజు ,అల్లాడ కొండబాబు, చంటి రాజు ,సకురు రమణ, వెదుళ్ళ రమణ, దేవరపు సుధాకర్, కర్రి బాబ్జి, కొలనాటి నానాజీ తోపాటు పార్టీ సీనియర్ నాయకులు, పార్టీ మహిళా నాయకులు, వార్డు , మండలం వివిధ అనుబంధ విభాగాల అధ్యక్షులు , కార్యవర్గం సభ్యులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముంచంగిపుట్టు ఎంపీడీవో కార్యాలయం ప్రహరీ నిర్మాణానికి శంకుస్థాపన


### చేసిన జెడ్పీ చైర్ పర్సన్ సుభద్ర ..



ముంచంగిపుట్టు, జూలై, 08, ప్రభాతవార్త

ముంచంగిపుట్టు ఎంపీడీవో కార్యాలయం ప్రహరీ నిర్మాణానికి ఉమ్మడి విశాఖ జిల్లా పరిషత్ చైర్ పర్సన్ శ్రీమతి జల్లిపల్లి సుభద్ర లి సోమవారం శంకుస్థాపన చేశారు. కొబ్బరికాయ కొట్టి నిర్మాణ పనుల ప్రారంభించారు. ఈ సందర్భంగా లిసుభద్ర గారు మాట్లాడుతూ రూ.33 లక్షలు కేటాయించడం జరిగిందని తెలిపారు. త్వరితగతిన ప్రహరీ నిర్మాణానికి చర్యలు తీసుకున్నట్లుగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అరిసెల సీతమ్మ, ఎంపీడీవో కిరణ్ కుమార్, వైయస్ఆర్సీపీ మండల పార్టీ అధ్యక్షులు పాంగి పద్మారావు, అల్లూరి జిల్లా జే.సి.ఎస్. కోఆర్డినేటర్ అరబీరు జగబంధు వైసీపీ సీనియర్ నాయకులు జే.వి.వి.ఎన్. మూర్తి సర్పంచుల ఫోరం అధ్యక్షులు వెంగడ. రమేష్, ఏనుగు రాయి సర్పంచ్ సిరగం. నర్సింగరావు, పెదగూడ సర్పంచ్ మండి .బాబురావు ఎంపీటీసీలు, సర్పంచులు, , ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


## నర్సీపట్నంలో ఘనంగా వైయస్సార్ జయంతి.



నర్సీపట్నం జూలై, 08,, ప్రభాతవార్త

నర్సీపట్నంలో సోమవారం దివంగత మాజీ ముఖ్యమంత్రి వైయస్. రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ ఎన్టీఆర్ స్టేడియంలో గల వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం గణేష్ మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ వంటి పథకాలతో వైయస్సార్ రాష్ట్ర ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ బోడపాటి సుబ్బలక్ష్మి, మున్సిపల్ వైస్ చైర్మన్ తమరాన నాయుడు, మాజీ వైస్ చైర్మన్ లు గొలుసు నరసింహమూర్తి, చింతకాయల సన్యాసిపాత్రుడు, వైసీపీ మున్సిపాలిటీ అధ్యక్షులు ఏకా శివ, నాయకులు పాల్గొన్నారు.

## ప్రజల మదిలో చిరస్థాయిగా వైయస్ రాజశేఖర్ రెడ్డి :ఎంపీపీ బోయిన కుమారి



గూడెం కొత్తవీధి, జూలై, 08,, ప్రభాతవార్త

మనసున్న మహానేతగా ప్రజల పాలిట దేవుడుగా వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రజల మదిలో ఎప్పుడూ ఉంటారని ఎంపీపీ బోయిన కుమారి అన్నారు. సోమవారం జీకేవీది మండల కేంద్రంలో ఎంపీపీ ఆధ్వర్యంలో స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి 75వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. విగ్రహానికి పూలమాలవేసి కేక్ కట్ చేసి సంబరాలు జరిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీలు సప్పగడ్డ ఆనంద్, లోత దేముడు,జీకేవీది సర్పంచ్ సుభద్ర, వైకాపా జిల్లా నాయకులు కంకిపాటి గిరి ప్రసాద్, పిఎసిఎస్ చైర్మన్ వంతల అరుణ్ కుమార్, కో ఆప్షన్ సభ్యులు షేక్ దావూద్, ఎంపీటీసీలు పసుపులేటి నాగమణి, ఈశ్వరమ్మ, వివిధ నామినేటెడ్ పదవులలో ఉన్న నాయకులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా వైఎస్ జయంతి వేడుకలు

శృంగవరపుకోట, జూలై 8 ప్రభాతవార్త :



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ వై.ఎస్.రాజవేఖర్‌రెడ్డి 75వ జయంతి వేడుకలను సోమవారం ఎస్.కోటలో ఘనంగా నిర్వహించారు. స్థానిక దేవిబొమ్మ జంక్షన్ వద్ద ఉన్న వై.ఎస్. రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కడుబండి కేకును కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వై.ఎస్.ముఖ్యమంత్రిగా ఉన్న రోజుల్లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధికి ఎనలేని కృషి చేశారని అప్పుడు ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు ప్రజలకు ఎంతో దోహదపడ్డాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పలువురు వైసిపీ జడ్పీటీసీ, ఎంపిపిలు, మండల పార్టీ అధ్యక్షుడు సర్పంచ్, ఎంపిటిసిలు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పత్తి, వరినారుమళ్ళకు సూక్ష్మపోషకాలు దోహదపడతాయి



పాచిపెంట, జూలై 8 ప్రభాతవార్త :

ప్రస్తుతానికి మండలంలో రైతులు సాగు చేస్తున్న పతి పంటకు, సూక్ష్మపోషకాలు ఎంతో ఉపయోగపడ తాయని మండల వ్యవసాయ అధికారి కొల్లి తిరుపతిరావు అన్నారు. ప్రస్తుతానికి అక్కడక్కడ పచ్చ దోమ కనిపిస్తుందని వ్యవసాయ అధికారి తెలిపారు. మండలంలో సోమవారం పాంచాలి, మాతుమూరు రైత సేవా కేంద్రాల పరిధిలో పత్తి, వరి పంటలను పరిశీలించిన అనంతరం రైతులతో మాట్లాడారు. పంటలలో కేవలం సూక్ష్మ పోషకాలు వాడాల్సిన అవశ్యకత ఉందని వరి నారుమడులలో పసుపు రంగుకు మారినట్లయితే జింకు లోపంగా గమనించి చిలామిన్ జింక్ రెండు గ్రాములు ఒక లీటరు నీటిలో కలిపి పిచికారి చేసుకోవాలని అలాగే పత్తిలో రసం పీల్చుపురుగుల నివారణకు ఇమిడా క్లోప్లేడ్, అసిటా మిప్రీడ్, ఒకదానిని ఒక లీటరు నీటికి 0.6 గ్రాములు కలిపి పిచికారి చేసుకోవాలని తెలిపారు. ఎద్దుల ద్వారా గాని మనుషుల ద్వాఆర గాని, యంత్రాల సహాయంతో గాని కలుపు నివారణ చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వి.ఎ.ఎలు ఈదుబిల్లి శ్రీను, బంటు దినేష్ పాల్గొన్నారు.

## ప్రజల గుండెల్లో దివంగత నేత రాజశేఖర్‌రెడ్డి

సాలూరు, జూలై 8 ప్రభాతవార్త :



దివంగత మాజీ ముఖ్యమంత్రి డాక్టర వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి 75వ జయంతి సందర్భంగా వైసిపి శ్రేణులు పట్టణ బోసు బొమ్మ సెంటర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సోమవారం ఉదయం నిర్వహించిన ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ సీఎం పీడిక రాజన్నదొర అక్కడ ఉన్న రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పాలాబిషేకం చేసి పూలదండ వేసి నివాళులు అర్పించారు. అనంతరం వైసిపి నాయకులు ఏర్పాటు చేసిన కేకును కట్ చేసి అందరికీ పంచిపెట్టి ఆనందం వ్యక్తపరిచారు. డిప్యూటీ సీఎం మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే పరమావధిగా పాలన సాగించిన మహానేతగా ప్రజ గుండెల్లో వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి ఎప్పటికీ నిలిచిపోతారన్నారు. ఇప్పుడు టిడిపి ప్రభుత్వంలో సీఎం చంద్రబాబు ప్రజలకు సూపర్‌సిక్స్‌లో ఉన్నటువంటి పథకాలు ఏ ఒక్కటి ఇవ్వకపోయినా ప్రజల పక్షాన నిలబడి నిరసనలు ఆందోళనలు చేపట్టి పోరాడుతామని హెచ్చరించారు. చైర్‌పర్సన్ ఈశ్వరమ్మ, రెడ్డి పద్మావతి, సురేష్, గిరి రఘు, పిరిడి రామకృష్ణ, డోల బాబ్జీ, శిరీసు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు మానవతా విలువలను కూడా అలవరుచుకోవాలి



రామభద్రపురం, జూలై 8 ప్రభాతవార్త :

స్థానిక జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు కిట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బేబినాయన్ పాల్గొని ప్రసంగించారు. విద్యార్థులు పుస్తక జ్ఞానంతో పాటు మానవతా విలువలను కూడా అలవరు చుకోవాలని విద్యార్థులకు తెలియజేశారు. ఈ నంతరం విద్యాశాఖ అధికారి మోహనరావు మాట్లాడుతూ విద్యార్థులు ఈ కేట్లను జాగ్రత్తగా ఉపయోగించుకోవాలని ప్రతిరోజు యూనిఫాంతో రావాలని విద్యార్థులకు హితవు పలికారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, సర్పంచ్‌లు, తదితరులు పాల్గొన్నారు.

## రికార్డు సరి చేయడానికి అవకాశం ఇవ్వాలి

మక్కువ, జూలై 8 ప్రభాతవార్త :

గత ప్రభుత్వంలో రీ సర్వే పేరుతో రైతులకు సంబంధించిన భూ రికార్డుల్లో తప్పులను సరి చేసుకునే అవకాశం కల్పించేందుకు రైతులు నానా అవస్థలకు గురి అవుతున్నారని టీడీపీ నేత సి.హెచ్ తవిటినాయుడు అన్నారు. భూహక్కులు తప్పులను సరిదిద్దుకునేందుకు అప్షన్ కూడా లేకుండా ఉండటం వల్ల రైతులు ఆందోళనకు గురవుతున్నారని ఆయన అన్నారు. గత టీడీపీ ప్రభుత్వంలో అడంగల్‌లో కానీ పట్టాదారు పాసుపుస్తకంలో కానీ వన్‌బీలో కానీ తప్పులు ఉంటే సరి చేసుకొనుటకు అవకాశం ఉండేదని ఆయన అన్నారు. గత వైసిపి ప్రభుత్వం ఆ సరి చేసుకునే అవకాశం తీసి వేసినందున రైతాంగం ఇబ్బందులకు గురి కావాల్సి వస్తుందని కొత్త ప్రభుత్వం త్వరగా సమస్యలను పరిష్కరించాల్సిందిగా ఆయన కోరారు.

## ఆక్రమించిన భూములు కాపాడాలి

చీపురుపల్లి, జూలై 8 ప్రభాతవార్త :



భోగాపురం విమానాశ్రయం పరిధిలో అన్యక్రాంతమైన భూములను పరిరక్షించాలని జిల్లా తెలుగుదేశంపార్టీ పార్లమెంటరీ నియోజకవర్గ అధ్యక్షుడు కిమిడి నాగార్జున కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడుని కోరారు. సోమవారం శ్రీకాకుళంలోని మంత్రి నివాసంలో నాగార్జున ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా చీపురుపల్లి నియోజకవర్గంతో పాటు జిల్లాలో పేరుకుపోయిన తన సమస్యల పట్ల నాగార్జున రామ్మోహన్‌నాయుడుతో చర్చించారు. పలువురు తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.

## మాజీ ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి జయంతి



బొబ్బిలి:జూలై 8ప్రభాతవార్త:

మాజీ దివంగత ముఖ్యమంత్రి వైఎస్‌రాజశేఖర్‌రెడ్డి జయంతి ఘనంగా నిర్వహించారు. సోమవారం మాజీ ఎమ్మెల్యే శంబంగి వెంకటచినప్పలనా యుడు, శంబంగి వేణుగోపాలనాయుడు స్థానిక అమ్మిగారి కోనేరు గట్టవద్ద ఉన్న రాజశేఖర్‌రెడ్డి విగ్రహనికి పూలమాల వేసి అంజలి ఘటించారు.ఈసంద ర్భంగా పార్టీ కార్యకర్తలు ,మున్సిపల్ చైర్మన్ మండలపార్టీనాయకులు, పట్టణపార్టీనాయకులు పేద ప్రజలకు చీరలు పంపిణీ చేసారు కేక్ కట్‌చేసి శుభాకాంక్షలు తెలియజేసారు.ఆయన సేవలను కొనియాడాను.

## సర్వశిక్షా ఉద్యోగులు జీతాలు చెల్లించమని వినతి

బొబ్బిలి, జూలై 8 ప్రభాతవార్త :

గతరెండునెలగా జీతాలు లేక సర్వశిక్షా ఉద్యోగులు పనులు చేస్తున్నారని వారికి మంత్రి నారా లోకేష్ చోరవ తీసుకొని జీతాలు చెంచేవిదంగా చొరవ తీసుకోవాలని ఆప్తా అద్యక్షులు గణపతిరావు పత్రికా ప్రకటన ద్వారా తెలియజేసారు. సమగ్రశి ఉద్యోగులు కస్తూరిబా గాంధీ విద్యాలయాలల్లో పనిచేస్తున్న బోదన, బోదనేతర సిబ్బంది భవిత స్కూల్‌లోపని చేస్తున్న ఐఆర్‌టిలు,జిల్లాపరిషత్ పాఠశాలలో పనిచేస్తున్న పార్ట్‌టైం ఇన్‌స్ట్రక్టర్లు, ఆర్ట్, క్రాఫ్టుడ్రాయింగ్ ,పిడీ ,మడంలకార్యాలయంలో పనిచేస్తున్న సిఆర్‌పిలు, ఎంఐఎస్‌కో ఆర్డినేటర్లుకు జీతాలు చెల్లించక పోవడంతో వారి కుటుంబాలు నానా అవస్థలు పడుతున్నారు. మీరు పెద్దమనసు చేసుకొని జీతాలపై తగు చర్యలు తీసుకుంటారని కోరుతున్నారు.

## విద్యార్థులకు కిట్లు పంపిణీ



చీపురుపల్లి, జూలై 8 ప్రభాతవార్త :

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునా యుడు ఆదేశాలు మేరకు అలాగే చీపురుపల్లి ఎమ్మెల్యే కిమిడి కళావెంకట్రావు ఆదేశాల మేరకు కిట్లు పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగింది. ప్రదానోపాధ్యాయులు పిలుపుమేరకు టౌన్ పార్టీ ప్రెసిడెంట్ గవిడి నాగరాఉ, రౌతు నారాయణరావు, గద్దె అనురాగచౌదరి, వెంపడాపు లక్ష్మణ్‌నాయుడు, మీసాల కాశి, రెడ్డి లక్ష్మణరావు, ఇళ్లపు ఆదిబాబు, లంక లక్ష్మణరావు, తదితరులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా వై.ఎస్.జయంతి వేడుకలు



గరివిడి, జూలై 8 ప్రభాతవార్త :

దివంగత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి 75వ జయంతి వేడుకలు సోమవారం గరివిడిలో ఘనంగా జరిగాయి. స్థానిక శ్రీరాం కల్యాణ మండపం ప్రాంగణంలో గల రాశేఖర్‌రెడ్డి విగ్రహానికి జడ్పీ చైర్మన్, జిల్లా వైకాపా అధ్యక్షుడు మజ్జిశ్రీనివాసరావు పూలమాల వేసి జయంతి నివాళులు అర్పించారు. ఈ సందర ్భంగా రాజశేఖర్‌రెడ్డి నిరుపేదలకు విద్యార్థులు, రోగులకు అందించిన సంక్షేమ పథకాలు చేసిన అభివృద్ధి చిన్నశ్రీను వివరించారు. తెలుగు నేలపై చెరగని జ్ఞాపకం వైఎస్సార్ అని ఆయన పేర్కొన్నారు. సంక్షేమం అభివృద్ధికి చిరునామాగా నిలిచిన మహోన్నత వ్యక్తి వై.ఎస్.అని వైసీపీ శ్రేణులు అన్నారు. కార్యక్రమంలో మండల జడ్పీటీసీ సభ్యుడు వాకాడ శ్రీను, ఎంపిపి ప్రతినిధి మీసాల విశ్వేశ్వరరావు, ఎంపిపి కొణిశి కృష్ణంనాయుడు, వైకాపా నాయకులు బమ్మిడి అప్పలస్వామి, తాళ్లపూడి గణపతిరావు, పొన్నాడ కుమార్, యడ్ల అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా దివంగతనేత రాజశేఖర్‌రెడ్డి జయంతి

మక్కువ, జూలై 8 ప్రభాతవార్త :



వైఎస్సార్‌సిపి పార్టీ కార్యాలయంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు మావుడి గంగునాయుడు ఆధ్వర్యంలో దివంగత నేత స్వర్గీయ డాక్టర్ వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి 75వ జన్మదిన వేడుకలు ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమంలో మండలాద్యక్షుడు మాట్లాడుతూ రాజశేఖర్‌రెడ్డి వ్యవసాయ రంగంలో తొమ్మిది గంటల ఉచిత విద్యుత్, విద్యారంగంలో ఫీజు రీయాంబర్స్ మెంటు, వైద్య రంగంలో ఆరోగ్యశ్రీ పథకాల ద్వారా పలు సంక్షేమ కార్యక్రమాలు నిరుపేద ప్రజలకు అందించి రాష్ట్ర ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారన్నారు.మండలంలో ఉన్న ప్రజాప్రతినిధులు, వైఎస్సార్ అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## టీడీపీ రైతు పక్షపాతి

పార్వతీపురం, జూలై 8 ప్రభాతవార్త :

మంచిని గెలిపించాలని ఊరు వాళ్లంతా ఆలోచన చేసి తెలుగుదేశం ప్రభుత్వాన్ని మళ్ళీ అధికారంలోకి తీసుకొచ్చిన మీ ఆదరణకు కృతజ్ఞతలని, తెలుగుదేశం ప్రభుత్వం రైతు పక్షపాతి అని ఎమ్మెల్యే విజయ్‌చంద్ర అన్నారు. పార్వతీపురం మండలం పెద బొండపల్లిలో రాయితీ వరి విత్తనాల పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలుగుదేశపార్టీ విజయానికి అండగా నిలిచిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు అని అన్నారు. ఈ గ్రామంలోనే కాదు నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లోని రైతులు ఆనందంగా ఉండాలని అందుకు ప్రభుత్వ పరంగా ఏమి రావాలో అవన్నీ అందించే చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్యే రైతులకు భరసా ఇచ్చారు. ప్రస్తుతం పది తరువాతం 11 సంఖ్యను ఎవరు రాయడం లేదు వైఎస్సార్‌సిపి అని రాస్తున్నారు ఆ నెంబర్ పేరు ఇప్పుడు వెస్సార్‌సిపిగా మారిందని అన్నారు. వంద భూతులను వదలని వైకాపా ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వచ్చిందని ఆయన అన్నారు. అన్ని వర్గాల వారి అభ్యున్నతే తెలుగుదేశం, జనసేన బాజపా ధ్యేయమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు గొట్టాపు వెంకటనాయుడు, రౌతు వేణు, బర్నాల సీతారాం, చంద్రమౌళి పెద్దలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సంజీవిని ఆసుపత్రిలో ఆరోగ్యశ్రీ సేవలు ప్రారంభం

శృంగవరపుకోట, జూలై 8 ప్రభాతవార్త :



ఎస్.కోటలోని సంజీవిని సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో సోమవారం ఎమ్మెల్యే కోళ్ళ లలితకుమారి ముఖ్య అతిథిగా పాల్గొని నూతనంగా ఏర్పాటు చేసిన ఆరోగ్యశ్రీ, ఈహెచ్ఎస్ సేవలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ముందుగా ఆసుపత్రి యాజమాన్యం ఎమ్మెల్యే కోళ్ళను ఘనంగా స్వాగతం పలికి పుష్పగుచ్ఛం అందించి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టీడీపీ పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి కోళ్ళ రాంప్రసాద్, నియోజకవర్గ పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు వైద్యులు సిబ్బంది పాల్గొన్నారు.

## టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు పల్లాను కలిసిన రవిశేఖర్, వనజాక్షి



నెల్లిమర్ల, జూలై 8 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కమిటి అధ్యక్షుడు , గాజువాక ఎంఎల్ఏ పల్లా శ్రీనివాసరావును విశాఖలోని ఆయన స్వగృహంలో టిడిపి సీనియర్ నాయకుడు, విజయనగరం జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు సువ్వాడ వనజాక్షి సోమవారం మర్యాద పూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం, దుశ్శాలువ అందజేసి సత్కరించారు. శ్రీనివాసరావు హయాంలో రాష్ట్రంలో పార్టీ మరింత పటిష్టమవుతుందని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. అలాగే ఆయనతో కొద్ది సేపు ముచ్చటించారు. జిల్లా రాజకీయ పరిస్థితులు,నియోజక వర్గ పార్టీ పరిస్థితులపై కొద్దిసేపు మాట్లాడారు.

## సంక్షేమ పథకాలకు ఆద్యుడు స్వర్గీయ వైఎస్ఆర్

### ఎంఎల్‌సి డాక్టర్ సురేష్‌బాబు

నెల్లిమర్ల, జూలై 8 ప్రభాతవార్త



సంక్షేమ పథకాలకు ఆద్యుడు స్వర్గీయ డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి అని ఎంఎల్‌సి డాక్టర్ పివివి సూర్య నారాయణరాజు (సురేష్‌బాబు) అన్నారు.మండల కేంద్రం నెల్లిమర్లలో సోమవారం వైసిపి మండల కమిటి అధ్యక్షుడు చనమల్లు వెంకటరమణ, నగరపంచాయితీ కమిటి అధ్యక్షుడు చిక్కాల సాంబశివరావు ఆధ్వర్యంలో డాక్టర్ వైఎస్ఆర్ 75వ జయంతి వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా స్థానిక మొయిద జంక్షన్‌లోని వైఎస్ఆర్ నిలువెత్తు విగ్రహానికి పార్టీ నాయకులతో కలిసి సురేష్‌బాబు పూలదండలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల్లో లక్షలాది కుటుంబాలు డాక్టర్ వైఎస్ఆర్ అందించిన సంక్షేమ ఫలాలను అందుకున్నారని అన్నారు. ఫీజు రియంబర్స్‌మెంటు, ఆరోగ్యశ్రీ తదితర పథకాలు ఆయన అద్భుత పాలనకు మచ్చు తునకలు అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో చనమల్లు వెంకటరమణ, చిక్కాల సాంబశివరావులతో పాటు ఎంపీపీ అంబల్ల సుధారాణి, జెడ్‌పిటిసి గదల సన్యాసినాయుడు, వైస్ ఎంపీపీ సారిక వైకుంఠంనాయుడు, పార్టీ నాయకులు అంబల్ల శ్రీరాములునాయుడు, జనా ప్రసాద్, గంటా సతీష్ తదితరులు పాల్గొన్నారు. జరజాపుపేటలో జరిగిన కార్యక్రమంలో నగర పంచాయితీ వైస్ చైర్మన్ సముద్రపు రామారావు, పార్టీ నాయకులు నల్లి శ్రీను,తుమ్మ నారాయణమూర్తి, మద్దిల సరస్వతి తదితరులు పాల్గొన్నారు

## అందరికీ తోటపల్లి నీరు అందేలా చర్యలు చేపట్టాలి

### ఎంపీపీ అంబల్ల సుధారాణి

నెల్లిమర్ల, జూలై 8 ప్రభాతవార్త



మండల పరిధిలోని పలు గ్రామాలకు సాగు నీరు అందించే తోటపల్లి కాలువ ద్వారా ఈ ఖరీఫ్ సీజన్‌లో శత శాతం సాగు నీరు అందించే విధంగా ఇరిగేషన్ అధికారులు చర్యలు చేపట్టాలని ఎంపీపీ అంబల్ల సుధారాణి అన్నారు. మండలంలోని సతివాడ గ్రామ సమీపంలో ఉన్న తోటపల్లి కాలువను ఆమె పరిశీలించారు. కాలువ పనులు ఉపాధి హామీ పథకంలో చేపడుతున్న వివరాలను అడిగి తెలుసుకున్నారు. అలాగే ఆమె ఇరిగేషన్ అధికారులతో మాట్లాడారు. రైతులకు ప్రభుత్వ అధికారులు అన్ని విధాలుగా సహకరించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో వైసిపి సీనియర్ నాయకుడు అంబల్ల శ్రీరాములునాయుడు, సతివాడ గ్రామ సర ్పంచ్ రేవల్ల శ్రీనివాసరావు, ఎంపీటీసీ రెడ్డి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

పార్వతీపురం మన్యం
విజయనగరం
వార్త
25 Glorious years

## జరజాపుపేటలో పోస్టల్ ఉద్యోగి ఆకస్మిక మృతి

నెల్లిమర్ల, జూలై 8 ప్రభాతవార్త



నగర పంచాయితీ పరిధిలోని జరజాపుపేటకు చెందిన పోస్టల్ ఉద్యోగి, రిటైర్డు సైనికుడు బొలే శ్రీను (48) ఆదివారం మృతి చెందారు. ఈయన 18 సంవత్సరాలపాటు ఆర్మి సైనికుడుగా పనిచేసి ఉద్యోగ విరమణ అనంతరం పోస్టల్ శాఖలో ఉద్యోగం సాధించి ప్రస్తుతం గజపతినగరం ప్రాంతంలో పోస్టల్ ఇనస్పెక్టర్‌గా విధులు నిర్వర్తిన్నారు.ఇటీవల అస్వస్థతకు గురి కాగా ఆసుపత్రిలో చేరారు. అయినప్పటికి ప్రయోజనం లేకపోయింది. ఆదివారం తుది శ్వాస విడిచాడు. ఈయనకు భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. గతంలో ఈయన కబడ్డీలో మంచి నైపుణ్యం సంపాదించి రాష్ట్ర జాతీయ స్థాయి పోటీల్లో బహుమతులు సాధించాడు. గ్రామంలోని యువతకు ఆర్మి సైనికులుగా ఉద్యోగ సాధనకు తర్ఫీదు నిచ్చేవాడు.శ్రీను మరణం పట్ల గ్రామంలో విషాదం నెలకొంది. గ్రామానికి చెందిన సైనికులు, రిటైర్డు సైనికులు, తోటి క్రీడాకారులు, ఉద్యోగులు తీవ్ర దిగ్భ్రాంతి చెందారు. సోమవారం ఉదయం జరిగిన ఆయన అంత్యక్రియల సమయంలో తోటి రిటైర్డు సైనికులు గౌరవ వందనం చేశారు. గ్రామ పెద్దలు సముద్రపు రామారావు, నల్లి శ్రీను, తుమ్మ నారాయణమూర్తి,అవనాపు సత్యనారాయణ కాళ్ల రాజశేఖర్, ఎంఎం నాయుడు, నల్లి బంగారు చంద్రశేఖర్,తుమ్మ వెంకటరమణ, సిపిఎం నాయకుడు కిల్లంపల్లి రామారావు, నెల్లిమర్ల జూనియర్ కళాశాల రిటైర్డు ఫిజికల్ డైరెక్టర్ బొమ్మన రామారావు ,రాష్ట్ర రేషన్ డీలర్ల సంఘం నాయకుడు బుగత వెంకటేశ్వరరావు తదితరులు నివాళులు అర్పించారు.

## ప్రభుత్వ సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలి



నెల్లిమర్ల, జూలై 8 ప్రభాతవార్త

ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను విద్యార్థులు, వారి తల్లిదండ్రులు సద్వి నియోగం చేసుకోవాలని జనసేన నాయ కుడు, మాజీ సర్పంచ్ అంబళ్ల అప్పల నాయుడు, టిడిపి నాయకుడు దన్నాన రామ్మూర్తి అన్నారు. మండలంలోని ఒమ్మి ప్రాథమిక పాఠశాలలో సోమ వారం జరిగిన కార్యక్రమంలో వారు స్కూల్ బ్యాగులను, పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. విద్యా రంగానికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తున్నదని అన్నారు. విద్యార్థులు ఉన్నత స్థితికి ఎదిగేందుకు ప్రయత్నించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు రెడ్డి నారాయణరావు, రెడ్డి సత్యం, అంబళ్ల మురళి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## పేద ప్రజల గుండె చప్పుడు వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి

గుర్ల, జూలై 8 ప్రభాతవార్త :



పేద ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మహోన్నత వ్యక్తి స్వర్గీయ వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి అని జిల్లా పరిషత్ చైర్మన్ చిన్న శ్రీను పేర్కొ న్నారు. సోమవారం ఆయన దివంగత వై.ఎస్. రాజశేఖర్‌రెడ్డి 75వ జయంతిని పురస్కరించుకుని ఆయన, ఎంపిపి ప్రతినిధి పొట్నూరు సన్యాసి నాయుడు, జడ్పీటీసీ శీర అప్పలనాయుడు, బి.బం గారునాయుడులు వైఎస్సార్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా చిన్న శ్రీను మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమానికి ఎంతో కృషి చేసే వారి మన్ననలను పొందిన మహోన్నత వ్యక్తి వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి అని పేర్కొన్నారు. రాజశేఖర్‌రెడ్డి 75వ జయంతి సందర్భంగా వాడవాడలా ఒక పండుగ వాతావరణంలో ఆయనకు నివాళులు అర్పించారు.

## వివోఏలపై సమీక్ష నిర్వహించిన డిపిఎం



బలిజిపేట, జూలై 8 ప్రభాతవార్త :

మండలంలో సోమవారం సమైక్య కేంద్రంలో వివోఏతో సమీక్ష నిర్వహించడం జరిగింది. ముఖ్యంశాలుగా ఆడిట్ వివరాలు, వెలుగు రుణాలు పనితీరు మెరుగుపరచాలని ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు డిపిఎం ఫైనాన్స్ అప్పారావు, ఇన్‌చార్జి రాజారావు పాల్గొన్నారు. ఆడిట్ అటెక్షన్, లోగస్ లోకోస్ యాప్ అస్డేట్ వాటి పనితీరుపై సమస్యలపై సమీక్ష నిర్వహించారు.

## ఘనంగా వైఎస్సార్ జయంతి వేడుకలు

గజపతినగరం, జూలై 8 ప్రభాతవార్త :



దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి 75వ జయంతి వేడుకలు సోమవారం గజపతినగరం మండలంలోని అన్ని గ్రామాల్లో వైకాపా నేతలు ఘనంగా నిర్వహించారు. స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స వద్ద గల వైఎస్సార్ విగ్రహానికి జడ్పీటీసీ తవుడు, వైకాపా నేతలు బూడి వెంకటరావు, బెల్లాన త్రినాధరావు, మండల సురేష్, కరణం ఆదినారాయణ తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం పార్టీ కార్యాలయంలో కూడా వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అలాగే స్థానిక ప్రభుత్వాసుపత్రిలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైకాపా నేతలు కర్రి నానాజీ, కర్రి రామనాయుడు, మండల లక్ష్మునాయుడు, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రంధి మల్లికార్జునరావుని కలిసిన సెర్ప్ ఎన్నారై వ్యవహారాశాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్

విజయనగరం, జూలై 8 ప్రభాతవార్త ప్రతినిధి :



ప్రముఖ పారిశ్రామిక వేత్త జీఎంఆర్ సంస్థల అధినేత మన జిల్లాకు చెందిన గ్రంధి మల్లికార్జునరావుని, ర్లా ఎంఎస్ ఎంఈ, సెర్ప్ ఎన్నారై వ్యవహారాశాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ మర్యాద పూర్వకంగా కలిశారు. డిల్లీలో సోమవారం ఈ బేటీ జరిగింది. జిఎమ్మార్‌ను మంత్రి శ్రీనివాస్ ఈ సందర్భంగా సత్కరించారు. తాను జిఎంఆర్ ఐటిలో ఇంజనీరింగ్ చదివిన రోజులను గుర్తు చేసుకున్నారు.

## విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ



విజయనగరం, జూలై 8 ప్రభాతవార్త ప్రతినిధి :

తెలుగుదేశంపార్టీ పొలిట్‌బ్యూరో సభ్యులు పూసపాటి అశోక్‌గజపతిరాజు, ఎమ్మెల్యే అదితిగజపతిరాజుకు వివిధ సందర్భాల్లో శుభాకాంక్షలు తెలుపుతూ పార్టీ శ్రేణులు, అభిమానులు, శ్రేయోబిలాషులు ఇచ్చిన పుస్తకాలు, పెన్‌లను సోమవారం విజయనగరం కంటోన్మెంట్ మున్సిపల్ హైస్కూల్‌లో గల 525 మంది విద్యార్థులకు అశోక్‌గజపతిరాజు, అదితి చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది.

## రాజాంలో పెట్రేగిపోతున్న పెట్రోల్ తస్కరులు



రాజాం, జూలై 8 ప్రభాతవార్త

రాజాం పురపాలక సంఘం పరిధిలో కొందరు వ్యక్తులు అర్ధరాత్రి సమయంలో వీధుల్లో ఉంచిన వాహనాల్లోని పెట్రోల్‌ను తస్కరిస్తున్నారు. పట్టణంలోని కాలెపువీధి, పుత్సలవీధి, కస్పావీధి పలు ప్రాంతాల్లో తస్కరులు రెచ్చిపోతున్నారు. దీంతో స్థానికులు ద్విచక్ర వాహనాలు, కార్లు, పలు వాహనాలు బయట ఉంచాలంటేనే భయపడవల్సిన పరిస్థితి నెలకొంది. ఈ తస్కరులపై గతంలో కూడా పోలీసులకు ఫిర్యాదులు చేయడం కూడా జరిగిందని తెలిపారు. పెట్రోల్ తస్కరులపై పోలీసులు గట్టి నిఘా పెట్టవల్సిందిగా స్థానికులు కోరుతున్నారు.

## కాలువ మరమ్మతు పనులకు భూమిపూజ

సంతబొమ్మాళి, జూలై 8 ప్రభాతవార్త



సంతబొమ్మాళి మండలం మరువాడ పంచాయతీలోని 29 ఆర్ వంశధార కాలువ మరమ్మతు పనులకు సర్పంచ్ సూరాడ ధనలక్ష్మి సోమవారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాలువల్లోయంత్రాలు సాయంతో పనులు పూడికతీత, గుర్రపుడెక్కలు తొలగించి మరువాడ పంచాయతీ నుంచి లింగూడు టెయిలెండ్ వరకు ఉన్న ప్రతి ఎకరాకు సాగునీరు అందించేందుకు ఇది ఉపయోగపడుతుందన్నారు. గత ఐదేళ్లుగా సంతబొమ్మాళి మండలంలోని తీర ప్రాంత శివారు భూములకు సాగునీరు అందించడంలో గత ప్రభుత్వం విఫలమైందన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటైన నెల రోజుల్లోనే రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఆదేశాల మేరకు అధికారులు సాగునీటి కాలువలపై దృష్టి సారించి మరమ్మతులు చేయడంతో రైతులకు మేలు జరుగుతుందన్నారు. సాగునీటి ప్రవాహానికి ఆటంకం లేకుండా పనులు పూర్తి చేయిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు మేరుగు నూకయ్య, మైలపల్లి శ్రీరాములు, వార్డు మెంబర్ గంట భీమారావు, తెలుగుదేశంపార్టీ నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

## కేంద్రమంత్రిని కలిసిన జనసేన నాయకులు



ఆముదాలవలస, జూలై 8 ప్రభాతవార్త

కేంద్ర మంత్రి, శ్రీకాకుళం పార్లమెంట్ సభ్యుడు కింజరాపు రామ్మోహన్‌నాయుడుని సోమవారం ఆముదాలవలస జనసేన నియోజకవర్గం ఇన్‌చార్జ్ పేడాడ రామ్మోహన్‌రావు, మండల జనసేన నాయకులు వీరగొట్టపు బాలమురళి శ్రీకాకుళంలో కేంద్ర మంత్రి క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. నియోజకవర్గంలో ఉన్న సమస్యలను కేంద్రమంత్రికి రామ్మోహన్‌నాయుడు వివరించారు. అలాగే మండల నాయకులు వీరగొట్టపు బాలమురళి వంజంగిపేట గ్రామంలో త్రాగునీరు కోసం ఎన్నో ఏళ్లుగా ఇబ్బంది పడుతున్నామని వెంటనే జలజీవన్ మిషన్ ద్వారా వాటర్ ట్యాంకర్ నిర్మించి ప్రతి ఇంటికి త్రాగునీరు అందించాలని కోరారు. దీనికి కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించారు.

## ప్రతి ఇంటికి త్రాగునీరు అందించడమే ప్రభుత్వ ధ్యేయం : ఎమ్మెల్యే కూన

ఆముదాలవలస, జూలై 8 ప్రభాతవార్త




నియోజకవర్గంలో ప్రతి గ్రామంలో ఉన్న ఇంటికి త్రాగునీరు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు. సోమవారం శ్రీకాకుళం టీడీపీ కార్యాలయంలో ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ ప్రతి గ్రామంలో ప్రతి ఇంటికి కొళాయిల ద్వారా త్రాగునీరు అందించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. గత ప్రభుత్వంలో జలజీవన్ ద్వారా ఇంటింటికి త్రాగునీరు అందిస్తామని చెప్పి ఏ ఒక్కరికి నీరు ఇవ్వలేదని అన్నారు. కేంద్ర ప్రభుత్వ నిధులతో జలజీవన్ మిషన్ పనులు చేపట్టినప్పటికీ వైకాపా ప్రభుత్వం తమ గొప్పలు చెప్పుకుందని అన్నారు. ఏఏ గ్రామాలకు జలజీవన్ మిషన్ ద్వారా ఎంత వరకు పనులు జరిగాయి పూర్తి నివేదిక అందజేయాలని ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులకు రవికుమార్ ఆదేశించారు. నియోజకవర్గంలో జలజీవన్ మిషన్ ద్వారా పనులు ఎంత వరకు వచ్చాఇ. ఇంకా ఏఏ గ్రామాల్లో పనులు నిలిచాయో పూర్తి నివేదిక తనకు అందజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకుడు తమ్మినేని చంద్రశేఖర్, ఏఈ చంద్రమౌళి అధికారులు పాల్గొన్నారు.

## గుడి నిర్మాణానికి రూ.30వేలు రోటరీ వితరణ

కంచిలి, జూలై 8 ప్రభాతవార్త



సోంపేట రోటరీ క్లబ్ పూర్వ అధ్యక్షులు, డిస్ట్రిక్ట్ రీజనల్ పబ్లిక్ ఇమేజ్ చైర్మన్ డాక్టర్ శ్రీనివాసరావు సౌజన్యంతో కత్తివరం గ్రామదేవత గుడి నిర్మాణానికి సోంపేట రోటరీ న్యూ బాడీ ఇన్స్టలేషన్ ముఖ్యఅతిథి హాజరైన ఎల్క్ట్ గవర్నర్ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి చేతుల మీదుగా 30వేల రూపాయలు గ్రామస్తులు శోభన్, ధర్మారావు, పెద్దలకు అందజేశారు. అలాగే సోంపేట గ్రంథాలయానికి రెండు ఫ్యాన్లు అందజేశారు.

## ఎరువుల దుకాణాల్లో విజిలెన్స్ తనిఖీలు


కంచిలి, జూలై 8 ప్రభాతవార్త



కంచిలి మండలంలో చెందిన ఎరువులు, పురుగు మందులు, విత్తనాలు విక్రయం చేస్తున్న భగవాన్ గుప్తా అండ్ కో దుకాణాన్ని ప్రత్యేక తనిఖీ బృందంచే చెందిన తాడేపల్లి గూడెం వ్యవసాయ సహాయ సంచాలకులు పలివెల మురళీకృష్ణ, శ్రీకాకుళం విజిలెన్స్ డిఎస్పీ ఎస్.కిరణ్‌కుమార్, ఒంపేట వ్యవసాయ సహాయ సంచాలకులు కె.జగన్మోహనరావు, జిల్లా వ్యవసాయాధికారి కార్యాలయంకు చెందిన తనిఖీ అధికారి ఎల్.మురళీధర్ బృందం సోమవారం సాయంత్రం తనిఖీ చేపట్టింది. విత్తనాలు చట్టం 1966 ఎరువుల చట్టం 1985, పురుగుమందుల చట్టం 1968 ప్రకారం రికార్డులు నిర్వహణ, వ్యవసాయ ఉపకరణాల సరఫరాదారుల నుంచి ఆథీకృత పత్రాలు, వివిధ అంశాలు క్షుణ్ణంగా తనిఖీ చేపట్టింది. అమ్మకం నిర్వహణలో లోపాలు గుర్తించి షోకాజ్ నోటీస్ జారీ చేశారు. 29 లోల 62వేల 545 రూపాయలు విలువ చేసే 13.5 టన్నులు ఎరువులను 7లక్షల 35వేల రూపాయలు విలువ చేసే 2250 లీటర్ల పురుగు మందులను తక్షణమే అమ్మకాలు నిలిపి వేసింది. విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు రైతులకు అమ్మకాలు జరిపే విధానంలో లోపాలున్న వెంటనే సవరించాలని స్థానిక వ్యవసాయాధికారి ధనుంజయను పూర్తిగా పర్యవేక్షించాలని సోంపేట వ్యవసాయ సహాయ సంచాలకులు జగన్మోహనరావును కోరారు.

## కేంద్ర మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

శ్రీకాకుళం, జూలై 8 ప్రభాతవార్త



కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడును జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ మర్యాదపూర్వకంగా కలిశారు. సోమవారం మంత్రి క్యాంపు కార్యాలయంలో ఆయన మర్యాదపూర్వకంగా కలిసి పలు అభివృద్ధి పనులపై చర్చించారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వైఎస్సార్ జయంతి వేడుకలు

ఇచ్ఛాపురం, జూలై 8 ప్రభాతవార్త



పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 75వ జయంతి వేడుకలు నిర్వహించారు. పిసిసి చీఫ్ వైఎస్ షర్మిల పాదయాత్ర ముగించిన చోట ఏర్పాటు చేసిన వైఎస్సార్ విగ్రహం వద్ద పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. రోగులకు రొట్టెలు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కోఆర్డినేటర్ అలీఖాన్, గోపీ, చిన్న, మురళీ, జోగారావు, వెంకటరావు, తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రిని కలిసిన తెలుగుదేశం పార్టీ నాయకులు



కంచిలి, జూలై 8 ప్రభాతవార్త

పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడును కంచిలి మండల తెలుగుదేశం పార్టీ నాయకులు కలిశారు. సోమవారం ఆయన స్వగృహంలో మండలానికి చెందిన వివిధ పంచాయతీల నాయకులు, శ్రీరాంపురం మాజీ సర్పంచ్ తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ మాదిన రామారావుతో కలిసి తమ సమస్యలను వినతిపత్రం ద్వారా తెలియజేశారు. కంచిలి గ్రామం గొల్లకంచిలి , బురదపాడు, సామంత రామచంద్రాపురం కొత్తూరు గ్రామాలకు వెళ్లడానికి రైల్వేగేటు అడ్డుగా ఉండడం గంటలు తరబడి రైల్వేగేట్లు వద్ద ఇబ్బందులు పడుతుండడంతో అండర్ బైపాస్ అంపురం గ్రామం వద్ద కావాలని మద్దిల ఆనంద్, మద్దిల భాస్కరరావు, దుబ్బ రామయ్యలు కోరారు. అలాగే పోలేరు పంచాయతీకి తారురోడ్డు కావాలని, అలాగే వంశధార నీరు బాహుదానది వరకు తీసుకు వచ్చి అనుసంధానం చేయాలని కోరారు. పిలక చిన్నబాబు, టీవీరమణ, గుమ్మడి వెంకటరావు, జ్ఞానరావు, సనపల కామేష్, మర్రిపాటి పూర్ణ, పూర్ణసాహు, సిద్ధు, మురపాల ధర్మారావు తదితరులు పాల్గొన్నారు.

## కేజీబీవీని సందర్శించిన సమగ్ర శిక్ష జిల్లా ఐఈ కోఆర్డినేటర్ గోవిందరావు

కోటబొమ్మాళి, జూలై 8 ప్రభాతవార్త




స్థానిక కేజీబీవీని అలాగే భవిత కేంద్రంను సోమవారం సమగ్ర శిక్ష జిల్లా ఐఈ కోఆర్డినేటర్ బి.గోవిందరావు, ఏఎల్ఎస్ కోఆర్డినేటర్ పి.జనార్ధనరావు, ఎంఈఓ2 ఎల్.వి.ప్రతాప్‌లు సందర్శించారు. కేజీబీవీలో డయేరియా వ్యాధితో బాధపడుతున్న విద్యార్థుల పరిస్థితిని పరిశీలించి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ప్రిన్సిపాల్ లక్ష్మీ ప్రశాంతిని సూచించారు. అనంతరం స్థానిక భవిత కేంద్రంలో నిర్వహిస్తున్న ఫిజియోథెరపీ సేవలను పర్యవేక్షించారు. జిల్లా వ్యాప్తంగా 5189 మంది ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు లైఫ్ స్కిల్స్, ఫిజయోథెరపీ, హోమ్ బేస్ ఎడ్యుకేషన్ అందిస్తున్నట్లు తెలిపారు. ప్రత్యేక అవసరాలు గల పిల్లల నమోదులో రాష్ట్రంలోనే జిల్లా 1319 మందిని కొత్తగా గుర్తించి పాఠశాలల్లో చేర్పించి ప్రథమస్థానంలో నిలిచిందన్నారు. ఫిజియోథెరపీ సేవలతో పిల్లల ఆరోగ్యంలో మంచి ఫలితాలు వస్తున్నాయని చెప్పారు. కార్యక్రమంలో ఫిజియోథెరపిస్ట్ జి.కిరణ్‌కుమార్, ఐ.ఈఆర్‌పిలు దేవమని, శరత్, చంద్రిక పాల్గొన్నారు.

## ఈనెల 10న సీజ్ చేసిన వాహనాలకు వేలంపాట

వీరఘట్టం, జూలై 8 ప్రభాతవార్త



వీరఘట్టం పోలీస్‌స్టేషన్‌లో సీజ్ చేసిన వాహనాలకు ఈ నెల 10వ తేదీన వేలం పాటను నిర్వహించనున్నట్లు స్థానిక ఎస్సై ఫకృద్దీన్ సోమవారం విలేకర్లకు తెలిపారు. వీరఘట్టం పోలీస్‌స్టేషన్‌లో ఏపీ ఎక్సైజ్ యాక్ట్ మరియు ఏపీ ప్రొహిబిషన్ యాక్ట్ కేసుల్లో సీజ్ చేయబడిన 5 వాహనాలకు సబంధించి పార్వతీపురం మన్యం జిల్లా ఎస్పీ వేలం ఉత్తర్వులు జారీ చేయగా వారి ఉత్తర్వులు ప్రకారం పదవ తేదీన వేలంపాటను నిర్వహిస్తామన్నారు. ఒక ఆటో, రెండు స్కూటీలు, ఒక టీవీఎస్ 50 మోపెడ్, ఒక హీరో ఫ్యాషన్ బైక్‌లకు సంబంధించి వేలంపాటను నిర్వహిస్తామన్నారు. ఆసక్తిగల వారు వేలంలో పాల్గొని సదరు వాహనాలను పాడుకోవల్సిందిగా ఎస్సై కోరారు.

## ఘనంగా డాక్టర్ వైఎస్సార్ 75వ జయంతి వేడుకలు

### అరాచకాలు ఆపి అభివృద్ధి చేసి చూపించండంటూ మాజీ ఎమ్మెల్యే హితవు

కొత్తూరు, జూలై 8 ప్రభాతవార్త



వైకాపా నేతలపై అరాచకాలను ఆపి రాష్ట్ర అభివృద్ధి గురించి ఆలోచించాలని పాతపట్నం వైకాపా మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి ధ్వజమెత్తారు. సోమవారం రెల్లివీధికి ఆనుకుని ఉన్న ప్రధాన రహదారి మార్గంలో రోడ్డు ప్రక్కన ఉన్న డాక్టర్ వైఎస్సార్ విగ్రహం వద్ద స్థానిక వైకాపా నేతలు ఏర్పాటు చేసిన 75వ వైఎస్సార్ జయంతి వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలుగు నేలపై సంక్షేమ పునాదులు నిర్మించి ప్రజల గుండెల్లో చెదరని జ్ఞాపకంగా నిలిచిపోయిన వ్యక్తి మన వైఎస్సార్ అని ఆమె గుర్తు చేశారు. మాట తప్పని, మడమ తిప్పని యోధుడు, అపర భగీరథుడు, రైతు బాంధవుడు, మహానేత దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి వేడుకలు జరుపుకోవడం మన పూర్వ జన్మ సుకృతమని ఆమె కొనియాడారు. వైకాపా ప్రభుత్వ హయాంలో రైతు భరోసా, అమ్మఒడి, చేయూత, ఆసరా వంటి పథకాలతో జగనన్న సంక్షేమాన్ని పరుగులు పెట్టిస్తే కూటమి నేతలు కుర్చీలకే పరిమితమయ్యారని ఆమె వ్యాఖ్యానించారు. అంతకంటే ముందు డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాల వేసి జోహార్ వైఎస్సార్ అంటూ పెద్దఎత్తున నినాదాలు చేస్తూ నివాళులు అర్పించారు. అలాగే కేక్ కట్ చేసి అందరికీ మిఠాయిలు పంచిపెట్టారు. స్థానిక సామాజిక ఆసుపత్రిలో పలువురు రోగులకు పండ్లు, రొట్టెలు పంచిపెట్టారు. కార్యక్రమంలో కొత్తూరు ఎంపీపీ ఎస్.సావిత్రి, జెడ్పీటీసీ కామక భాగ్యవతి, వైకాపా నేత జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ తోట నందకుమార్, హిరమండలం ఎఎంసి మాజీ చైర్మన్ ప్రతినిధి గోగుల వరప్రసాద్ నాయుడు, వైకాపా నేతలు కలమట రమేష్, బూర్లె శ్రీనివాసరావు, యడ్ల గోవిందరావు, ఎన్.వైకుంఠరావులతో పాటు పలువురు వైకాపా కార్యకర్తలు పాల్గొన్నారు.

## పల్లెలు నిజమైన అభివృద్ధి ద్వారానే వైఎస్సార్‌కు నిజమైన నివాళి

### మాజీ శాసనసభాపతి తమ్మినేని సీతారాం



ఆముదాలవలస, జూలై 8 ప్రభాతవార్త

తెలుగు ప్రజల గుండెల్లో వెలుగు కిరణమై శాశ్వత స్థానాన్ని అందుకున్న మహనీయుడు స్వర్గీయ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అని మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం పేర్కొన్నారు. సోమవారం పట్టణంలో వైఎస్సార్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా దివంగత ముఖ్యమంత్రి విగ్రహానికి పార్టీ శ్రేణులతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం తమ్మినేని వైఎస్సార్ కేడర్‌తో కలిసి కేక్ కట్ చేసి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం తమ్మినేని మాట్లాడారు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ప్రజలు ఎప్పటికీ మరువలేని మహాగొప్ప వ్యక్తి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. ఖద్దరు లాల్చి, మొహంలో చెరగని చిరునవ్వు, ఓదార్చే తత్వం, అప్యాయత, పలకరింపు, వీటన్నింటికీ ట్రేడ్‌మార్క్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డిగా తమ్మినేని అభివర్ణించారు. ప్రతి పేదవాడి కన్నీళ్ల అర్ధం గ్రహించి అందుకు అనుగుణమైన పథకాలతో వాళ్ల బాధలన్నీ తీర్చిన కల్పవల్లిగా కొనియాడారు. పేదలన్నా, రైతులన్నా ఆయనకెందుకో ఎనలేని ప్రేమ ఉండేదన్నారు. ప్రాజెక్టులు నిర్మించాలని, రైతులకు సాగునీరు అందించాలనే అభిలాష ఉండేదన్నారు. అదే రాజశేఖర్‌రెడ్డికి అధికారాన్ని కట్టబెట్టిందన్నారు. వైఎస్సార్ పాదయాత్ర ప్రజల హృదయాలకు దగ్గర చేసిందన్నారు. రైతన్నల పట్ల ఆయనకున్న చిత్తశుద్ధి నేటి తరం రాజకీయ నాయకులందరికీ ఆదర్శం, ఆచరణీయం అన్నారు. అదే విధంగా పార్టీ శ్రేణులకు సహనం పాటించాలని ఆయన కోరారు. అదే విధంగా కార్యకర్తలకు పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కోట గోవిందరావు, ప్రొఫెసర్ చింతాడ రవికుమార్, బొడ్డేపల్లి నారాయణరావు, పొన్నాడ చిన్నారావు, పప్పల రమేష్‌కుమార్, ఖండాపు గోవిందరావు, చింతాడ సింహాచలం, వైకాపా అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్సార్‌కు ఘన నివాళులు

రాజాం, జూలై 8 ప్రభాతవార్త



డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 75వ జయంతిని పురస్కరించుకుని స్థానిక ఎంపీడీఓ కార్యాలయం ప్రక్కన ఉన్న వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఘనత ఆయనకే చెందిందని తెలిపారు. అలాగే 108, 104 అంబులెన్స్‌లు ప్రవేశపెట్టిన ఘనత ఆయనకే దక్కిందని వాఖ్యానించారు. అనంతరం అందరికీ మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో వేంపల లక్ష్మణరావు, విశ్రాంతి ఉపాధ్యాయులు బాబ్జి, వెంకట్‌నాయుడు, మంతపూడి శంకరరావు, ఓలేటి గణపతిరావు, జెసిబి శ్రీను, కుప్పిలి ప్రసాద్ (డ్రైవర్), వైఎస్సార్ కార ్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# శ్రీకాకుళం వార్త



## పేదవాడి గుండెచప్పుడు వైఎస్సార్



### ఎంపీపీ ఉమామల్లేశ్వరరావు

కోటబొమ్మాళి, జూలై 8 ప్రభాతవార్త

రైతులకు ఏం కావాలో, మహిళలకు ఏం చేయాలో, విద్యార్థులను ఎలా తీర్చిదిద్దాలో, రోగులకు ఎలా ఆదుకోవాలో ఆయనకే తెలుసు. సమాజంలో ఉన్న ప్రతి వర్గం అవసరాలు, వాటిని ఎలా తీర్చాలో ఆయనకు మాత్రమేచెల్లింది. అందుకు ఆయన మనసున్న మహానేతగా అయ్యారని మండల పరిషత్ అధ్యక్షుడు రోణంకి ఉమామల్లేశ్వరరావు, జెడ్పీటీసీ దుబ్బ వెంకటరావు అన్నారు. సోమవారం స్వర్గీయ వైఎస్సార్ 75వ జయంతి సందర్భంగా స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఎదురుగా ఉన్న రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంక్షేమమే ధ్యేయంగా, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా అహర్నిశలు శ్రమించి రైతు బాంధవుడిగా, ఆపదలో ఉన్న ప్రజానీకానికి అపద్భాంధవుడిలా వెలగొందిన రాజన్న నీవియే మా కన్నీటి నీరాజనం. నీ మార్గంలో అడుగులు వేసుకుంటూ ముందుకెళతాం, ప్రజల కష్టాలను, కన్నీళ్లను తుడిచేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ దుక్క రోజా రామకృష్ణ పార్టీ నాయకులు అన్నెపు రామారావు, సంపతిరావు హేమసుందరరాజు, పేడాడ వెంకటరావు, కాళ్ల సంజీవరావు, మెట్ట సింహాచలం, హనుమంతు గోవిందరావు, సింగుపురం వినోద్, పూజారి సత్యం, బమ్మిడి గణపతిస్వామి, కల్లి విశ్వనాథరెడ్డి, రాము తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్సార్ మరణం రాష్ట్రషానికి తీరని లోటు

### మాజీ ఎఎంసి వైస్ చైర్మన్ పొట్నూరు లక్ష్మణరావు

వీరఘట్టం, జూలై 8 ప్రభాతవార్త



దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి మరణం రాష్ట్రానికి తీరని లోటని మాజీ ఏఎంసి వైస్ చైర్మన్ పొట్నూరు లక్ష్మణరావు అన్నారు. సోమవారం వైఎస్సార్ 75వ జయంతి కార్యక్రమాన్ని పురస్కరించుకుని మండలంలోని తెట్టంగి గ్రామంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేస్తూ ఘనంగా నివాళులర్పించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. రాష్ట్రానికి ఎంతో మేలు చేయడమే కాకుండా, బడుగు బలహీన వర్గాలకు అనేక సంక్షేమ కార్యక్రమాలను నిర్వహించి అందరి గుండెల్లో పదిలంగా నిలిచారని ఆయన అన్నారు. 108, జలయజ్ఞం, ఫీజు రియంబర్స్‌మెంట్ వంటి ఎన్నో అద్భుతమైన పథకాలను తీసుకు వచ్చి అందరిలో అందరివాడిగా ప్రత్యేక ముద్రను కనబరుచుకున్నారని ఆయన అన్నారు. ఇప్పటికి కూడా వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రజల గుండెల్లో ఉన్నారని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ప్రతినిధి సతివాడ చిన్నమనాయుడు, వైస్ సర్పంచ్ పొట్నూరు పరిశినాయుడు, సర్పంచ్ ప్రతినిధి ఏలియా, తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 75వ జయంతి



పాతపట్నం, జూలై 8 ప్రభాతవార్త

తెలుగు నేలపై సంక్షేమ పునాదులు నిర్మించి ప్రజల గుండెల్లో చెదరని జ్ఞాపకంగా నిలిచిపోయిన మాట తప్పని, మడమ తిప్పని యోధుడు, అపర భగీరధుడు, రైతు బాంధవుడు, మహానేత దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 75వ జయంతి సందర్భంగా పాతపట్నం నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి మండల వైసీపీ శ్రేణులతో కలిసి మండల కేంద్రంలోని వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం మహానేత అందించిన విశేష సేవలను గూర్చి వివరించారు. భాగంగా కేక్ కట్ చేసి పలువురికి పంచిపెట్టారు. తర్వాత పాతపట్నంలోని ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రంలోని రోగులకు పండ్లు పంచిపెట్టారు.

## ప్రజలు దేవున్ని ఎన్నుకున్నారు

బూర్జ, జూలై 8 ప్రభాతవార్త



రాష్ట్రంలో గత ఐదేళ్ల కాలంలో దుర్భరమైన జీవితాన్ని అనుభవించిన ప్రజలు భవిష్యత్తులో బంగారు బాటలు వేసుకునేందుకు దేవుడిని ఎన్నుకున్నారని మండల తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు పిల్లా కన్నంనాయుడు అన్నారు. సోమవారం వరి పంటల కోసం ప్రభుత్వం అందించిన ఎరువులను రైతులకు ఆయన చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన రైతు బాంధవుడైన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రైతుల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తున్నారన్నారు. రానున్న రోజుల్లో రాష్ట్ర ప్రజలు భయపడాల్సిన అవసరం లేదని రైతులు, యువతీ యువకులు విద్యార్థులు, ఉద్యోగులు, కూలీలు నిరుపేదలు వంటి అన్ని రంగాల వారి జీవితాలు బాగుపడతాయన్నారు. దేశంలో ఏ ముఖ్యమంత్రి నేటి వరకు సూర్యోదయ సమయానికి లబ్ధిదారుల ఇంటకి వెళ్లి పెన్షన్ అందించడం చూడలేదన్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు తెలుగుదేశం పార్టీ నాయకులు మేడి ప్రసాదరావు, నునగొప్పల వాసుదేవరావు, సైరిగాప ఆనందరావు, వ్యవసాయశాఖ సిబ్బంది, రైతులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కొత్త ఇసుక విధానంతోనే పేదవాడి సొంత ఇంటి కల సాకారం సాధ్యం

కొత్తూరు, జూలై 8 ప్రభాతవార్త



కొత్త ఇసుక పాలసీతోనే పేదవాడి సొంత ఇంటికల సాధ్యమవుతుందని పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు అన్నారు. సోమవారం మండలంలోని వంశధార నదీ తీర గ్రామం అంగూరు ఇసుక ర్యాంపు వద్ద ప్రభుత్వం కొత్తగా తీసుకు వచ్చిన ఉచిత ఇసుక పాలసీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎంజీఆర్ మీడియాతో మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వ హయాంలో ఇసుక పాలసీ విధానాల గురించి వివరిస్తూ ఇసుక బకాసులను పెంచి పోషించి లక్షలాది మంది భవన నిర్మాణ కార్మికుల పొట్టకొట్టి వలసల బాట పట్టించిన ఘనత వారికే దక్కిందని ఆగ్రహం వ్యక్తం చేస్తూ గత ప్రభుత్వం విధానాలను ఉతికి ఆరేశారు. కొత్త ఇసుక పాలసీలో ప్రభుత్వం ఒక టన్ను ఇసుక కేవలం రూ.340లకే అందించి వలసల బాట పట్టిన భవన నిర్మాణ కార్మికులను తిరిగి సొంతూళ్లకు రప్పించే ఆలోచనలు చేస్తుందన్నారు. తద్వారా భవన నిర్మాణ రంగాన్ని తిరిగి పరుగులు పెట్టిస్తుందన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక మరియు నియోజకవర్గ తెదేపా నేతలు, కార్యకర్తలతో పాటు కొత్తూరు తహశీల్దార్, ఎంపీడీఓలు కూడా పాల్గొన్నారు.

## ఘనంగా రాజశేఖర్‌రెడ్డి జయంతి

సంతబొమ్మాళి, జూలై 8 ప్రభాతవార్త

దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 75వ జయంతి వేడుకలు సంతబొమ్మాళి మండలంలో సోమవారం ఘనంగా జరిగాయి. మండల కేంద్రం తహశీల్దార్ కార్యాలయం ఆవరణలో ఉన్న రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పీఏసిఎస్ అధ్యక్షులు కెల్లి జగన్నాయకులు (గోవింద్) ఆధ్వర్యంలో పలువురు వైసీపీ నాయకులు పూలమాలలు వేసి అంజలి ఘటించారు. అలాగే నౌపడలో ఉన్న రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి స్థానిక సర్పంచ్ ప్రతినిధి పిలక రవికుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచి మరుపరాని మహానేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అని పలువురు నేతలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ప్రతినిధులు పొందల రామకృష్ణ, నక్క భీమారావు, వాదల దుర్గారావు, కళింగపట్నం నాగరాజు, సూరాడ రాజారావు, లోపింటి రాములు తదితరులు పాల్గొన్నారు.

**CHANGE OF SURNAME**

I, KUSUMURU PADMA W/o KUSUMURU GANAPATI RAO, age :52 years R/o Santhabommali village, Santhabommali Mandalam, Srikakulam dist. A.P. Have changed my name from TALAGAPU PADMA to KUSUMURU PADMA W/o KUSUMURU GANAPATI RAO. The both names are one and same to me, this is inform to all public vide affidavit dated:06.07.2024 for all purpose.

9-7pg10.qxd:9-7pg10.qxd 1/1/02 5:51 AM Page 1



# ఛాంపియన్ ట్రోఫీకి నో!




## ఫిబ్రవరి 19 నుండి మార్చి 9 వరకూ టోర్నీ

### భారత్ షాక్‌తో టెన్షన్‌లో పాక్

### దాయాది దేశానికి వెళ్లేందుకు ఇష్టపడని కేంద్రం

**న్యూఢిల్లీ:** ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) టీ 20 వరల్డ్ కప్-2024 ముగిసింది. ఇప్పుడు ఐసిసి తన తదుపరి టోర్నమెంట్ కోసం సన్నాహాలు ప్రారంభించింది. ఇందులో భాగంగా ఐసిసి టోర్నమెంట్ ఛాంపియన్స్ ట్రోఫీకి సంబంధించిన ఏర్పాట్లు చేస్తోంది. ఈ ఛాంపియన్స్ ట్రోఫీ-2025కు పాకిస్థాన్ ఆతిథ్యం ఇవ్వనుంది. ఇందు కోసం పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (సిసిబి) ఎలాంటి లోటుపాట్లను అనుమతించ దలుచుకో లేదు. ఈ క్రమంలో పాకిస్థాన్ క్రికెట్ బోర్డు కరాచీ, లాహోర్, రావల్పిండిలోని తన స్టేడియంలను మరమ్మతు చేయడం ప్రారంభించింది. దీని కోసం ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్‌కు షెడ్యూల్ ప్రతిపాదనను కూడా పంపించింది. దీని ప్రకారం ఈ ఛాంపియన్స్ ట్రోఫీ టోర్నీ 2025 ఫిబ్రవరి 19వ తేదీ నుండి నుండి మార్చి 9వ తేదీ వరకూ జరగనున్నాయి. ఈ నేపథ్యంలో భారత్, పాకిస్థాన్‌ల మధ్య లాహోర్‌లో మ్యాచ్ జరగనుంది. ఈ టోర్నీ కోసం టీమిండియా పాకిస్థాన్‌కు వచ్చేలా చేసేందుకు పాకిస్థాన్ క్రికెట్ బోర్డు శాయశక్తులా ప్రయత్నిస్తోంది. ఇంతలోనే పాకిస్థాన్‌కు భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు పెద్ద షాక్ ఇచ్చింది. దీంతో పాకిస్థాన్ క్రికెట్ బోర్డు టెన్షన్‌లో పడినట్లు సమాచారం. క్రికెట్‌లో భారత్ జట్టు అత్యున్నత స్థాయిని కలిగి ఉంది. టోర్నమెంట్‌లో టీమిండియా ఎక్కడ ఆడినా కరెన్సీ వర్షం కురుస్తుంది. ప్రస్తుతం ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోతున్న పాకిస్థాన్ క్రికెట్ బోర్డు ఈ అవకాశాన్ని వదులుకోవాలను కోవడం లేదు.

అందుకే ఛాంపియన్స్ ట్రోఫీ కోసం టీమిండియా పాకిస్థాన్‌కు వచ్చేలా తన శాయశక్తులా ప్రయత్నాలు చేస్తోంది. ఇందులో భాగంగానే భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డ్‌ను ఒప్పించేందుకు ఒకే వేదికలో మ్యాచ్‌లను ఆడించేందుకు ప్లాన్ చేసింది. ఇది ఇలా ఉండగా, టీమిండియాను పాకిస్థాన్‌కు పంపించేందుకు భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డుకు సుతారమూ ఇష్టం లేదు. ఛాంపియన్ ట్రోఫీకి సంబంధించి పాకిస్థాన్ క్రికెట్ బోర్డు భారత్ క్రికెట్ బోర్డుతో ఇంకా ఎటువంటి చర్చలూ జరపలేదు. అయితే అక్కడకు టీమిండియా వెళ్లేందుకు ఆసక్తి లేదనేటట్లు ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్‌కు భారత్ క్రికెట్ బోర్డు సూచించినట్లు తెలుస్తోంది. అయితే ఈ అంశంపై తుది నిర్ణయం కేంద్ర ప్రభుత్వంపై ఆధారపడి ఉంటుందని తెలిపింది. కేంద్ర ప్రభుత్వం కూడా టీమిండియాను పాకిస్థాన్‌కు పంపేందుకు ముందుకు వచ్చే అవకాశాలు ఎంతమాత్రం కనిపించడం లేదు.

టీమిండియా పాకిస్థాన్‌కు వెళ్లకపోవడానికి రెండు దేశాల మధ్య ఉన్న సంబంధాలే ప్రధాన కారణం. భారత్, పాకిస్థాన్ మధ్య చాలా కాలంగా వైరం కొనసాగుతోంది. భారత్‌లో తీవ్రవాద కార్య కలాపాలకు పాల్పడుతున్న నేపథ్యంలో అన్ని సంబంధాలను రద్దు చేయాలని కేంద్రం గతంలోనే నిర్ణయించింది. ఈ పరిస్థితుల్లో టీమిండియా ఆటగాళ్ల భద్రతపై భారత్ ప్రభుత్వం ఆందోళన చెందుతోంది. అందువల్లే ఇప్పుడు ఈ రెండు దేశాల మధ్య ద్వైపాక్షిక సిరీస్‌లు జరగడం లేదు. 2008 నుండి భారత్ జట్టు పాకిస్థాన్‌లో పర్యటించ లేదు. గత 16 ఏళ్లలో రెండు జట్ల మధ్య ఒకే ఒక సిరీస్ జరిగింది.



## పాక్‌లో ముక్కోణపు సిరీస్

### దక్షిణాఫ్రికా, న్యూజిలాండ్ పర్యటన ఖరారు

**న్యూఢిల్లీ:** వన్డేల్లో ముక్కోణపు సిరీస్ (ట్రై సిరీస్) చాలా ఏళ్ల తర్వాత మళ్లీ ఇప్పుడు జరగనుంది. టీ 20 క్రికెట్ ఎక్కువైన తర్వాత వన్డేల పైనే ఆసక్తి చూపించడం మానేశారు. దీంతో ట్రై సిరీస్‌ను ఎవరూ పెద్దగా పట్టించుకోవడం లేదు. అయితే ఈ ట్రయాంగిల్ సిరీస్‌కు పాకిస్థాన్ క్రికెట్ బోర్డు మళ్లీ శ్రీకారం చుట్టింది. పాక్ వేదికగా 2025లో న్యూజిలాండ్, దక్షిణాఫ్రికాతో ముక్కోణపు రిసీస్‌ను నిర్వహించాలని నిర్ణయించింది. ఈ విషయాన్ని పాకిస్థాన్ క్రికెట్ బోర్డు అధికారికంగా వెల్లడించింది. కాగా ఛాంపియన్స్ ట్రోఫీకి ముందు ఫిబ్రవరి నెలలో ఈ సిరీస్ జరగనుంది. ఈ ముక్కోణపు సిరీస్‌కు షెడ్యూల్‌ను కూడా పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (పిసిబి) ప్రకటించింది. ఈ సిరీస్‌లో భాగంగా మొత్తం 4 మ్యాచ్‌లు జరగనున్నాయి. ఫిబ్రవరి 8వ తేదీన నుండి 14వ తేదీ వరకూ ఈ మ్యాచ్‌లు జరుగుతాయి. ఒక్కో జట్టు మిగిలిన రెండు జట్లపై ఒక్కో మ్యాచ్ ఆడుతుంది. ఫిబ్రవరి 8వ తేదీన పాకిస్థాన్‌లోని ముల్తాన్‌లో పాక్-న్యూజిలాండ్ మధ్య మొదటి మ్యాచ్ జరగనుంది. అలాగే 10వ తేదీన ముల్తాన్‌లో న్యూజిలాండ్-దక్షిణాఫ్రికాకు మధ్య, 12వ తేదీన పాకిస్థాన్-దక్షిణాఫ్రికాకు మధ్య మ్యాచ్‌లు జరగనున్నాయి. ఇక ఫిబ్రవరి 14వ తేదీన ఫైనల్ జరుగుతుంది. ఛాంపియన్స్ ట్రోఫీకి ప్రాక్టీస్‌గా పాకిస్థాన్ క్రికెట్ బోర్డు ఈ ముక్కోణపు సిరీస్‌ను ఏర్పాటు చేసినట్లు తెలుస్తోంది. మరోపక్క ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసిసి) షెడ్యూల్ ప్రకారం పాకిస్థాన్ వేదికగా 2025 ఛాంపియన్స్ ట్రోఫీ జరగాల్సి ఉంది. 2017 తర్వాత మొదటిసారి ఈ ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ టోర్నీ నిర్వహించనున్నారు. పాకిస్థాన్ క్రికెట్ బోర్డు ఛైర్మన్ మొహ్సిన్ నఖ్వీ, క్రికెట్ సౌతాఫ్రికా (సిఎస్ఎ) ఛైర్మన్ మిస్టర్ లాసన్ నైడూ, న్యూజిలాండ్ క్రికెట్ (ఎన్‌జెడ్‌సి) ఛైర్మన్ మిస్టర్ రోజర్ ట్వోస్ కలిసి మార్చి 15వ తేదీన చర్చలు జరిపారు. ఈ చర్చల్లో పాక్ క్రికెట్ బోర్డు ట్రై సిరీస్‌ను ప్రతిపాదించింది. కాగా పాకిస్థాన్ చివరిసారిగా 2008లో బంగ్లాదేశ్‌లో ముక్కోణపు సిరీస్‌లో ఆడింది. ఈ సిరీస్‌లో భారత్, పాకిస్థాన్, బంగ్లాదేశ్ జట్లు తలపడ్డాయి.



## పవర్ లిఫ్టింగ్‌లో తెలంగాణ అమ్మాయికి స్వర్ణం

**న్యూఢిల్లీ:** అంతర్జాతీయ పోటీల్లో సత్తా చూపిన తెలంగాణ అమ్మాయికి పసిడి పతకం లభించింది. దక్షిణాఫ్రికాలోని పోచఫ్‌స్ట్రోమ్ వేదికగా జరుగుతున్న అంతర్జాతీయ పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్ టోర్నీలో మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన గిరిజన అమ్మాయి తేజావత్ సుకన్యాబాయి స్వర్ణ పతకాన్ని సాధించింది. మహిళల 76 కిలోల విభాగంలో పోటీ పడ్డ సుకన్య భారత్ దేశానికే కీర్తి ప్రతిష్టలు తీసుకొచ్చింది.

## ప్యారిస్ డైమండ్ లీగ్‌లో రికార్డు బద్దలు కొట్టిన అవినాష్




**న్యూఢిల్లీ:** భారత్ స్టీపుల్ ఛేజ్ రన్నర్ అవినాష్ సేబుల్ ప్యారిస్ డైమండ్ లీగ్ బద్దలు కొట్టాడు. పారిస్‌లో జరిగిన పురుషుల 3000 మీటర్ల పందెంలో అవినాశ్ కెరీర్‌లోనే అత్యుత్తుమ ప్రదర్శన కనపరిదాడు. ఈ పందెంలో 8 నిముషాల 9.91 సెకన్లలో ఆరవ స్థానంలో నిలిచి తన స్వంత 3000 మీటర్ల స్టీపుల్‌ఛేజ్ జాతీయ రికార్డును బద్దలుకొట్టాడు. 29 ఏళ్ల అవినాష్ 2022లో తన మునుపటి మార్కు 8:11.20ని దాదాపు ఒకటిన్నర సెకన్ల తేడాతో ఈ సారి మెరుగ్గా చేశాడు. కెన్యాకు చెందిన అమెస్ సెరెమ్ 8:02.36ని ఫొటో ఫినిష్ చేసిన తర్వాత ఇథియోపియాకు చెందిన అబ్రమ్ సిమ్ వ్యక్తిగత సమయం 8:02.36తో మొదటి స్థానంలో నిలిచాడు. మరోకెన్యా, అబ్రహం కిబివోట్ 2023 ప్రపంచ ఛాంపియన్‌షిప్ కాంస్య పతక విజేత మరియు 2022 కామన్‌వెల్త్ గేమ్స్‌లో స్వర్ణ విజేత 8:06.70 సమయంతో మూడోస్థానంలో నిలిచాడు.

## వరల్డ్ ఛాంపియన్‌లో పాక్ జైత్ర యాత్ర

### ఇంగ్లండ్‌పై నాల్గవ విజయం

**న్యూఢిల్లీ:** వరల్డ్ ఛాంపియన్‌షిప్ ఆఫ్ లెజెండ్స్-2024 టోర్నీలో పాకిస్థాన్ ఛాంపియన్స్ జైత్ర యాత్ర కొనసాగుతోంది. ఈ మెగా టోర్నీలో భాగంగా ఎడ్జ్‌బాస్టన్ వేదికగా ఇంగ్లండ్ ఛాంపియన్స్‌తో జరిగిన మ్యాచ్‌లో 79 పరుగుల తేడాతో పాకిస్థాన్ ఘన విజయం సాధించింది. కాగా పాక్‌కు ఇది వరుసగా నాలుగో విజయం కావడం విశేషం. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన పాకిస్థాన్ నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 196 పరుగులు చేసింది. పాక్ బ్యాటర్లలో షోయాబ్ మక్సూద్ 64 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలవగా, షోయబ్ మాలిక్ 21 పరుగులు చేశాడు. ఇంగ్లండ్ బౌలర్లలో మీకర్ 2 వికెట్లు పడగొట్టగా, మాగ్‌డి, స్కోఫీల్డ్ తలా వికెట్ సాధించారు. ఇక 197 పరుగుల భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన ఇంగ్లండ్ 117 పరులకే కుప్పకూలింది. పాక్ బౌలర్లలో స్పిన్నర్ అజ్మల్ 4 వికెట్లతో ఇంగ్లండ్ పతనాన్ని శాంసించగా, రజాక్ రెండు, సోహైల్ ఖాన్, మాలిక్ తలా వికెట్ సాధించారు. ఇంగ్లండ్ బ్యాటర్లలో వికెట్ కీపర్ బ్యాటర్ ఫిల్ మాస్టర్డ్ 30 పరుగులతో అధిక స్కోరు చేసిన ప్లేయర్‌గా నిలిచాడు.

## యూరో కప్‌లో సెమీస్ బెర్తులు ఖరారు



**న్యూఢిల్లీ:** జర్మనీ వేదికగా జరుగుతున్న యూరో కప్ ఫుట్‌బాల్ టోర్నీ-2024లో సెమీ ఫైనల్ బెర్తులు అధికారికంగా ఖరార య్యాయి. స్విట్జర్లాండ్‌తో ఆఖరి వరకూ ఉత్కంఠ భరితంగా సాగిన మ్యాచ్‌లో విజయం సాధించిన ఇంగ్లండ్ మూడో జట్టుగా సెమీస్‌కు అర్హత సాధించింది. అలాగే మరో మ్యాచ్‌లో టర్కీని ఓడించి నెదర్లాండ్స్ నాలుగో జట్టుగా సెమీస్‌లోకి అడుగుపెట్టింది. ఇంగ్లండ్-స్విడ్జర్లాండ్ మ్యాచ్ నిర్ణీత సమయానికి 1-1తో సమమైంది. కానీ పెనాల్టీ షూటౌట్‌లో ఇంగ్లండ్ 5 గోల్స్ చేయగా, స్విస్ జట్టు 3 గోల్స్‌కే పరిమితమై ఓటమి చవి చూసింది. మరోవైపు నాలుగో క్వార్టర్స్ మ్యాచ్‌లో నెదర్లాండ్స్ 2-1తో టర్కీని ఓడించింది. కాగా యూరో కప్ సెమీ ఫైనల్స్‌లో నెదర్లాండ్స్ అడుగు పెట్టడం 20 ఏళ్ల తర్వాత ఇదే తొలిసారి కావడం గమనార్హం. ఇక సెమీ ఫైనల్స్ బెర్తులకు ఇప్పటికే ఫ్రాన్స్, స్పెయిన్‌లు ఖరారు చేసుకున్నాయి. ఇక ఈ నెల 9వ తేదీన జరిగే తొలి సెమీ ఫైనల్లో స్పెయిన్-ఫ్రాన్స్, 10వ తేదీన జరగనున్న రెండో సెమీఫైనల్లో ఇంగ్లండ్-నెదర్లాండ్స్ మధ్య పోటీ జరగనున్నాయి.

# ఉద్యోగ కల్పనపై నిర్మలమ్మ ఫోకస్!

**న్యూఢిల్లీ, జులై 8:** జులై 22వ తేదీ నుంచి పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ప్రారంభమై, ఆగస్టు 12 వరకు జరగనున్నాయి. అయితే 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి పూర్తిస్థాయి బడ్జెట్‌ను జులై 23న లోక్‌సభలో ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టనున్నట్లు పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజుజు ఇటీవలే వెల్లడించారు. త్వరలో ప్రవేశపెట్టనున్న యూనియన్ బడ్జెట్‌లో గ్రామీణ ఆర్థిక వ్యవస్థ, ఉద్యోగాల కల్పన వంటి వాటికి అధిక ప్రాధాన్యం ఇచ్చే అవకాశం ఉందని ఆర్థికవేత్తలు చెబుతున్నారు.

అంతేకాకుండా ప్రభుత్వం మధ్యంతర బడ్జెట్‌లో నిర్ణయించిన జిడిపిలో 5.1శాతం ద్రవ్యలోటు లక్ష్యానికి కట్టుబడి ఉంటుందని దీర్ఘకాలిక ఆర్థిక విధానానికి



సంబంధించిన విస్తారమైన ప్రకటన చేసే అవకాశం ఉందని పేర్కొన్నారు. లేబర్ ఇంటెన్సివ్ మాన్యుఫాక్చరింగ్, సూక్ష్మ,చిన్న, మధ్యతరహా పరిశ్రమల వృద్ధి ద్వారా ఉద్యోగ కల్పన ఉంటుందని భారతదేశ ప్రధాన ఆర్థిక వేత్త శాంతను సేన్ గుప్తా పేర్కొన్నారు. భారత ఆర్థిక వ్యవస్థ ఈ యేడాది వేగంగా వృద్ధి చెందుతున్నప్పటికీ, ఉద్యోగాల కల్పనలో మాత్రమే వెనకబడింది. రాబోయే దశాబ్దంలో 7శాతం జిడిపి వృద్ధి కూడా ఉద్యోగ అవసరాలను పూర్తిగా తీర్చలేకపోవచ్చని ప్రముఖ ఆర్థిక వేత్త ఒక నోట్ ద్వారా తెలిపారు. 7శాతం వృద్ధిరేటు 80 లక్షల నుంచి 90 లక్షల ఉద్యోగాలను సృష్టిస్తుంది. నిజానికి కావాల్సిన ఉద్యోగాలతో పోలిస్తే ఇది చాలా తక్కువని అభిప్రాయపడ్డారు. ఈ యేడాది జరిగిన జాతీయ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ సొంతంగా మెజారిటీ సాధించడంలో విఫలమైంది. మిత్రపక్షాల సహాయంతో తిరిగి అధికారంలోకి వచ్చింది. పోస్ట్ పోల్ సర్వేలు నిరుద్యోగం, ద్రవ్యోల్బణం వంటి కారణంగానే బిజెపి అనుకున్న లక్ష్యం చేరుకోలేకపోయిందని వెల్లడించాయి. అంతేకాకుండా ప్రతిపక్షం కూడా దేశంలో నిరుద్యోగ సమస్య గురించి చెబుతూనే ఉంది. కాబట్టి రాబోయే బడ్జెట్‌లో ఉద్యోగ కల్పనకు అనుగుణంగా ఉండే ప్రతిపాదనలు చేసే అవకాశం ఉందని తెలుస్తోంది.

## జెరోదాలో మళ్లీ సాంకేతిక సమస్య..

**న్యూఢిల్లీ, జులై 8:** ప్రముఖ స్టాక్ బ్రోకరేజ్ ప్లాట్‌ఫామ్ జెరోదాలో మరోసారి సాంకేతిక సమస్య తలెత్తింది. దీంతో యూజర్లు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. కంపెనీ దృష్టికి తీసుకెళ్లేందుకు సోషల్ మీడియావేదికగా తమ అసహనాన్ని వెలిబుచ్చుతున్నారు. యాప్‌లో సోమవారం ఉదయం ప్లేస్ చేసిన ఆర్డర్లు ఎగ్జిక్యూట్ కాలేదని జెరోదా యూజర్లు ఫిర్యాదు చేశారు. క్యాన్సిల్ చేసి డబ్బు వాపస్ తీసుకోవడానికి వీలు కాలేదని తెలిపారు. ఆర్డర్ ప్రాసెసింగ్‌లో ఉన్నందున డబ్బు ఉపసంహరించుకోలేరని చూపినట్లు వివరించారు. వీటికి సంబంధించిన స్క్రీన్‌షాట్లను యూజర్లు సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తున్నారు. దీంతో జెరోదా కీవర్డ్ ప్రస్తుతం సోషల్ మీడియాలో ట్రెండింగ్‌లో ఉంది. సాంతికేక సమస్య తలెత్తినట్లు జెరోదా సైతం ధ్రువీకరించింది. తమ యూజర్లలో కొంతమంది ఆర్డర్ స్టేటస్‌ను కొంతసేపు తెలుసుకోలేకపోయారని తెలిపింది. ఈ సమస్యను పరిష్కరించామని వెల్లడించింది. ఇప్పుడంతా సజావుగానే సాగుతోందని తెలిపింది. సమస్య తలెత్తిన ఆర్డర్ల స్టేటస్‌లను




అప్‌డేట్ చేస్తున్నట్లు పేర్కొంది. ఈ సమస్యపై విచారణ వ్యక్తం చేసిన సంస్థ, యూజర్లకు క్షమాపణలు చెప్పింది. గత తొమ్మిది నెలల్లో జెరోదాలో ఇలా సాంకేతిక సమస్యలు తలెత్తడం ఇది ఆరోసారి. జూన్‌లో యూజర్లు రెండు సార్లు సమస్యను ఎదుర్కొన్నారు. కొన్నిసార్లయితే, అసలు యాప్ పనిచేయకుండా పోయింది. జూన్ 3న మార్కెట్లు రికార్డు గరిష్టాల వద్ద ట్రేడింగ్ మొదలుపెట్టాయి. ఆ రోజు కూడా జెరోదాలో సమస్య తలెత్తింది. దీంతో యాప్ పనితీరుపై యూజర్లు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు.


## పాక్ స్టాక్ ఎక్ఛేంజ్‌లో భారీ అగ్ని ప్రమాదం..



**ఇస్లామాబాద్, జులై 8:** కరాచీలోని పాకిస్థాన్ స్టాక్ ఎక్ఛేంజ్ (పిఎస్ఎక్స్) భవనంలో పెద్ద అగ్ని ప్రమాదం జరిగింది. 4వ అంతస్తులో భారీగా మంటలు చెలరేగినట్లు తెలిసింది. అగ్నిమాపక దళానికి చెందిన పలు వాహనాలు మంటలను ఆర్పే పనిలో ఉన్నాయి. ఈ నేపథ్యంలో ట్రేడింగ్ కార్యకలాపాలు నిలిపివేసినట్లు నివేదికలు వెలువడ్డాయి. కరాచీ స్టాక్ ఎక్ఛేంజ్ వెబ్‌సైట్ కూడా కార్యకలాపాలు నిలిపివేసినట్లు పేర్కొంది. ఈ ప్రమాదం నుంచి వ్యాపారులందరూ సురక్షితంగా రక్షించబడినట్లు వార్తలు వచ్చాయి. పరిస్థితి అదుపులో ఉందని, ఉద్యోగులు తమ కార్యాలయాల్లోకి తిరిగి వెళ్లేందుకు అనుమతించామని ఎక్ఛేంజ్ నోటీసులో తెలిపింది. షెడ్యూల్ ప్రకారం తిరిగి ట్రేడింగ్ ప్రారంభమైనట్లు వెల్లడించింది. అయితే అనేక బ్రోకరేజ్ సంస్థలు పలు సమస్యలను ఎదుర్కొంటున్నట్లు రిపోర్టు చేశాయి. కరాచీలోని ఆరిఫ్ హబీబ్ వద్ద సంస్థాగత ఈక్విటీ సేల్స్ హెడ్ బిలాల్ ఖాన్ ఈ మేరకు వెల్లడించినట్లు ఒక నివేదిక తెలిపింది. ట్రేడింగ్ ప్రారంభం కావడానికి ఒక గంట ముందు మంటలు చెలరేగగా, భవనం లోపలికి ఉద్యోగులను అనుమతించలేదని డబ్ల్యూ ఫైనాన్షియల్ సర్వీసెస్ సిఇఒ హుమాయున్ జావేద్ తెలిపారు. బ్రోకరేజ్ హౌస్‌లలో ఒకదానిలో ఈ మంటలు ప్రారంభమైనట్లు పేర్కొన్నారు.

## నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, జులై 8:** దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం ఫ్లాట్‌గా ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి ప్రతికూల సంకేతాలతో ఉదయం నష్టాల్లో ప్రారంభమైన సూచీలు, ఇంట్రాడేలో కాస్త కోలుకున్నాయి. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, టైటాన్, మహీంద్రా అండ్ మహీంద్రా వంటి షేర్లలో అమ్మకాల ఒత్తిడి ఎదుర్కొగా, ఐటిసి, రిలయన్స్, ఇన్ఫోసిస్ వంటి షేర్లు దన్నుగా నిలిచాయి. ఇటీవల ఈక్విటీలు గరిష్టాలకు చేరిన నేపథ్యంలో ఇన్వెస్టర్లు లాభాల స్వీకరణకు మొగ్గుచూపుతుండడమే దీనికి కారణం. చివరికి సెన్సెక్స్ 36.22 పాయింట్ల నష్టంతో 79,960.38 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 3.30 పాయింట్లు నష్టపోయి 24,320.55 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.83.50గా ఉంది. టైటాన్, అదానీ పోర్ట్స్, టాటా స్టీల్, అల్ట్రాటెక్ సిమెంట్స్, ఏసియన్ పెయింట్స్, జెఎస్‌డబ్ల్యూ స్టీల్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. ఐటిసి, హిందుస్థాన్ యూనిలీవర్, నెస్లే ఇండియా, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, టాటా మోటార్స్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి.




## పిసి జ్యుయెల్లర్స్ షేర్ల ర్యాలీ

**ముంబై, జులై 8:** పిసి జ్యుయెల్లర్స్ షేర్లు సోమవారం ఇంట్రాడేలో 10శాతం ర్యాలీ చేశాయి. దీనికి అసలు కారణం కంపెనీ బకాయిల చెల్లింపుల కోసం సమర్పించిన వన్-టైమ్ సెటిల్‌మెంట్ ప్రతిపాదనకు పంజాబ్ నేషనల్ బ్యాంకు ఆమోదం తెలిపడమే. ఇదే విషయాన్ని కంపెనీ స్టాక్ ఎక్ఛేంజీలకు వెల్లడించింది. గతంలో ప్రభుత్వ యాజమాన్యంలోని స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా కూడా రుణ చెల్లింపులకు ఇలాంటి ప్రతిపాదనను ఆమోదించిన సంగతి విదితమే. వాస్తవానికి జ్యుయెల్లరీ బ్యాంకుల కన్సార్టియంకు తన రుణ బకాయిలను చెల్లించడానికి వన్ టైమ్ సెటిల్‌మెంట్ మార్గాన్ని ఎంచుకుంది. కంపెనీ రుణాల చెల్లింపుకు మార్గం సుగమం కావడంతో సోమవారం బిఎస్ఇలో కంపెనీ షేరులన లాభంతో రూ.56 రేటు వద్ద ట్రేడింగ్ ప్రారంభించాయి. ఆ తర్వాత క్రితం ముగింపు ధర నుంచి 10శాతం పెరిగి గరిష్టంగా రూ.56.19కి చేరి అప్పర్ సర్క్యూట్ తాకాయి. ఇన్వెస్టర్లు కంపెనీ షేర్లను కొనేందుకు భారీగా ముందుకు రావడంతో ఈ పరిస్థితి నెలకొంది. స్టాక్ రేటు పెరుగుదల తర్వాత కంపెనీ మార్కెట్ క్యాప్ రూ.2,600 కోట్లకు చేరుకుంది. ప్రస్తుతం పంజాబ్ నేషనల్ బ్యాంకు ఆమోదించిన వన్-టైమ్ సెటిల్‌మెంట్ కింద నగదు చెల్లింపులతో పాటు ఈక్విటీ రూపంలో రుణ చెల్లింపు ఉంటుందని వెల్లడైంది. దీనితో పాటు బ్యాంకుల వద్ద ఉన్న సెక్యూరిటీలు, తనఖా ఆస్తుల విడుదలకు సంబంధించిన నిబంధనలు కూడా చేర్చబడ్డాయి. గడచిన యేడాది కాలంలో పిసి జ్యుయెల్లర్స్ స్టాక్ తన ఇన్వెస్టర్లకు 72 శాతం రాబడిని అందించింది. 2024 ఆర్థిక సంవత్సరం జనవరి-మార్చి త్రైమాసికంలో కంపెనీ ఆదాయం రూ.48.49 కోట్లుగా ఉంది. కంపెనీ మొత్తం రుణాల వివరాలనుపరిశీలిస్తే, 2021-22 వార్షిక నివేదిక ప్రకారం ఎస్‌బిఐకి రూ.1,060 కోట్లు, యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియాకు రూ.530 కోట్లు, పంజాబ్ నేషనల్ బ్యాంకు రూ.478కోట్లు, ఇండియన్ బ్యాంకు రూ.226 కోట్లు చెల్లించాల్సి ఉంది. అయితే కంపెనీ పైన పేర్కొన్న బ్యాంకులతో సహా దేశంలో మొత్తం 14 బ్యాంకుల నుంచి రుణాలను పొందింది. మార్చి 2024 చివరి నాటికి కంపెనీలో ప్రమోటర్లు 54.53శాతం వాటాను కలిగి ఉండగా, మిగిలిన 45.47 శాతం వాటాను పబ్లిక్ ఇన్వెస్టర్లు హోల్డ్ చేస్తున్నారు.




# వాణిజ్యం

## శాంసంగ్ ఉద్యోగుల సమ్మె

**సియోల్, జులై 8:** శాంసంగ్ ఎలక్ట్రానిక్స్ కంపెనీ ఉద్యోగులు సమ్మె బాట పట్టారు. దక్షిణకొరియా ఎలక్ట్రానిక్స్ దిగ్గజంచరిత్రలో ఇది అతిపెద్ద వ్యవస్థీకృత కార్మిక చర్య. వేతనపెంపు, సెలవుల విషయంలో గత నెలలో చర్చలు విఫలంకావడంతో కంపెనీలోని అతిపెద్ద యూనియన్ గత కొన్ని వారాలుగా మూడు రోజుల వాకౌట్‌కు సిద్ధమవుతోంది. శాంసంగ్ 55 యేళ్ల చరిత్రలో తొలిసారిగా గత జూన్ ఆరంభంలో ఒక్కరోజు సమ్మె జరిగింది. తాజాగా జులై 8న భారీ సమ్మెను కార్మికులు చేపట్టారు. కంపెనీకి చెందిన అత్యాధునిక చిప్ ప్లాంట్లలో ఉత్పత్తికి అంతరాయం కలిగించడం ద్వారా యాజమాన్యానికి సందేశాన్ని పంపడానికి దీన్ని ఉద్దేశించినట్లుగా యూనియన్ నాయకులు చెబుతున్నారు. సియోల్‌కు 38 కిలో మీటర్ల దూరంలోని హ్వాసియోంగ్‌లోని శాంసంగ సెమీకండక్టర్ ప్లాంట్‌ల వెలుపల సోమవారం ఉదయం 11 గంటలకు ర్యాలీలకు 5వేల మందిని సమీకరించాలని కార్మిక సంఘం లక్ష్యంగా పెట్టుకుందని యూనియన్ డిప్యూటీ సెక్రటరీ జనరల్ లీ హ్యూన్




కుక్ తెలిపారు. వాస్తవానికి ఎంత మంది కార్మికులు విధులను పక్కనపెడతారో స్పష్టంగా తెలియదు. ఉత్పత్తికి అంతరాయం కలిగించడమే ఈ వాకౌట్ లక్ష్యమని యూనియన్ నేత సన్ వూ మోక్ తెలిపారు. 3శాతం వార్షిక మూలవేతనం పెంపునకు అంగీకరించని సుమారు 855 మంది సిబ్బందికి పెద్ద వేతన పెంపును కోరుతున్నట్లు మొదటచెప్పిన యూనియన్ నాయకులు తమ డిమాండ్లను మార్చారు. ఇప్పుడు మొత్తం 28వేల మందికిపైగా యూనియన్ సభ్యులకు అధిక వేతనాలు, అదనపు వేతనంతో కూడిన సెలవులుఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. సెమీకండక్టర్ సిబ్బందికిప్రథమార్థం పనితీరు సంబంధిత బోనస్‌లను ప్రకటించడం ద్వారా కార్మికులసమ్మె ప్రయత్నాన్నిభగ్నం చేయడానికి శాంసంగ్ ప్రయత్నించింది. కానీ వారు వాగ్దానం చేసిన నెలవారీ జీతాలలో గరిష్టంగా 75శాతం గతంలోసాధారణమైన పూర్తి నెల చెల్లింపు కంటే తక్కువగాఉంది. కొరియాలోని అనేక ప్రముఖ కంపెనీలను పీడిస్తున్న గ్రౌండ్ అప్ కల్లోలాన్ని శాంసంగ్ ఎలక్ట్రానిక్స్ ఎప్పుడో నివారించింది. శాంసంగ్ దివంగత ఛైర్మన్, ప్రస్తుత అధినేత జేవైలీ తండ్రి లీ కున్ హీ యూనియన్లు ఏర్పడకుండా నిరోధించడానికి ఎంతగానో ప్రయత్నించారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.